సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 9 అక్టోబర్ 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 347
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, అశ్వయుజ మాసం బహుళ పక్షం తదియ రా.2.51 వరకు, భరణి రా.12.35 వరకు, వర్జ్యం ఉ.11.09 నుంచి 12.39 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.52 నుంచి 10.39 వరకు తిరిగి మ.2.37 నుంచి 3.25 వరకు

## ఉగ్రవాదులపై కాంగ్రెస్
# మెతక వైఖరి

- 26/11 తర్వాత పాక్‌పై దాడిని ఎవరు ఆపారు..? ● కాంగ్రెస్ తీరుపై విరుచుకుపడిన ప్రధాని మోదీ ● నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం

ముంబై నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ఈ రోజు ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ హయాంలోని యూపీఏ పాలనపై విమర్శలు గుప్పించారు. 2008 ముంబై ఉగ్రవాద దాడుల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన "బలహీనత"ను ప్రదర్శించిందని ఆరోపించారు.



6లో

# తేజస్వీ హ్యాట్రిక్ కొట్టేనా?

- రెండు విడతల్లో బీహార్ ఎన్నికల పోలింగ్
- కీలక అసెంబ్లీ సెగ్మెంట్లుపై అన్ని పార్టీల ఫోకస్

బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ క్రమంలో అధికార ఎన్డీఏ, విపక్ష మహాఘట్ బంధన్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అయితే ఇంకా బిహార్లోని ఏ ప్రధాన రాజకీయ పార్టీ కూడా తమ అభ్యర్థులను ప్రకటించలేదు. ఈ క్రమంలో పోటీ చేసే కొన్ని స్థానాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.



6లో



## దేశ చరిత్రలో ఏపీకి అతిపెద్ద
# విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి

- రూ.87,520 కోట్లతో విశాఖలో రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ఏర్పాటు
- రూ.1,14,824 కోట్ల పెట్టుబడులకు 11వ ఎస్ఐపీబీ ఆమోదం ● 26 ప్రాజెక్టుల ద్వారా 67,218 మందికి ఉద్యోగ అవకాశాలు ● మెగా ప్రాజెక్టులకు ప్రత్యేక అధికారులను నియమించాలని నిర్ణయం ● ఇప్పటి వరకూ 11 ఎస్ఐపీబీల ద్వారా రూ.7.07 లక్షల కోట్లు పెట్టుబడులు - 6.20 లక్షల ఉద్యోగ అవకాశాలు ● సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపిన పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు

పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని ఆకర్షించింది. అమెరికా వెలుపల అతిపెద్ద డేటా సెంటర్‌ను గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా లిమిటెడ్ విశాఖలో ఏర్పాటు చేయనుంది. రూ.87,520 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ఈ డేటా సెంటర్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన 11వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదాన్ని తెలియచేసింది. విశాఖలోని తర్లువాడ, అడవివరం, అచ్యుతాపురం సమీపంలోని రాంబిల్లి వద్ద మూడు క్యాంపస్‌లలో రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్లను ఏర్పాటు చేయనుంది. విశాఖకు రానున్న కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు అనుసంధానంగా ఈ క్యాంపస్‌లు ఏర్పాటు కానున్నాయి.

## రసాయన శాస్త్రంలో ముగ్గురికి
# నోబెల్ బహుమతి



6లో

## నష్టాల్లో స్టాక్
# మార్కెట్లు



5లో

- ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణతో అమ్మకాల ఒత్తిడి
- 153 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 62 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ ● ఐటీ రంగం తప్ప మిగతా రంగాలన్నీ డల్

## భారత్-యూకే
# ఒప్పందం



6లో

- ఇండియా అభివృద్ధికి లాంచ్ ప్యాడ్ లాంటిది ● 125 మంది ప్రతినిధులతో వచ్చిన ప్రధాని స్టార్మర్ ● నేడు ప్రధాని మోడీతో పూర్తిస్థాయి చర్చలు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## నర్సీపట్నం పర్యటనతో జగన్‌కు
# కనువిప్పు కలగాలి

- మెడికల్ కాలేజీల నిర్మాణంలో తన నిర్లక్ష్యం లోతు తెలుసుకోవాలి
- జూన్, 2024 నాటికి రూ.500 కోట్ల నిర్మాణ వ్యయంలో జగన్ ఖర్చు చేసింది కేవలం రూ.10 కోట్లే ● 2025-26లో 150 ఎంబిబియస్ ప్రవేశాలు ఎలా సాధ్యమో నర్సీపట్నం ప్రజలకు జగన్ వివరించాలి
- జగన్‌కు 10 ప్రశ్నల్ని సంధించిన మంత్రి ● నర్సీపట్నం పర్యటనకు ముందు జగన్‌ను నిలదీసిన మంత్రి సత్యకుమార్ యాదవ్



2లో

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గురువారం నర్సీపట్నం పర్యటన సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం విషయంలో ఆయనపై వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వాస్తవాల ఆధారంగా ధ్వజమెత్తారు. ఈ పర్యటన జగన్‌రెడ్డికి కనువిప్పు కావాలని మంత్రి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు నిర్మాణాలు ప్రారంభమైన ఏ ఒక్క కాలేజీనీ ఎన్నడూ సందర్శించని, నత్తనడకన సాగిన పనుల తీరును ఏనాడూ సమీక్షించని మాజీ సిఎం నర్సీపట్నం కాలేజీ పనుల తీరును స్వయంగా చూసి, తన నిర్వాకాన్ని గమనించి చెంపదెబ్బలేసుకుని, ఆ ప్రాంత ప్రజలకు క్షమాపణలు చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు.

## రేషన్ తీసుకోకపోతే మూడు నెలల తర్వాత
# స్మార్ట్ రేషన్ కార్డు రద్దు

- ఈ కేవైసీ చేయించుకోవాలని ఆదేశం
- అనర్హుల ఏరివేతపై దృష్టి పెట్టిన ప్రభుత్వం
- సరైన ఆధారం చూపిస్తే అర్హులకు మళ్లీ స్మార్ట్ రేషన్ కార్డు



3లో

కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డుల్ని అందించిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఈ కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వం అనర్హుల ఏరివేతపైనా ఫోకస్ పెట్టింది. ఇటు రేషన్ తీసుకోనివారిని, ఈకేవైసీ చేసుకోనివారిని అనర్హులుగా గుర్తించి కార్డులు రద్దయినట్లుగా అధికారులు భావిస్తున్నారు. అంతేకాదు వీరిలో కొందరికి స్మార్ట్ రేషన్ కార్డుల్ని కూడా నిలిపివేశారు.

## కల్తీ లిక్కర్ తయారీని
# ఉపేక్షించవద్దు



3లో

- రాష్ట్రమంతటా నకిలీ మద్యం అని తప్పుడు ప్రచారంతో ప్రజలను భయపెడుతున్నారు ● కల్తీ లిక్కర్‌తో ప్రాణాలు పోతున్నాయని ఫేక్ ప్రచారాలు ● ఉన్నతాధికారులు, మంత్రుల సమావేశంలో సీఎం చంద్రబాబు ఆదేశం

## అంతా ఇంతే!




ఈ గుంతలకు అవేం సరిపోతాయ్ సార్

## రష్యా చమురే భారత్‌కు
# ఆధారం కాదు




6లో

### ట్రంప్ సలహాదారు కీలక వ్యాఖ్యలు

రష్యా నుంచి కొనుగోలు చేసే చమురే భారత ఆర్థిక వ్యవస్థకు ఆధారం కాదని అమెరికా వాణిజ్య ప్రతినిధి, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సలహాదారు జెమీసన్ గ్రీర్ అన్నారు. అయినా ఇప్పటికే భారత్ తన చమురు కొనుగోళ్లను మాస్కో నుంచి మళ్లిస్తోందని తెలిపారు. న్యూయార్క్లో జరిగిన ది ఎకనామిక్ క్లబ్లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."రష్యా తో భారత్కు బలమైన సంబంధాలు ఉన్నాయి.

## బాణాసంచా ఫ్యాక్టరీలో
# భారీ అగ్ని ప్రమాదం

- ఆరుగురు కార్మికులు సజీవ దహనం ● భయంతో పరుగులు పెట్టిన కొందరు కార్మికులు
- చికిత్స పొందుతూ ఒకరి మృతి ● భారీగా మందుగుండు తయారీతోనే ప్రమాదం
- బాణసంచా అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకుంటాం సీఎం చంద్రబాబు ట్వీట్
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించిన హెూంమంత్రి
- అగ్ని ప్రమాదం జరగడం దురదృష్టకరం, అందరినీ ఆదుకుంటాం : మంత్రి సుభాష్



2లో

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం బుధవారం జరిగింది. రాయవరంలోని గణపతి గ్రాండ్ బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. మంటల్లో చిక్కుకుని ఆరుగురు అక్కడికక్కడే సజీవ దహనమయ్యారు. మరికొందరికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని అనపర్తి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## 15 సీట్లు
# ఇవ్వాల్సిందే

- ఇవ్వకపోతే ఎన్నికల్లో పోటీ చేయం
- ఎన్డీఏపై మిత్రపక్షం అసహనం
- పోటీలో లేకున్నా ఎన్డీఏకు మద్దతు
- తేల్చి చెప్పిన కేంద్ర మంత్రి జీతన్ రామ్ మాంఝీ



6లో



నేను సరైన నిర్ణయాలు తీసుకోవడంలో నమ్మకం లేదు. నేను నిర్ణయాలు తీసుకుంటాను మరియు వాటిని సరిగ్గా చేస్తాను."
- రతన్ టాటా



"ముఖ్యంగా, ఎవరు విజయం సాధిస్తారో, ఎవరు తేడాను కలిగించే పనులు చేయబోతున్నారో, వారి గురించి మాట్లాడుకుంటారు."
- ముఖేష్ అంబానీ



"పురోగతి తరచుగా మనస్సు మరియు మనస్తత్వం మధ్య వ్యత్యాసానికి సమానం."
- ఎన్. ఆర్. నారాయణ మూర్తి



# దేశ చరిత్రలో ఏపీకి అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి

● రూ.87,520 కోట్లతో విశాఖలో రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ఏర్పాటు ● రూ.1,14,824 కోట్ల పెట్టుబడులకు 11వ ఎస్ఐపీబీ ఆమోదం ● 26 ప్రాజెక్టుల ద్వారా 67,218 మందికి ఉద్యోగ అవకాశాలు ● మెగా ప్రాజెక్టులకు ప్రత్యేక అధికారులను నియమించాలని నిర్ణయం ● ఇప్పటి వరకూ 11 ఎస్ఐపీబీల ద్వారా రూ.7.07 లక్షల కోట్లు పెట్టుబడులు - 6.20 లక్షల ఉద్యోగ అవకాశాలు ● సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపిన పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని ఆకర్షించింది. అమెరికా వెలుపల అతిపెద్ద డేటా సెంటర్‌ను గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా లిమిటెడ్ విశాఖలో ఏర్పాటు చేయనుంది. రూ.87,520 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ఈ డేటా సెంటర్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన 11వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదాన్ని తెలియచేసింది. విశాఖలోని తర్లువాడ, అడవివరం, అచ్యుతాపురం సమీపంలోని రాంబిల్లి వద్ద మూడు క్యాంపస్‌లలో రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్లను ఏర్పాటు చేయనుంది. విశాఖకు రానున్న కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు అనుసంధానంగా ఈ క్యాంపస్‌లు ఏర్పాటు కానున్నాయి. ఈ ప్రాజెక్టుతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టుల ద్వారా రూ.1,14,824 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. తద్వారా 67,218 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. దాదాపు 3 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఎస్ఐపీబీ సమావేశం..ఇంధన రంగంతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ, ఏరో స్పేస్, ఆటోమొబైల్ మాన్యుఫాక్చరింగ్ రంగాలతో పాటు పర్యాటకానికి ఊతం ఇచ్చేలా ఆతిథ్య రంగానికి చెందిన ప్రాజెక్టులకు ఆమోదాన్ని తెలియచేసింది. రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ద్వారా దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని ఏపీకి సాధించటంపై ఐటీ శాఖామంత్రి నారా లోకేష్‌కు ముఖ్యమంత్రి, మంత్రులు అభినందనలు తెలియచేశారు. క్వాంటం వ్యాలీ తరహాలోనే డేటా సెంటర్లు ఏపీకి టెక్నాలజీ గేమ్ చేంజర్‌గా మారతాయని అన్నారు. కేవలం 15 నెలల కాలంలో పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని సీఎం ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. డేటా సెంటర్లతో ఓ ఎకో సిస్టం వస్తోందని.. విశాఖ నగరం తదుపరి స్థాయి ఏఐ సిటీగా మారుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యుత్ తక్కువ ధరకు అందిస్తే ఐటీ రంగానికి మేలు జరుగుతుందని సీఎం వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకూ జరిగిన 11 ఎస్ఐపీబీల ద్వారా రూ.7.07 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 6.20 లక్షల మందికి నేరుగా ఉద్యోగాలు దక్కనున్నాయి.

**ప్రాంతాల వారీగా పారిశ్రామిక ప్రాజెక్టుల అభివృద్ధి**

క్వాంటం వ్యాలీ తరహాలోనే రాష్ట్రానికి వస్తున్న ఈ డేటా సెంటర్లు టెక్నాలజీ రంగంలో కీలక మలుపు అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. విశాఖ పారిశ్రామిక అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఎకనమిక్ కారిడార్ తరహాలోనే రాయలసీమకూ ఓ ప్రత్యేక కారిడార్‌ను ఏర్పాటు చేయాల్సి ఉందని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిపాదించారు. ఆమేరకు మూడు ప్రాంతాలను పారిశ్రామిక జోన్లుగా విభజించి అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. తూర్పుగోదావరి నుంచి శ్రీకాకుళం వరకూ విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను ఏర్పాటు చేస్తున్నామని అదే తరహాలో అమరావతి కేంద్రంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి నుంచి ప్రకాశం వరకూ ఒక ఆర్థిక ప్రగతి రీజియన్‌ను , నెల్లూరు, రాయలసీమ జిల్లాలతో మరో ఎకనామిక్ డెవలప్మెంట్ రీజియన్లను ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు. ప్రస్తుతం రాయలసీమ ప్రాంతంలో ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్ , డ్రోన్ సిటీలతో పాటు ఆటోమొబైల్ కారిడార్లు అభివృద్ధి అవుతున్నాయని సీఎం అన్నారు. వీటితో పాటు ఉద్యాన పంటలకు కేంద్రంగా ఉన్న రాయలసీమ ఆగ్రో ప్రాసెసింగ్ హబ్‌గా మారుతోందని త్వరలోనే ప్రపంచ ప్రసిద్ధి చెందిన కేంద్రంగా ఈ ప్రాంతం మారుతుందని అన్నారు. అమరావతి రాజధాని నగరం క్వాంటం వ్యాలీతో నాలెడ్జి ఎకానమీ కేంద్రంగా మారుతుందని సీఎం అన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లును కూడా అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతంగా తయారు చేయాలని.. దీని కోసం ల్యాండ్ బ్యాంక్‌ను సిద్ధం చేసుకుని ప్రాజెక్టులను ఆహ్వానించాలని అన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు వచ్చినా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. అభివృద్ధిని ఎవరు అడ్డుకున్నా ఉపేక్షించబోమని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. రాష్ట్రంలోని అన్ని పారిశ్రామిక ప్రాజెక్టులను రైల్వే లైన్‌కు కూడా అనుసంధానిస్తే లాజిస్టిక్స్ వ్యయం తగ్గి ఆయా ప్రాజెక్టులకు ప్రయోజనం కలుగుతుందని సీఎం అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో విలువ జోడింపుపైనా దృష్టి పెట్టాలని అన్నారు. అలాగే ఆతిథ్య రంగానికి చెందిన ప్రాజెక్టులపైనా ప్రత్యేకంగా దృష్టి పెట్టి పర్యాటకులకు నాణ్యమైన వసతి లభించేలా చూడాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న వివిధ కేటగిరీల హొటళ్లకు అనుబంధంగా ఎకో సిస్టం కూడా వచ్చేలా చూడాలని సూచించారు. తిరుపతిలో ఉన్న కలినరీ ఇనిస్టిట్యూట్‌ను డీమ్డ్ యూనివర్సిటీగా హోదా పెంచి వివిధ సంస్థలను అనుసంధానించాలని పేర్కొన్నారు. కూచిపూడి, థింసా లాంటి సంప్రదాయాలతో పాటు వివిధ ఎక్స్ పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేసే అంశంపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇటీవల విజయం సాధించిన విజయవాడ ఉత్సవ్ తరహాలోనే విశాఖ, రాజమహేంద్రవరం లాంటి చోట్ల కూడా ఉత్సవ్‌లను నిర్వహించాలని సూచించారు.

**మెగా పారిశ్రామిక ప్రాజెక్టుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు :** అమెరికాలో వర్జీనియా నగరం డేటా వ్యాలీగా ఉందని.. ప్రస్తుతం విశాఖ కూడా రైడెన్, గూగుల్ ప్రాజెక్టులతో డేటా వ్యాలీగా రూపొందుతుందని ఐటీ మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రికి వివరించారు. టీసీఎస్ సంస్థ కూడా ఇక్కడ త్వరలోనే క్యాంపస్‌ను ప్రారంభించనుందని.. ఒక్క విశాఖ నగరంలోనే 5 లక్షల మందికి ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం.. ఐటీ సంస్థల్లు, అందులో పనిచేసే ఉద్యోగులకు హౌసింగ్‌తో పాటు రహదారులు, ఇతర మౌలిక వసతులు ఉండేలా ప్రణాళికలు చేయాలని సూచించారు. మాస్టర్ ప్లాన్‌తో స్థానిక టౌన్ షిప్‌లు ఏర్పాటు చేయాలని అన్నారు. అనకాపల్లి నుంచి విజయనగరం వరకూ ఉన్న ప్రాంతాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఉందని ముఖ్యమంత్రి వివరించారు. వీటితో పాటు 5 లక్షల మంది వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా ఉద్యోగాలు చేసుకునే అవకాశం కల్పించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రామాయపట్నం సమీపంలో వస్తున్న భారత్ పెట్రోలియం కార్పొరేషన్ రిఫైనరీతో పాటు ఆర్సెలార్ మిట్టల్, రైడెన్ డేటా సెంటర్ లాంటి భారీ ప్రాజెక్టులు ప్రారంభం అయ్యే వరకూ పర్యవేక్షణ చేసేలా ప్రత్యేక అధికారులను నియమించాలని అన్నారు. పారిశ్రామిక ప్రాజెక్టులకు లాజిస్టిక్స్‌ను ఇంటిగ్రేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని పారిశ్రామిక ప్రాంతాలు, నీటి సరఫరా, వినియోగం లాంటి అంశాలపై మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. 2028 నాటికల్లా జిందాల్ స్టీల్ ప్లాంట్ పూర్తి చేసేలా చూడాలని సీఎం పరిశ్రమల శాఖను ఆదేశించారు. ఎస్ఐపీబీ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, కె.అచ్చెన్నాయుడు, పి.నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, బీసీ జనార్ధన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, అనగాని సత్యప్రసాద్‌తో పాటు సీఎస్ కె.విజయానంద్, పరిశ్రమలు, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, పర్యాటకం, ఆర్థికశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**11వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం పొందిన ప్రాజెక్టుల వివరాలు ఇవీ**

1. యాక్మే ఊర్జా ఒన్ లిమిటెడ్ – అనంతపురం జిల్లాలో సౌర విద్యుత్ ప్రాజెక్టులో రూ.2 వేల కోట్ల పెట్టుబడి, 1380 మందికి ఉద్యోగాలు
2. టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ అనంతపురం జిల్లాలో 400 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు రూ.2 వేల కోట్ల పెట్టుబడి, 1,380 మందికి ఉద్యోగాలు
3. చింతా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ విజయనగరం జిల్లాలో పంప్డ్ ఎనర్జీ ప్రాజెక్టు రూ.12,905 కోట్ల పెట్టుబడి, 3వేల మందికి ఉద్యోగాలు
4. ఆంప్లిన్ ఎనర్జీ ట్రాన్సిషన్ కర్నూలు, నంద్యాల జిల్లాల్లో సౌరవిద్యుత్ ప్రాజెక్టు రూ.15.10 కోట్లు పెట్టుబడి
5. రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ కర్నూలు జిల్లా ఓర్వకల్లులో ఎఫ్ఎంసీజీలో రూ.758 కోట్ల పెట్టుబడులు, 500 మందికి ఉద్యోగాలు
6. గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ రూ.208 కోట్ల పెట్టుబడులు, 66 మందికి ఉద్యోగాలు
7. ఎస్వీఎఫ్ సోయా ప్రైవేట్ లిమిటెడ్ రూ.201 కోట్ల పెట్టుబడి, 436 మందికి ఉద్యోగాలు
8. ఫ్రెష్ బౌల్ హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.33 కోట్ల పెట్టుబడి, 200 మందికి ఉద్యోగాలు
9. దస్పల్లా అమరావతి హోటల్స్ అమరావతిలో రూ.200 కోట్ల పెట్టుబడి, 400 మందికి ఉద్యోగాలు

### ప్రధాని ఏపీ పర్యటన ఏర్పాట్లపై
## సీఎం చంద్రబాబు సమీక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ నెల 16వ తేదీన ఏపీలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షించారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం నిర్వహించిన ఈ సమీక్షలో మంత్రులు నారా లోకేష్, బీసీ జనార్దన్ రెడ్డి, అనగాని, కందుల దుర్గేష్ పాల్గొన్నారు. సీఎస్, డీజీపీలు సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ఈ క్రమంలో అమరావతి, విశాఖల్లో ప్రధాని పాల్గొన్న కార్యక్రమాలను మించిన స్థాయిలో కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని పర్యటనను సక్సెస్ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తన పర్యటన సందర్భంగా ప్రధాని శ్రీశైల భ్రమరాంబ, మల్లిఖార్జున స్వామిని దర్శనం చేసుకోనున్నారు. ఆ తర్వాత కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరులో నిర్వహించే బహిరంగ సభకు హాజరు కానున్నారు. కేంద్రం తెచ్చిన జీఎస్టీ-2.0 సంస్కరణలను స్వాగతించి.. దేశంలోనే తొలిసారిగా అసెంబ్లీలో అభినందనల తీర్మానం చేసింది ఏపీ ప్రభుత్వం. అలాగే జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ పేరుతో దసరా నుంచి దీపావళి వరకు పెద్ద ఎత్తు ప్రచార కార్యక్రమాలను చేపట్టింది. ఈ క్రమంలో జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రధాని పాల్గొనే ఈ సభను విజయవంతం చేసేలా ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. ఈ సభ నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రధాని పర్యటన సందర్భంగా వాతావరణ పరిస్థితులను చూసుకుని.. దానికి తగ్గ ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. ప్రధాని సభకు వచ్చే సభికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని... ఆహారం, తాగునీరు సౌకర్యం కల్పించాలని... సభకు వచ్చే అప్రోచ్ రోడ్లను పూర్తి చేయాలని.. పార్కింగ్ నిమిత్తం ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### మృతుల కుటుంబాలకు
## ప్రభుత్వం అండగా ఉంటుంది



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, అక్టోబర్ 08 : కోనసీమ జిల్లాలో జరిగిన అగ్ని ప్రమాదం అత్యంత బాధాకరమని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ఆమె తెలిపారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని ఆమె వ్యక్తం చేశారు. ప్రస్తుతం మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయని తెలిపారు. అగ్ని ప్రమాద ఘటనలో మృత్యువాత పడడం అత్యంత బాధాకరమని ఆమె తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించామన్నారు. అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# నర్సీపట్నం పర్యటనతో జగన్‌కు కనువిప్పు కలగాలి



● మెడికల్ కాలేజీల నిర్మాణంలో తన నిర్లక్ష్యం లోతు తెలుసుకోవాలి ● జూన్, 2024 నాటికి రూ.500 కోట్ల నిర్మాణ వ్యయంలో జగన్ ఖర్చు చేసింది కేవలం రూ.10 కోట్లే ● 2025-26లో 150 ఎంబిబియస్ ప్రవేశాలు ఎలా సాధ్యమో నర్సీపట్నం ప్రజలకు జగన్ వివరించాలి ● తన తప్పును గ్రహించి మాజీ ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి ● అధికారంలో ఉన్నంతకాలం వినాశనం...11 సీట్లకు పతనమైనా మారని జగన్ తీరు ● జగన్‌కు 10 ప్రశ్నల్ని సంధించిన మంత్రి ● నర్సీపట్నం పర్యటనకు ముందు జగన్‌ను నిలదీసిన మంత్రి సత్యకుమార్ యాదవ్

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, అక్టోబర్ 08 : మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గురువారం నర్సీపట్నం పర్యటన సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం విషయంలో ఆయనపై వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వాస్తవాల ఆధారంగా ధ్వజమెత్తారు. ఈ పర్యటన జగన్‌రెడ్డికి కనువిప్పు కావాలని మంత్రి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు నిర్మాణాలు ప్రారంభమైన ఏ ఒక్క కాలేజీనీ ఎన్నడూ సందర్శించని, నత్తనడకన సాగిన పనుల తీరును ఏనాడూ సమీక్షించని మాజీ సిఎం నర్సీపట్నం కాలేజీ పనుల తీరును స్వయంగా చూసి, తన నిర్వాకాన్ని గమనించి చెంపదెబ్బలేసుకుని, ఆ ప్రాంత ప్రజలకు క్షమాపణలు చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. ఆయన నిర్లక్ష్యం, నిర్వాకాల వల్లే కొన్ని కాలేజీల నిర్మాణాన్ని పిపిపి(%లాా%) విధానంలో చేపట్టాల్సిన పరిస్థితి ఎదురైందని మంత్రి స్పష్టం చేశారు.

**జగన్ పర్యటనను ఆహ్వానిస్తున్నాను..! :** అధికారంలో ఉన్నంతకాలం వెనుకబడ్డ ప్రాంతమైన నర్సీపట్నంలో చేపట్టిన వైద్య కళాశాల పనులను ఏనాడూ కనీసం సమీక్షించి వేగవంతం చేయాలని ఆదేశించని మాజీ సిఎం జగన్ ఇప్పుడు పర్యటించడాన్ని తాను ఆహ్వానిస్తున్నానని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. భారీ ఓటమిని మూటకట్టుకున్న 16 నెలల తర్వాత చేపట్టిన ఈ పర్యటన ద్వారా వాస్తవాల్ని తెలుసుకుని ఆయనలో కనువిప్పు కలిగితే తాను ఎంతగానో సంతోషిస్తానని మంత్రి వెల్లడించారు. అయితే జగన్‌రెడ్డి మానసికత ఇందుకు పూర్తిగా భిన్నమని, అసత్యాలే ఆధారంగా రాజకీయం చేసి పబ్బం గడుపుకోవాలని చూసే మాజీ సిఎంలో ఈ మార్పును ఆశించడం అత్యాశే అవుతుందని మంత్రి పేర్కొన్నారు. అధికారంలో ఉన్నంతకాలం రాష్ట్ర విధ్వంసానికి అహర్నిశలూ కృషి చేసిన జగన్‌రెడ్డి ప్రతిపక్షంలో కూడా అదే తీరును కొనసాగించడం అత్యంత ఆందోళనకరమని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. అతి త్వరలో 10 ప్రభుత్వ వైద్య కళాశాలలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంటే...పిపిపి విధానంలో ఎవరూ పాల్గొనవద్దని హెచ్చరికలు చేయడం మాజీ సిఎం వికృత మానసికతకు అద్దం పడుతుందని మంత్రి తెలిపారు.

**జగన్ నిర్వాకానికి నర్సీపట్నం ప్రతీక**

రూ.500 కోట్ల వ్యయంతో నర్సీపట్నం వైద్య కళాశాల నిర్మాణానికి మార్చి,2021లో అనుమతించిన మాజీ సిఎం జూన్,2024లో అధికారంనుండి వైదొలగేనాటికి ఈ కాలేజీ నిర్మాణానికి కేవలం రూ.10.70 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, ఇది మొత్తం వ్యయంలో కేవలం 2.14 శాతం మాత్రమేనని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ కాలేజీ అవసరాల కోసం మొత్తం 12.19 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలు పూర్తి చేయాల్సి ఉండగా...జగన్‌రెడ్డి హయాంలో కేవలం 0.89 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో పనులు చేపట్టారని మంత్రి తెలిపారు. దీనికి భిన్నంగా ఈ కాలేజీ నిర్మాణ పనులను పిపిపి విధానంలో శీఘ్రతరం చేసేందుకు వీలుగా కూటమి ప్రభుత్వం అవసరం మేరకు రూ. 13.10 కోట్లు వెచ్చించిందని మంత్రి తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో నర్సీపట్నం వైద్య కళాశాలలో 150 ఎంబిబియస్ ప్రవేశాలు కల్పిస్తామని మాజీ సిఎం ప్రజలకు హామీ ఇచ్చారని, అయితే ఈ లక్ష్యానికనుగుణంగా కృషి చేయలేదని మంత్రి ఎత్తిచూపారు. తన సొంత నియోజకవర్గమైన పులివెందులలో 2024-25లో ప్రవేశాల కల్పనకు నిర్మాణ వ్యయం రూ.500 కోట్లలో రూ.400 కోట్లు వెచ్చించిన మాజీ సిఎం నర్సీపట్నం కాలేజీలో మరుసటి సంవత్సరంలోనే ప్రవేశాలు కల్పించాల్సి ఉన్నా కేవలం రూ.10.70 కోట్లు మాత్రమే వ్యయం చేయడాన్ని మంత్రి ప్రశ్నించారు. ఈ వ్యయం కూడా నాబార్డ్ నిధులతో చేశారని మంత్రి పేర్కొన్నారు. ఇదే నిర్లక్ష్యం 2025-26లో ఒక్కో కాలేజీలో150 ప్రవేశాలు జరగాల్సిన మిగతా 10 కాలేజీలకు సంబంధించి కూడా జరిగిందని, తద్వారా సమీప భవిష్యత్తులో ఈ కాలేజీలు ఉనికిలోకి రాని దుస్థితి ఎదురైందని మంత్రి తెలిపారు. ఉత్తరాంధ్రలోని పార్వతీపురం కళాశాల రూ.600 కోట్లతో నిర్మించాల్సి ఉన్నా, జగన్‌రెడ్డి తాను అధికారంలో ఉన్నంతకాలం కనీసం భూసేకరణ కూడా జరగలేదని...ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం 2025-26లో 150 ప్రవేశాలు ఎలా కల్పిస్తుందని జగన్‌రెడ్డిని మంత్రి సత్యకుమార్ యాదవ్ నిలదీశారు. 2022-23లో ప్రవేశాలు జరిగిన విజయనగరం వైద్య కళాశాల మొత్తం వ్యయం రూ.500 కోట్లలో జగన్ ప్రభుత్వం కేవలం రూ.110 కోట్లు మాత్రమే వ్యయం చేసిందని...కూటమి ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే ఈ కాలేజీపై రూ. 71 కోట్లు ఖర్చు చేసిందని మంత్రి వెల్లడించారు.

**జగన్‌రెడ్డికి మంత్రి ప్రశ్నలు**

గురువారంనాడు నర్సీపట్నం పర్యటిస్తున్న మాజీ సిఎం జగన్‌రెడ్డికి మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ 10 ప్రశ్నల్ని సంధించి, బహిరంగంగా సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు:

1) పులివెందుల మెడికల్ కాలేజీ పట్ల అత్యంత శ్రద్ధను కనబరిచిన మీరు నర్సీపట్నం, పార్వతీపురం కాలేజీల నిర్మాణాల్ని ఎందుకు పూర్తిగా నిర్లక్ష్యం చేశారు?

2) నర్సీపట్నం కాలేజీలో 2025-26లో 150 ఎంబిబియస్ ప్రవేశాలు కల్పిస్తామని మీరు ప్రజలకు హామీ ఇచ్చారా...లేదా?

3) ఆ మేరకు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన మీరు అధికారం నుండి 2024లో వైదొలగేనాటికి కేవలం రూ.10.70 కోట్లు మాత్రమే వెచ్చించడం ఎంతవరకు సబబు? మీ అసమర్థతను కప్పిపుచ్చుకుంటూ కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం ఉచితమా?

4) అధికారంలో ఉన్నప్పుడు ఏనాడైనా నర్సీపట్నం కాలేజీని సందర్శించారా? కాలేజీ నిర్మాణపు పనుల ప్రగతిని ఒక్కసారైనా సమీక్షించారా? అలా చేయకపోవడానికి కారణాలేంటి?

5) 2025-26లో ప్రవేశాల కల్పన దృష్ట్యా నర్సీపట్నం కాలేజీ నిర్మాణ పనుల్ని వేగవంతం చేయాలని ఏనాడైనా అధికారుల్ని ఆదేశించారా?

6) నర్సీపట్నం కాలేజీ నిర్మాణానికి పూర్తిస్థాయిలో పనుల ప్రగతి ఆధారంగా ఆర్థిక సహాయాన్ని చేయడానికి కేంద్రప్రభుత్వ సంస్థ నాబార్డ్ అంగీకరించినా, మీ హయంలో మూడేళ్లలో కేవలం రూ.10.70 కోట్లు మాత్రమే ఖర్చు చేయడానికి కారణం మీ అసమర్థతా లేక ఆ ప్రాంత ప్రజల పట్ల నిర్లక్ష్యమా?

7) ఏ లక్ష్యంతో నర్సీపట్నం మెడికల్ కాలేజీ పర్యటనకు సిద్ధమయ్యారు? వాస్తవాలను తెలుసుకోవడానికి లేక అసత్యాలను కొనసాగించడానికా?

8) మీ నిర్వాకంతో కుదేలైన నర్సీపట్నం వైద్య కళాశాల నిర్మాణానికి కూటమి ప్రభుత్వాన్ని ఏ విధంగా బాధ్యులు చేయగలరు? రాష్ట్రంలో ప్రభుత్వ కాలేజీల్లో మేనేజ్మెంట్ సీట్ల వార్షిక ఫీజును రూ. 12 లక్షలకు, ఎన్నారై సీట్ల ఫీజును రూ. 20 లక్షలకు పెంచినది ఎవరు? విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు 17 కాలేజీల నిర్మాణం కేవలం ప్రభుత్వ నిధులతోనే సాధ్యం కాదని ఆనాడు మీరు చెప్పారా లేదా?

9) పిపిపి పద్ధతిలో నర్సీపట్నం కళాశాలలో వైద్య విద్యను ఆశించే వారికి ఏవిధంగా నష్టం కలుగుతుంది? పిపిపి విధానంలో మన విద్యార్థులకు సీట్ల లభ్యత పెరిగే వాస్తవాన్ని కాదనగలరా?

10) వాస్తవాల్ని తెలుసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పగలిగే ఆత్మశుద్ధి, మనోధైర్యం మీకున్నాయా?

ఈ 10 ప్రశ్నలకు బహిరంగంగా స్పందించి, నర్సీపట్నం వైద్య కళాశాల మరియు ఇతర కళాశాలల నిర్మాణం విషయంలో చర్చకు అంగీకరించాలని మాజీ సిఎం జగన్‌రెడ్డికి వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ సవాల్ విసిరారు.

### బాణాసంచా ఫ్యాక్టరీలో
## భారీ అగ్ని ప్రమాదం




ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం బుధవారం జరిగింది. రాయవరంలోని గణపతి గ్రాండ్ బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. మంటల్లో చిక్కుకుని ఆరుగురు అక్కడికక్కడే సజీవ దహనమయ్యారు. మరికొందరికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని అనపర్తి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మిగిలినవారిని ప్రైవేట్ ఆస్పటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. హెూం మంత్రి అనిత హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు సమర్థవంతంగా అందేలా అధికారులను ఆదేశించారు. ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. క్షతగాత్రులను ఆదుకుంటామన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గణపతి గ్రాండ్ బాణాసంచా యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం వల్లే ఇంత పెద్ద అగ్ని ప్రమాదం సంభవించిందని, ఈ నిర్లక్ష్యం ఖరీదు ఏడు ప్రాణాలని ప్రజలు చెబుతున్నారు. రాయవరం గణపతి గ్రాండ్ బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ అగ్ని ప్రమాదంపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం. డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట నియోజకవర్గం, రాయవరం మండలంలోని, రాయవరం శివారు ప్రాంతంలో శ్రీ గణపతి గ్రాండ్ ఫైర్‌వర్క్ అను బాణాసంచా తయారీ కేంద్రంలో బుధవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ అగ్ని ప్రమాదంలో బాణాసంచా కేంద్ర యజమాని వెలుగుబంటి సత్యనారాయణమూర్తితో సహా ఏడుగురు మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయలు కావడంతో హుటాహుటిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతున్నవారిలో కొంతమంది ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. మృతి చెందిన ఏడుగురిలో నలుగురు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నట్లు సమాచారం. గత 93 సంవత్సరముల నుండి వెలుగుబంటి వారి కుటుంబమునకు చెందిన వారు బాణాసంచా తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఎప్పుడు, ఏ విధమైన బాధాకరమైన సంఘటనలు చోటు చేసుకోలేదు. ఎప్పటినుండో ల్కెసెన్స్ పొంది, తయారీ కేంద్రానికి అవసరమైన సేఫ్టీ ఎక్విప్మెంట్ అన్నింటినీ ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉంచుకొని తయారీ కేంద్రం నిర్వహిస్తున్నారు. బుధవారం మిషన్‌పై మతాబ మందును తయారు చేస్తున్న తరుణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి పక్కనే ఉన్న పేలుడు సామాగ్రిపై పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి, తయారీ కేంద్రం అంతట వ్యాప్తి చెందాయని స్థానికులు చెబుతున్నారు. ఆ సమయంలో తయారీ కేంద్రంలో సుమారుగా 40 మంది తయారీ కార్మికులు తమ పనిలో నిమగ్నమై ఉన్నట్లు సమాచారం. అగ్నిప్రమాదం చోటుచేసుకున్న వెంటనే కొంతమంది బయటకు పరుగులు తీయగా, మరి కొంతమంది సరిహద్దులో ఉన్న పంట పొలాలలోకి దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. ఆరుగురు అక్కడికక్కడే అగ్నికి ఆహుత్కె ప్రాణాలు కోల్పోగా, చికిత్స పొందుతున్నవారిలో ఒకరు మృతి చెందినట్లు తెలిసింది. సంఘటన జరిగిన వెంటనే ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ధికారులు తనిఖీలు నామమాత్రంగా ఉన్నాయని, అగ్ని ప్రమాద నియంత్రణ సామాగ్రి కూడా అలంకారప్రాయంగా ఉన్నాయని, అధికా రులలో కొంతమంది కాసులకు కక్కుర్తి పడి నామమాత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారు. సంఘటన జరిగిన వెంటనే రెవెన్యూ, పోలీస్, ఫైర్ డిపార్ట్మెంట్లకు సంబంధించిన అధికారులు, నాయకులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి, కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, జిల్లా కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులు తదితరులు అగ్ని ప్రమాద ప్రాంతానికి చేరుకుని, వివరాలను అడిగి తెలుసుకుని మృతులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం

# ఉత్తరాంధ్రలో దిక్కులు చూస్తున్న వైకాపా

● ఉత్తరాంధ్ర వైసీపీ అగచాట్లు ● మూడు కీలక జిల్లాల్లో వైసీపీ ప్రభావానికి గండి ● నాడు పెత్తనం చేసిన నేతలు నేడు పలాయనం ● కేవలం ఆరోపణలకే పరిమితమైన వైసీపీ నేతలు ● దూకుడు ప్రదర్శిస్తున్న కూటమి నేతలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాల్సిన వైసిపి ఉత్తరాంధ్రలో బిక్క ముఖం వేసి దిక్కులు చూస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో రాష్ట్రంలో కోట మీద ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలంటే వైసిపి ఒక విధంగా ముందు వెనుక ఆలోచిస్తుంది. ఇప్పటికే 16 నెల క్రితం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం హామీలు నెరవేర్చటం లేదని ప్రజల్లోకి వెళ్లి చెప్పే పరిస్థితి వైకాపా నేతలకు లేదనే చెప్పాలి. ఇక వైకాపా అధినేత వైయస్ జగన్ పిలుస్తున్న ప్రజా వ్యతిరేక పోరాట పిలుపుకు ముందుకు రావడానికి ఉత్తరాంధ్రంలో ఉన్న వైకాపా నేతలు సంకోచిస్తున్నారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వ విధానాలపై వ్యతిరేకంగా వేళ్ళ మీద లెక్కపెట్టదగినంత మంది వైకాపా నేతల తప్ప మిగతా నేతలు ఎవ్వరూ స్పందించడం లేదని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ వ్యవహారంలో వైకాపా నేతల మాటలు రకరకాలుగా ఉన్నాయి. దీనిపై ఉక్కు ఫ్యాక్టరీ కార్మిక సంఘాల నేతలు వైకాపా విధానాలను వ్యతిరేకిస్తున్నారు. దీనిపై ఉద్యోగ సంఘాల నుంచి వచ్చిన వ్యతిరేకత అదే విధంగా వైసిపి హయాంలోనే ప్రైవేటీకరణ దిశగా కేంద్రం అడుగులు వేసినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం లాంటివి వైకాపాకు ఇబ్బంది కర పరిణామాలుగా మారాయి అంటున్నారు. ఉత్తరాంధ్రలోని మూడు కీలక జిల్లాల్లో వైసీపీ ప్రభావం ప్రస్తుతం తగ్గిపోతూ వస్తోంది. ఓ రకంగా చెప్పాలంటే ఉత్తరాంధ్ర పై వైసీపీ నాయకులు పిల్లి మొగ్గలు వేస్తున్నారనే వాదన వినిపిస్తోంది. ఏ సమస్యను పట్టించుకోకపోవడం.. నాయకులు బయటకు రాకపోవడం.. అంటివి ఉత్తరాంధ్ర జిల్లాల్లో వైసిపి ప్రభావాన్ని భారీగా తగ్గించాయి. కొన్నాళ్ల కిందట విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని వైసిపి ప్రకటించింది. కానీ, దీనిపై ఉద్యోగ సంఘాల నుంచి వచ్చిన వ్యతిరేకత అదే విధంగా వైసిపి హయాంలోనే ప్రైవేటీకరణ దిశగా కేంద్రం అడుగులు వేసినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం అంటివి ఇబ్బందికరంగా మారాయి. దీంతో ఆ నిర్ణయం నుంచి వైసీపీ వెనక్కి తగ్గింది. ఆ తర్వాత మళ్లీ ఉత్తరాంధ్రకు సంబంధించిన సమస్యలపై పెదవి విప్పిన పరిస్థితి లేదు. ఒకరిద్దరు నాయకులు తప్ప మిగిలిన నాయకులు అందరూ సైలెంట్ గా ఉన్నారు. మరీ ముఖ్యంగా విశాఖపట్నంలో అయితే పెద్దగా నాయకుల సందడి లేకుండా పోయిందనే చెప్పాలి. వైకాపా అధికారంలో ఉన్నప్పుడే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ వ్యవహారం తెరపైకి వచ్చింది. నాడు ముఖ్యమంత్రిగా ఉన్న వైయస్ జగన్ దీనిపై మాట్లాడలేదు. అప్పట్లో కేంద్ర పెద్దలను నిలదీయాల్సిన జగన్ నిమ్మకు నీరుత్తిన విధంగా వ్యవహరించడంతో ఈ ప్రభావం గత అసెంబ్లీ ఎన్నికలపై చూపింది. అయితే ఇప్పుడు కూడా వైకాపా నేతలు దీనిపై నోరు పెట్టడం లేదు. ఎవరికి తోచిన విధంగా వారు మాట్లాడుతున్నారు.



"వ్యవస్థాపకత్వం అంటే వైఫల్యాన్ని ఎదుర్కోవడం, వైఫల్యాన్ని నిర్వహించడం మరియు వైఫల్యం తర్వాత విజయం సాధించడం."

-కిరణ్ మజుందార్-షా



"భవిష్యత్తు నియమాలను తిరిగి వ్రాయగల వారిదే."

ఆనంద్ మహీంద్రా



"మీ వైఫల్యాన్ని గౌరవ చిహ్నంగా ధరించండి."

సుందర్ పిచాయ్

# కల్తీ లిక్కర్ తయారీని ఉపేక్షించవద్దు

● రాష్ట్రమంతటా నకిలీ మద్యం అని తప్పుడు ప్రచారంతో ప్రజలను భయపెడుతున్నారు ● కల్తీ లిక్కర్‌తో ప్రాణాలు పోతున్నాయని ఫేక్ ప్రచారాలు ● మద్యం మరణాల ఆరోపణలపై విచారణ జరిపి, వాస్తవాలు బయట పెట్టండి ● రాజకీయ కుట్రతో మరణాలపై తప్పుడు ప్రచారాలు చేసేవారిపై చర్యలు ● ఉన్నతాధికారులు, మంత్రుల సమావేశంలో సీఎం చంద్రబాబు ఆదేశం ● వైసీపీ నేతల రాజకీయ కుట్రలను ఎప్పటికప్పుడు భగ్నం చేయాలని మంత్రులకు సూచన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్రంలో కల్తీ లిక్కర్ తయారీ, అమ్మకాలను ఏ మాత్రం ఉపేక్షించవద్దని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కల్తీ లిక్కర్తో ప్రజల ప్రాణాలను హరించే వారిపై కఠిన చర్యల ద్వారా ఉక్కుపాదం మోపాలని సీఎం స్పష్టం చేశారు. 15 నెలల్లో పటిష్ట చర్యల ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ను అరికట్టామని...ఇంతే సమర్థవంతంగా పనిచేసి రాష్ట్రంలో కల్తీ లిక్కర్ అనేది లేకుండా చేయాలని చెప్పారు. ఏ ఒక్క చోటా కల్తీ లిక్కర్ తయారీ కేంద్రాలు కానీ, అటువంటి వ్యక్తులు కానీ ఉండకూడదని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అన్నమయ్య జిల్లాలో కల్తీ లిక్కర్ వ్యవహారంలో తీసుకున్న చర్యలను, దర్యాప్తు వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అన్నమయ్య జిల్లా ములకలచెరువు కేసులో మొత్తం 21 మంది నిందితులుగా గుర్తించామని...అందులో ఇప్పటికి వరకు 12 మందిని అరెస్టు చేశామని...మిగితా నిందితులను కూడా త్వరలో అరెస్టు చేస్తామని తెలిపారు. ములకలచెరువు కేసులో ఎ1 గా ఉన్న అద్దేపల్లి జనార్థన్రావు లావాదేవీలు, వ్యాపారాలపై విచారణ జరపుతున్నామని తెలిపారు. ముకలచెరువు కేసుల ఆధారంగా ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో జనార్థన్రావుకు చెందిన వ్యాపారాలపై తనిఖీలు జరిపామని తెలిపారు. ఈ తనిఖీల్లో కిరాణా షాప్ వెనుక కల్తీ మద్యం నిల్వలను గుర్తించినట్లు తెలిపారు. అద్దేపల్లి జనార్థన్రావు ఇబ్రహీంపట్నంలోని మెస్సర్స్ %ఆచీ=% బార్ %ఢ% రెస్టారెంట్ నిర్వహిస్తున్నాడు. అతను 15 సంవత్సరాలుగా మద్యం వ్యాపారం చేస్తున్నాడు. అధిక లాభాల కోసం నకిలీ మద్యం తయారీ ద్వారా చట్ట విరుద్ధ కార్యక్రమాలు నిర్వహించారు. తన సోదరుడు అద్దేపల్లి జగన్ మోహన్ రావు ద్వారా కల్తీ మద్యం తయారీ, సరఫరా, అమ్మకం చేపట్టాడు. వీరిద్దరు కొందరితో కలిసి కల్తీ మద్యం తయారు చేసినట్లు తనిఖీల్లో గుర్తించామని అధికారులు తెలిపారు. ఇక్కడ జరిపిన తనిఖీల్లో కల్తీ లిక్కర్ సీసాలు పట్టుకున్నామని తెలిపారు. ఇక్కడ కల్తీ లిక్కర్ వ్యవహారంలో మొత్తం 12 మందిని నిందితులుగా గుర్తించామని వీరిలో ముగ్గురిని ఇప్పటికి అరెస్టు చేశామని తెలిపారు. నలుగురిని పీటీ వారెంట్పై తీసుకుని విచారిస్తున్నామని తెలిపారు. నిందితుల కాల్ రికార్డులతో పాటు అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నామని అధికారులు వివరించారు. కఠినంగా వ్యహరించండి...ఫేక్ ప్రచారంపైనా చర్యలు తీసుకోండి కల్తీ లిక్కర్పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేసిన ముఖ్యమంత్రి.....ఈ మొత్తం వ్యవహారంలో పలు కీలక సూచనలు చేశారు. అన్నమయ్య జిల్లాలో జరిగిన కల్తీ లిక్కర్ వ్యవహారంపై రాష్ట్రంలో రాజకీయ పక్షాలు తప్పుడు ప్రచారంతో రాజకీయ ప్రయోజనం కోసం ప్రయత్నం చేస్తున్నాయని సీఎం అన్నారు. రాష్ట్రం అంతటా కల్తీ లిక్కర్ అని తప్పుడు ప్రచారంతో ప్రజలను భయపెడుతున్నారని....ప్రతి మూడు బాటిల్స్లో ఒక బాటిల్ కల్తీ లిక్కర్ బాటిల్ ఉందని ఫేక్ ప్రచారం చేస్తున్నారని సీఎం అన్నారు. రాష్ట్రంలో కల్తీ లిక్కర్తో ప్రాణాలు పోతున్నాయని ఫేక్ ప్రచారాలు మొదలు పెట్టిన విషయాన్ని మంత్రులు కూడా అర్థం చేసుకోవాలని.... వైసీపీ నేతల రాజకీయ కుట్రలను ఎప్పటికప్పుడు భగ్నం చేయాలని సూచించారు. కల్తీ లిక్కర్ కారణంగానే అక్కడ చనిపోయారు...ఇక్కడ చనిపోయారు అని ప్రచారం చేస్తున్నారని.... ప్రతీ ఆరోపణ పైనా విచారణ జరపించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అవసరమైతే పోస్టుమార్టం వంటి విధానాల ద్వారా మృతికి కారణాలు సైంటిఫిక్గా నిర్ధారించి...వాస్తవాలు వెల్లడించాలని అధికారులను ఆదేశించారు. ఏది నిజమో చెప్పడంతో పాటు..రాజకీయ కుట్రల్లో భాగంగా సహజ మరణాలపై తప్పుడు ప్రచారాలు చేసేవారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కల్తీ లిక్కర్తో



మరణాలు అని ప్రచారం చేస్తే దానికి రుజువు చూపాలని అడగాలని...తప్పుడు ప్రచారం అని తేలితే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు. మీడియా అయినా, సోషల్ మీడియా అయినా తప్పుడు ప్రచారం చేస్తే ఉపేక్షించవద్దని సీఎం స్పష్టం చేశారు. ప్రజలు భయభ్రాంతులను గురిచేసే లాభం పొందుదామనుకుంటే ప్రభుత్వం, ప్రభుత్వ శాఖలు సైలెంట్గా చూస్తూ ఊరుకోవని సీఎం హెచ్చరించారు.

**ఏ అంశాలు లేవనే తప్పుడు ప్రచారం :** ఈ సమావేశానికి మంత్రులు కొల్లు రవీంద్ర, లోకేష్, నేరుగా హాజరయ్యారు...హోంమంత్రి సహా పలువురు మంత్రులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులకు సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. 2019లో వివేకా హత్య సమయంలో వైసీపీ ఆడిన డ్రామాలు, శవ రాజకీయాలను మరిచిపోవద్దని చెప్పారు. వాళ్లు ఫేక్ ప్రచారంతోనే ప్రజలను నమ్మించాలనే ప్రయత్నంలో ఉంటారని...మీరు మరింత చురుగ్గా, వేగంగా వాటిని తిప్పికొట్టాలని అన్నారు. ఈ విషయంలో వైసీపీ గత చరిత్ర, వారి కుట్ర రాజకీయాలను ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు. ప్రతి ఘటనపైనా, ప్రతి సమస్యపైనా ప్రభుత్వం స్పందిస్తోందని, ప్రభుత్వంపై విమర్శలు చేయడానికి వైసీపీకి ఏ కారణాలు దొరకడం లేదన్నారు. అందుకే తప్పుడు ప్రచారాలతో రాద్ధాంతం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం...దీంతో విమర్శలకు అవకాశం లేని వైసీపీ....తమ రాజకీయ సిద్ధాంతమైన ఫేక్ ప్రచారాన్నే నమ్ముకుందని సీఎం దుయ్యబట్టారు. అయితే ప్రజలు ఇప్పుడు వీటిని నమ్మే పరిస్థితి లేదని...అయినా మంత్రులుగా, ప్రజా ప్రతినిధులుగా ఏది మంచి ఏది చెడు అనేది ప్రజలకు వివరించే బాధ్యత మనపై ఉందని సీఎం చంద్రబాబు అన్నారు.

## రేషన్ తీసుకోకపోతే మూడు నెలల తర్వాత స్మార్ట్ రేషన్ కార్డు రద్దు

● ఈ కెవైసీ చేయించుకోవాలని ఆదేశం
● అనర్హుల పరిశీలనపై దృష్టి పెట్టిన ప్రభుత్వం
● సరైన ఆధారం చూపిస్తే అర్హులకు మళ్లీ స్మార్ట్ రేషన్ కార్డు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డుల్ని అందించిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఈ కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వం అనర్హుల ఏరివేతపైనా ఫోకస్ పెట్టింది. ఇటు రేషన్ తీసుకోనివారిని, ఈకేవైసీ చేసుకోనివారిని అనర్హులుగా గుర్తించి కార్డులు రద్దుచేసుకున్నట్లుగా అధికారులు భావిస్తున్నారు. అంతేకాదు వీటితో కొందరికి స్మార్ట్ రేషన్ కార్డుల్ని కూడా నిలిపివేశారు. ఎవరైనా రేషన్ తీసుకోకపోయినా సరే మూడు నెలలు చూసి ఆ తర్వాత వారి కార్డులు రద్దు చేస్తారు. అందుకే రేషన్ కార్డులు ఉన్నవారు ప్రతి నెల సరుకులు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రకాశం జిల్లాలో 6,61,141 రేషన్ కార్డులు ఉండగా.. కేవలం 5.72 లక్షల కుటుంబాలే బియ్యం తీసుకుంటున్నాయి. దాదాపు 14 శాతం మందికి రేషన్ సరుకులు అందడం లేదు. అనర్హులను గుర్తించి.. అర్హులకు మాత్రమే రేషన్ అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ-కేవైసీని తప్పనిసరి చేశాయి. ఈ ప్రక్రియ పూర్తి చేయని వారి స్మార్ట్ కార్డులను నిలిపివేయడంతో అవి రద్దయినట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేయని వారి వివరాలను రేషన్ డీలర్ల ద్వారా అధికారులకు తెలియజేశారు. అయినప్పటికీ, చాలామంది తమ వివరాలను నమోదు చేసుకోలేదు. దీంతో, అనర్హులుగా గుర్తించిన వారి స్మార్ట్ కార్డులను అధికారులు నిలిపివేశారు. ఈ చర్యల వల్ల రేషన్ వ్యవస్థలో పారదర్శకత పెరిగి, అర్హులైన ప్రతి ఒక్కరికీ సరుకులు అందుతాయని భావిస్తున్నారు.కొత్త రేషన్ కార్డుల జారీ, కుటుంబ సభ్యుల మార్పులకు సంబంధించి ఇప్పటివరకు ప్రకాశం జిల్లాలో సుమారు 1.50 లక్షల దరఖాస్తులు వచ్చాయి. జులై నెలాఖరులోగా కొత్త కార్డుల కోసం వచ్చిన 17 వేల దరఖాస్తులను పరిశీలించి, 14,296 మందిని అర్హులుగా గుర్తించారు. వీరికి కూడా స్మార్ట్ కార్డులు ఇస్తున్నారు. రాష్ట్ర పౌరసరఫరాలశాఖ అధికారులతో ఇప్పటికే పలు జిల్లాల్లో స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. చివరి విడతలో భాగంగా ప్రకాశం జిల్లాలో ఈ కార్డులు అందజేయనున్నారు. ప్రస్తుతం కార్డులు సిద్ధం కావడంతో, మండలాల వారీగా తహసీల్దార్ కార్యాలయాలకు తరలించారు.



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి నారా చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడంతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒ రకమైన బాధ, ఆక్రోశం, ఈర్ష్య, పగ, ప్రతీకార జ్వాలతో ఇబ్బంది పడుతున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మాట్లాడిన ఆయన.. రాజ్యాంగం ప్రకారం ఎన్నికైనా కూటమి ప్రభుత్వాన్ని జగన్ అస్థిరపరచాలని చూస్తున్నారని మండిపడ్డారు. కొని కొట్టుకుపోయిన వ్యక్తి ఊత సాయంతో ఎలా బయట పడాలని చూస్తాడో..

# అంబేద్కర్ విగ్రహం ధ్వంసం

## నీచ రాజకీయాలకు తెరలేపిన వైసీపీ

● డా.బి. ఆర్ అంబేద్కర్‌పై జగన్మోహన్ రెడ్డికి అసలు ప్రేమ లేదు ● జగన్ హయాంలో దళితులకు శిరోమండనం
● ప్రజలకు జగన్ కుయుక్తులు తెలుసు : టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

జగన్మోహన్ రెడ్డి తీరు అలా ఉందని ఎద్దేవా చేశారు. దళిత వర్గాలపై జగన్మోహన్ రెడ్డికి ఎలాంటి ప్రేమ లేదన్నారు. దళిత వర్గాలను మభ్యపెట్టాలని చూస్తున్నారని.. ఓసారి సక్సెస్ అయ్యి మరోసారి బొక్కబోర్లా పడ్డారని అన్నారు. డా.బి. ఆర్ అంబేద్కర్ పై జగన్మోహన్ రెడ్డికి అసలు ప్రేమ లేదన్నారు. అంబేద్కర్ పై అంత ప్రేమ ఉంటే రూ.400 కోట్లు ఖర్చు చేసి విజయవాడలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన వైసీపీ ప్రభుత్వం.. తాడేపల్లిలో ఇంట్లో ఉండి వైఎస్ జగన్ విగ్రహం ఓపెనింగ్ చేసినట్లు ఆరోపించారు. అంత ప్రాజెక్టు చేసి ఇంట్లో ఉండి ఓపెనింగ్ చేస్తారా..? అంబేద్కర్ పై ప్రేమ ఉందని చెప్పుకున్న వైసీపీ పోలీసు స్టేషన్ లో దళితులకు శిరోమండనం చేస్తే.. ఏం చేశారని ప్రశ్నించారు. "కిరణ కుమార్ మాస్క్ పెట్టుకోలేదని పోలీసులు తరిమి తరిమి చంపితే ఏం మాట్లాడేరు. మీ స్వంత నియోజక వర్గంలో దళిత మహిళ నాగమ్మపై దాడి జరిగితే మౌనంగా ఎందుకు ఉన్నారు. దళితున్ని ప్రతాప్ లిక్కర్ తాగి ప్రభుత్వాన్ని ద్వేషించాడని చంపేశారు. ఆయన ఫోన్ కూడా ఇప్పటి వరకు బయటకు రాలేదు. కొవ్వూరులో దళితున్ని చంపారు. మాదిగ వర్గానికి చెందిన వ్యక్తిపై బేడీలు వేసి ఊరు మొత్తం తిప్పారని మండిపడ్డారు. చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహం ప్రమాదవశాత్తు కాలిపోతే అక్కడ స్థానిక సర్పంచ్ రాజకీయం చేయాలనుకున్నారని మండిపడ్డారు. ఈ కుట్రలో జగన్ భాగస్వామి.. జగన్ స్క్రిప్ట్ రాసినట్లు ఆరోపించారు. కూటమి ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని జగన్ చూస్తున్నారని మండిపడ్డారు. జగన్ మరోసారి సీఎం అవుతానుకోవడం సర్కస్ అని పేర్కొన్నారు. ప్రజా విశ్వాసాన్ని వైసీపీ కోల్పోయిందన్నారు. దళితులను మభ్యపెట్టడానికి అంబేద్కర్ విగ్రహాలను పావులుగా వాడుకుంటున్నారన్నారు. ఐదు సంవత్సరాలు కూటమి ప్రభుత్వాన్ని జగన్ కదిలించలేడని మండిపడ్డారు. ప్రజలకు జగన్ కుయుక్తులు తెలుసునని.. జిత్తుల మారిన నక్కలాంటి వాడు జగన్. రంగులు మార్చే ఊసరవెల్లి జగన్మోహన్ రెడ్డి అని తీవ్రంగా ఆరోపించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో దళితులు ప్రశాంతంగా ఉన్నారన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆఫ్ అమరావతి' వెబ్ సైట్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

● జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి
● రాజధానిలో మీడియా అవసరాలకు సహకరిస్తామని హామీ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి అమరావతి జర్నలిస్టులు రూపొందించిన 'ప్రెస్ క్లబ్ ఆఫ్ అమరావతి' వెబ్సైట్ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమరావతి ప్రెస్ క్లబ్ కమిటీకి, జర్నలిస్టులకు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. రాజధాని ప్రాంతంలోని జర్నలిస్టులు అంతా కలిసి ప్రెస్ క్లబ్ ఆఫ్ అమరావతి ఏర్పాటు చేసుకోవడంతో పాటు నేడు వెబ్ సైట్ను రూపొందించుకోవడాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. అమరావతి నిర్మాణంలో ముఖ్యమంత్రి ఆలోచనా స్ఫూర్తితో 2018లో 'ప్రెస్ క్లబ్ ఆఫ్ అమరావతి' పురుడుపోసుకుందని కమిటీ సభ్యులు చెప్పారు. నాటి నుంచి ప్రెస్ క్లబ్ ఆఫ్ అమరావతి తరఫున పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. ప్రభుత్వ సహకారంతో ఇప్పుడు అమరావతిలో ప్రెస్ క్లబ్ నిర్మాణం చేపట్టి...రాజధానిలో ప్రెస్ క్లబ్బు ఒక మంచి కేంద్రంగా గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని...ఈ క్రమంలో దేశంలో ఇతర రాష్ట్రాల్లో ఉన్న ప్రెస్ క్లబ్ లను కూడా పరిశీలించి డిజైన్లు రూపొందించామని కమిటీ సభ్యులు తెలిపారు. అమరావతి ప్రెస్ క్లబ్ ద్వారా రాజధానిలో మీడియా తనవంతు పాత్ర పోషించాలనేది తమ ఆకాంక్షగా వెల్లడించారు. ప్రెస్ క్లబ్ నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించాలని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, జర్నలిస్టులు ముఖ్యమంత్రిని కోరగా...ఆయన సానుకూలంగా స్పందించారు. రాజధానిలో మీడియా అవసరాలు తీర్చడానికి సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ ఆఫ్ అమరావతి వెబ్ సైట్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ అప్పాజీ, జనరల్ సెక్రటరీ సతీష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ నారాయణ, ట్రెజరర్ కె.పూర్ణచంద్రరావు, జాయింట్ సెక్రటరీ మహేష్, కమిటీ సభ్యులు శ్యామ్ సుందర్, మల్లేశ్వరరావు, శ్రీనివాస్, కె.గాంధీబాబు, అనిల్ పాల్గొన్నారు.

# జగన్ పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తున్నాడు

● ఒక్క మెడికల్ కాలేజ్ కూడా పూర్తికాలేదు. ● పార్వతీపురం కాలేజీకి అసలు టెండర్లు పిలవలేదు.
● జగన్ హయాంలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదు : స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి జగన్ పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తున్నారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. అసెంబ్లీకి రాకుండా కుర్చీ కావాలంటూ చిన్న పిల్లాడు లాలిపాప్ కోసం ఏడ్చినట్లు, జగన్ తన ప్యాలెస్లో కూర్చుని డ్రామాలు ఆడుతున్నాడు. రాష్ట్ర ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నా, అతను మాత్రం ప్యాలెస్లో రాజకీయ నాటకాలు ప్రదర్శిస్తున్నాడు. రేపు నర్సీపట్నం వెళ్తాడట.. మెడికల్ కాలేజీలను చూస్తాడట. కానీ ఈ రాష్ట్రంలో జగన్ చేత కట్టిన ఒక్క మెడికల్ కాలేజీ కూడా లేదు. అయినా కూడా తానే కట్టాడని, ప్రజలు చూసి ఆహా ఓహో అంటారని తెగ ప్రగల్భాలు పలుకుతున్నాడు! అయినా కొంచెమైనా సిగ్గు ఉండాలి జగన్‌కి. ఉత్తరాంధ్ర గురించే మాట్లాడదాం. విజయనగరం మెడికల్ కాలేజ్ అంచనా వ్యయం 500 కోట్లు. కానీ ఖర్చు చేసింది కేవలం 11.7 కోట్లు మాత్రమే. పార్వతీపురం కాలేజీకి 600 కోట్లు అంచనా అయితే కేవలం టెండర్లు కూడా పిలవలేదు. విజయనగరం కాలేజీకి 500 కోట్లు అంచనా.. ఖర్చు 84 కోట్లు మాత్రమే. పాడేరు కాలేజీకి 500 కోట్లు అంచనా.. ఖర్చు 116 కోట్లు మాత్రమే. మొత్తంగా ఈ నాలుగు కాలేజీలకు అంచనా వ్యయం 2100 కోట్లు అయితే ఖర్చు చేసింది కేవలం 212 కోట్లు, అంటే 10 శాతం మాత్రమే. ఈ స్థాయిలో అసలు పనులే జరగకపోయినా జగన్ మాత్రం నేను అద్భుతం చేశా అంటూ ప్రచారం చేస్తూ .. ఇప్పుడు ఏకంగా ఫోటోషూట్ కోసం నర్సీపట్నం వెళ్తున్నాడు. అక్కడ జగన్ ఏం చూపిస్తాడు. అక్కడున్నది ముళ్లకంచెల మధ్య నిలిచిన నిర్మాణాలే! వాటిలో ఐసీయూలు లేవు, క్లాసురూములు లేవు, బోధన సదుపాయాలు లేవు. అలాంటి ముళ్లకంపల్లోకే ఇప్పుడు ప్రజలు ట్రీట్మెంట్ తీసుకుంటారా జగన్? ఇదేనా నీ నిర్వాకం. నువ్వు చూపించాల్సింది కేవలం ముళ్లపొదలు కాదు, నీ రిషికొండ ప్యాలెస్‌ని! అదే నీ నిజమైన అద్దం. తెలుసా నేడు పేద విద్యార్థులు చదవడానికి కాలేజీలు పూర్తి కాకపోయినా, జగన్ మాత్రం ప్రజల డబ్బుతో తన కోసం స్వాన్ ప్యాలెస్ కట్టించుకున్నాడు. అదే రిషికొండ ప్యాలెస్. దానికి మాత్రం 500 కోట్లు ఖర్చు చేశాడు. అందులో మసాజ్ టేబుల్లు, స్నానాల తొట్టెలు, లక్షల కమోడ్లు.. అబ్బో చూడ్డానికి రెండు కళ్లు చాలవు. ఎందుకంటే జగన్ వాటికే ఎక్కువ ప్రాధాన్యతనిస్తాడు మరి. ప్రజలు మొన్న ఎన్నికల్లో నీ అహంకారానికి, నీ అవినీతికి సరైన సమాధానం ఇచ్చారు. అయినా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నావా జగన్. అసలు పీపీపీ విధానం చాలా దుర్మార్గమని నేడు చెప్పే జగన్, ఆరోగ్యశ్రీ ప్రారంభించినప్పుడు తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా పీపీపీ మోడల్‌లోనే ప్రైవేట్ హాస్పిటల్స్‌తో ఒప్పందాలు చేసుకున్నారని తెలుసుకోవాలి. అప్పుడు అది మంచి మోడల్. ఇప్పుడు చంద్రబాబుగారు చేస్తే మాత్రం చెడ్డదట! ఇంకా వాస్తవం ఏంటంటే, జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2021%-%22లో తానే స్వయంగా రాష్ట్రవ్యాప్తంగా 16 మెడికల్ కాలేజీలు పీపీపీ మోడల్‌లో నిర్మించడానికి టెండర్లను పిలిచాడు. 13 ఉమ్మడి జిల్లాలు, 3 కార్పొరేషన్లు కలిపి మొత్తం 16 లోకేషన్లు.. ఇవన్నీ పీపీపీ పద్ధతిలో చేద్దాం.. రండి నిర్మిద్దాం.. అంటూ జగన్ టెండర్లను పిలిచినా ఒక్కరు కూడా రాలేదు. ఎందుకంటే పెట్టుబడిదారులు



అడిగిన మొదటి ప్రశ్న "మా జే ట్యాక్స్ ఎంత కడతావ్ జగన్? అని. కానీ జగన్ తాడేపల్లిలో కూర్చుని వ్యాపారులను బెదిరిస్తే, ఎవరు వస్తారు పెట్టుబడులు పెట్టడానికి? ఇదే నమ్మకం కోల్పోయిన జగన్ పాలన ఫలితం. ఇక ఇప్పుడు చంద్రబాబు గారు ప్రారంభించిన %పి4 పథకానికి రాష్ట్రవ్యాప్తంగా అద్భుత స్పందన వస్తోంది. ఇది చంద్రబాబు గారి ఇమేజ్, క్రెడిబిలిటీ, విజన్ ఫలితం. అంతేకాక ఎయిర్‌టెల్, టీసీఎస్, విశాఖ పట్నం ఇన్వెస్టర్లు ముందుకు వస్తున్నారు ఎందుకంటే వారికి చంద్రబాబు గారి నాయకత్వంపై, విశ్వసనీయతపై నమ్మకం ఉంది. పేదవాడికి మెరుగైన వైద్యం అందించాలన్న ఆలోచన చంద్రబాబు గారిదే. పేద విద్యార్థులకు మెడికల్ ఎడ్యుకేషన్ చేరువ చేయడమే ఆయన ధ్యేయం. . పేదరికం లేని సమాజం కోసం ఆయన కృషి చేస్తుంటే, జగన్ మాత్రం పాపాల బురదలో మునిగి పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేవా జగన్. నీ నిర్వాకం, నీ అవినీతి పాలన... ఇదే నీ ఓటమికి కారణం అని తెలుసుకో జగన్ అని విమర్శించారు.

# జగన్ పర్యటనపై ఉద్రిక్తత

● అడ్డుకోనున్న దళిత సంఘాలు
● డాక్టర్ సుధాకర్ కుటుంబానికి జగన్ క్షమాపణ చెప్పాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటన ను అడ్డుకుంటామని దళిత సంఘాలు తీవ్రంగా హెచ్చరించాయి. జగన్ నర్సీపట్నంలో అడుగు పెట్టే ముందు, దివంగత డాక్టర్ సుధాకర్ తల్లికి, వారి కుటుంబ సభ్యులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. డాక్టర్ సుధాకర్ మరణానికి జగనే కారణమని, ఇది ప్రపంచానికి తెలిసిన నిజమని దళిత సంఘాలు ఆరోపించాయి.ఒక మాస్క్, పీపీఈ కిట్ అడిగినందుకే డాక్టర్ సుధాకర్‌ను బలిగొన్న జగన్, ఇప్పుడు నర్సీపట్నంలో మెడికల్ కాలేజ్ కడతాననటే ప్రజలు నమ్మరని విమర్శించారు. ఒక వైద్యుడి ప్రాణాలనే కాపాడలేని వారు, మెడికల్ కాలేజ్ ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు. డాక్టర్ సుధాకర్‌కు జరిగిన అన్యాయంపై, ఆయన మృతిపై సంపూర్ణ న్యాయం జరిగేదాకా వెన్నుకొట్టారు. ఈ విషయంపై వెంటనే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ సుధాకర్ కుటుంబానికి జగన్ క్షమాపణ చెప్పని పక్షంలో.

## అర్చకుల తరపున జనసేనకు ధన్యవాదాలు

ఎమ్మెల్సీ కె. నాగబాబు గారిని కలిసిన ధార్మిక పరివార్ సభ్యులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి తల్లికి వందనం, ఇతర సంక్షేమ పథకాలు అర్చకులలో అర్హులైన ప్రతి లబ్దిదారునికి అందే విధంగా కృషి చేయాలని శాసనమండలిలో జనసేన గొంతుకగా ఎమ్మెల్సీ కె.నాగబాబు మాట్లాడినందుకుగాను అర్చకుల తరఫున ధార్మిక పరివార్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ధార్మిక పరివార్ వ్యవస్థాపకులు బాల శ్రీనివాసులు, జాతీయ అధ్యక్షులు వి.వి.రామారావు, ప్రధాన కార్యదర్శి అక్కినాలా గోపాలరావు, ప్రచార కార్యదర్శి రఘునాథ్ శాసనమండలి సభ్యులు కె. నాగబాబు ని కలిసి తమ సంతోషాన్ని తెలియజేశారు. "రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్చకుల సంక్షేమం కొరకు ఇస్తున్న ధూప, దీప నైవేద్య పథకం రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచడం శుభ పరిణామమని, దీనితో గౌరవ వేతనంగా రూ. 7 వేలు, 'పడితరం' రూ. 3 వేలు ప్రతి అర్చకుడికి ఇస్తున్నారని, ఈ పథకాన్ని రూ. 10 వేల ఆదాయంగా పరిగణించడం కారణంగా అర్చకుల తల్లికి వందనం పథకం పొందలేకపోతున్నారని, రాష్ట్రవ్యాప్త సమస్యగా గుర్తించి అర్చకుల పిల్లలకు తల్లికి వందనం, ఇతర సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని ఇటీవల జరిగిన శాసన మండలి సమావేశంలో ఎమ్మెల్సీ కె. నాగబాబు కోరారు. "రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్చకుల సంక్షేమం కొరకు ఇస్తున్న ధూప, దీప నైవేద్య పథకం రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచడం శుభ పరిణామమని, దీనితో గౌరవ వేతనంగా రూ. 7 వేలు, 'పడితరం' రూ. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి "ధార్మిక పరివార్" సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## గత ఐదేళ్లు ఉద్యోగులకు జగన్ చేసిన గాయాలు ఇంకా మానలేదు

● జగన్ ఉపాధ్యాయులపై మొసలి కన్నీరు కారుస్తున్నారు
● ప్రభుత్వ ఉద్యోగుల గురించి మాట్లాడే అర్హత జగన్ రెడ్డికి లేదు
● నీలాయపాలెం విజయ్ కుమార్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి జగన్ రెడ్డి ఐదేళ్ల తరువాత ఉద్యోగులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ఐయూ డైవర్సిటీ బోర్డు ఛైర్మన్, నీలాయపాలెం అన్నారు..బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. నూరు ఎలుకలను తిన్న పిల్లిలా జగన్ రెడ్డి ఉపాధ్యాయులపై పత్ర వ్యవహారం ఎద్దేవా చేశారు.. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 43శాతం పీఆర్సీ ఇవ్వడం జరిగింది.. జగన్ 21 శాతానికి తగ్గించారు.. ఇప్పుడు జగన్ ఉద్యోగుల గురించి మాట్లాడం విడ్డూరంగా ఉంది..ఒక్కొక్క యూనియన్ నాయకులను, ఉద్యోగులను హౌస్ అరెస్ట్ చేసిన చరిత్ర జగన్ రెడ్డి మర్చిపోయి మాట్లాడు తున్నాడన్నారు.. పీఆర్సీ నిధులను దోచుకుని ప్రశ్నించిన కేవన్ సూర్యనారాయణను చంపేస్తామని బెదిరించిందని చెప్పారు. రాష్ట్రం వదిలి వెళ్లిపోయే పరిస్థితి తీసుకొచ్చిన క్రిమినల్ చరిత్ర వైసీపీ నాయకులది. కరోనా సమయంలో మాస్క్ కు అడిగినందుకు డాక్టర్ సుధాకర్ ను చేతులు విరిచిన వీరు ఉద్యోగుల గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు వైన్ షాపుల దగ్గర డ్యూటీలు వేసి తలదించుకునే పరిస్థితి తీసుకొచ్చింది జగన్ రెడ్డి కాదా.? ప్రభుత్వ ఉద్యోగులు చేసే పనులను వాలంటీర్లు చేసినట్లు చెప్పి ప్రభుత్వ ఉద్యోగులను అవమానించారన్నారు.. గత ఐదేళ్ల వైసీపీ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేసిన సందర్భంలో ఏనాడు జగన్ ప్రశ్నించలేదు. వైజాగ్ భూ మాఫియా ఎంఆర్వోని హత్య చేస్తే వారిపై చర్యలు తీసుకున్నారా..? అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తానని అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి సీపీఎస్ రద్దు చేశారా.? భూ మాఫియా నుంచి కల్తీ లిక్కర్ మాఫియా వరకు ఉద్యోగులను జైలు పాలు చేసింది జగన్ రెడ్డి కాదా..? అని తెలిపారు. ఈ రోజు సడన్ గా ఉద్యోగులపై జగన్ ప్రేమను ఒలకపోస్తున్నారు. ఒక డీఎస్సీ ఉద్యోగం నియామకం చేపట్టకుండా వరల్డ్ బ్యాంక్ ఒప్పందం తో నాడు-నేడు పేరుతో వేల కోట్లు దోచుకున్నారు. 15 నెలల్లోనే మెగా డీఎస్సీ ద్వారా 16వేల టీచర్లు పోస్టులు భర్తీ చేశాం. ఉద్యోగులకు సీపీఎస్ విధానం వస్తే ప్రతిపక్షం, ప్రకాశ్ ను నియమించి ఉపాధ్యాయులకు నరక యాతన చూపించిన ఘనత జగన్ రెడ్డిది.. నేడు జగన్ అస్పాట్ లెవెల్ లో ఉద్యోగులపై దొంగ ప్రేమ చూపిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఉపాధ్యాయులకు డ్యూటీ వద్దని చెప్పిన వ్యక్తి జగన్ రెడ్డి కాదా? గత ఐదేళ్ల పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఒకటవ తేదీ వస్తాయో కూడా తెలియదు. టీచర్లకు ఇంత జీతాలు అని చెప్పిన జగన్ రెడ్డి కాదా..? నేడు కూటమి ప్రభుత్వంలో 1వ తారీఖున జీతాలు ఇవ్వడం జరుగుతోంది. వైసీపీ హయాంలో ఐబీ పేరుతో 28వేల కోట్లు అవినీతి చేశారు. ఉద్యోగులకు మాయమాటలు చెప్పి వారి రెచ్చగొట్టాలని చూస్తున్నారు. జగన్ మాయలో ఉద్యోగులు పడరు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేస్తోంది. కస్తూర్బా గాంధీ గిరిజన పాఠశాలల్లో 729 నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేశాం. జూనియర్ కాలేజీల్లో 700 సిబ్బంది నియామకాలను భర్తీ చేశాం. 700 కోట్ల భారత్ టీచర్ల పోస్టుల భర్తీ చేశాం..476 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 3619 కాంట్రాక్ట్ సేవలు పునరుద్దరించడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి పీఆర్సీ నిధులను దోచుకుని ప్రశ్నించిన కేవన్ సూర్యనారాయణను చంపేస్తామని బెదిరించిందని చెప్పారు. రాష్ట్రం వదిలి వెళ్లిపోయే పరిస్థితి తీసుకొచ్చిన క్రిమినల్ చరిత్ర వైసీపీ నాయకులది. కరోనా సమయంలో మాస్క్ కు అడిగినందుకు డాక్టర్ సుధాకర్ ను చేతులు విరిచిన మీకు ఉద్యోగులు వచ్చిన వెంటనే 117 జీవోను రద్దు చేశాం.. ఉద్యోగులపై వైసీపీ హయాంలో పెట్టిన క్రిమినల్ కేసులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కేసులు ఎత్తివేశాం..సాల్ట్ ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. గత వైసీపీ ఉపాధ్యాయులకు 18 యాప్ లు పెట్టారు..ఇప్పుడు ఒకే యాప్ అమలు చేయడం జరుగుతుంది. ఉద్యోగులను అన్ని విధాలుగా అండగుండేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

AU SMALL FINANCE BANK
Registered Office:19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001.
www.aubank.in

LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on 10 November 2025 between 11:00 AM – 3:00 PM (Time) at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink - https://gold.samil.in)

BADVEL - 25660000025589 |

Note: The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.

Sd/-
Manager
AU Small Finance Bank Limited

## యూకే డీల్ పై భారత్ ఆశ!

భారతదేశం -యునైటెడ్ కింగ్డమ్ (యూకే)ల మధ్య శతాబ్దాల నాటి సంబంధాలు, ప్రస్తుతం కీలకమైన ఆర్థిక మరియు వ్యూహాత్మక మలుపు వద్ద నిలిచాయి. ఇటువంటి సమయంలో, బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ ముంబై పర్యటనకు రావడం కేవలం ఒక సాధారణ దౌత్య పర్యటన కాదు. ఇది లండన్ ప్రభుత్వం భారత్‌తో తమ సంబంధాలను ఎంతగా పునర్నిర్వచించుకోవాలని, ముఖ్యంగా ఇటీవల కుదిరిన చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా లభించే అవకాశాలను ఎంత త్వరగా అందుకోవాలని ఆశిస్తుందో తెలియజేస్తోంది. ఈ పర్యటన, కేవలం పారిశ్రామిక భాగస్వామ్యాన్ని మాత్రమే కాక, అంతర్జాతీయ రాజకీయ సవాళ్ల నడుమ రెండు ప్రజాస్వామ్య దేశాలు తమ ఉమ్మడి లక్ష్యాలను సాధించడానికి ఎంత దూరం కలిసి నడవడానికి సిద్ధంగా ఉన్నాయనే విషయాన్ని బలంగా చాటి చెప్పే ఘట్టం. కీర్ స్టార్మర్ బుధవారం (అక్టోబర్ 8, 2025) ఉదయం, 125 మందితో కూడిన భారీ ప్రతినిధి బృందంతో ముంబై చేరుకున్నారు. ఈ ప్రతినిధుల్లో ప్రముఖ బ్రిటీష్ కంపెనీల ముఖ్య కార్యనిర్వహణాధికారులు (సీఈఓలు), విశ్వవిద్యాలయాల అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు ఉన్నారు. నంబర్ 10 డౌనింగ్ స్ట్రీట్ దీనిని "రెండు దేశాల వాణిజ్య మిషన్"గా పేర్కొనడాన్ని బట్టి, ఈ పర్యటన యొక్క ప్రధాన లక్ష్యం వ్యాపార మరియు పెట్టుబడులే అని స్పష్టమవుతోంది. ముఖ్యంగా, మోదీ ప్రభుత్వం గత జులైలో యూకేతో సంతకం చేసిన 'సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం'పై స్టార్మర్ వ్యక్తం చేసిన నమ్మకం ఈ పర్యటనకు కేంద్ర బిందువు. ఈ ఒప్పందం కేవలం ఒక పత్రం కాదని, ఇరు దేశాల వృద్ధికి ఒక ప్రారంభ వేదిక (లాంచ్‌ప్యాడ్) అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ వాణిజ్య ఒప్పందం ఇరు దేశాలకు అపారమైన ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ఈ ఒప్పందం కింద, యూకే దాదాపు 99 శాతం భారతీయ ఉత్పత్తులపై సుంకాలను తొలగించింది. ఇది భారతీయ ఎగుమతులకు ఊతమిస్తుంది, ముఖ్యంగా వస్త్రాలు, పాదరక్షలు, సముద్రపు ఆహారం మరియు ఆటోమొబైల్స్ వంటి రంగాలకు లబ్ది చేకూరుతుంది. మరోవైపు, ఈ ఒప్పందంలో యూకేకు అతిపెద్ద విజయం మద్యపాన రంగంలో లభించింది. స్కాచ్ విస్కీపై ప్రస్తుతం ఉన్న 150 శాతం సుంకం వెంటనే 75 శాతానికి తగ్గి, పదేళ్లలో 40 శాతానికి దిగిరానుంది. అయితే, ఈ ఒప్పందం ఇంకా అమలులోకి రాకపోవడం (బ్రిటీష్ పార్లమెంట్ ఆమోదం కోసం వేచి ఉండి, ఇది 2026 ఆరంభం వరకు పట్టవచ్చు) ఒక ముఖ్యమైన సవాలు. ఈ ఒప్పందాన్ని అమలు చేయడానికి మరియు దాని ప్రయోజనాలను ఇరు దేశాల వ్యాపారాలు పూర్తిగా వినియోగించుకోవడానికి ప్రభుత్వాలు మరింత వేగంగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఈ పర్యటన కేవలం వాణిజ్యానికి మాత్రమే పరిమితం కాకుండా, అంతర్జాతీయ భాగస్వామ్య సంబంధాలను బలపరుచుకోవడానికి కూడా ఉపయోగపడుతుంది. ఈ రోజు (అక్టోబర్ 9, 2025) నాడు ప్రధాని నరేంద్ర మోదీతో స్టార్మర్ జరపబోయే ద్వైపాక్షిక చర్చలు, 'విజన్ 2035' రోడ్‌మ్యాప్ పురోగతిని సమీక్షించడానికి అవకాశం కల్పించనున్నాయి. ఈ రోడ్‌మ్యాప్ వాణిజ్యం నుండి రక్షణ, సాంకేతికత, విద్య మరియు ప్రజల మధ్య సంబంధాలు వంటి అనేక అంశాలను గురించి చర్చ చేసే అవకాశం ఉంది. ఈ చర్చలలో, టెక్నాలజీ సెక్యూరిటీ ఇనిషియేటివ్ ద్వారా సాంకేతిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా కూడా ఉండొచ్చు. ముఖ్యంగా, మోదీ ప్రభుత్వానికి ఒక ముఖ్యమైన సవాలుగా ఉన్న ఖలిస్థాన్ వేర్పాటువాద కార్యకలాపాల నుండి భారతీయ సిబ్బంది మరియు ఆస్తులకు ఉన్న ముప్పుపై ఇరు దేశాలు ఒక స్పష్టమైన అవగాహనకు రావడానికి ఇది మంచి అవకాశం కల్పిస్తుంది.

యూకేలో ప్రస్తుత ఆర్థిక బలహీనతలు (తక్కువ వృద్ధి, అధిక రుణం) నేపథ్యంలో, స్టార్మర్ ప్రభుత్వం ఈ వాణిజ్య ఒప్పందాన్ని ఉద్యోగ కల్పన మరియు తమ దేశ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చేందుకు ఒక ప్రధాన సాధనంగా భావించి చదానికి ప్రయత్నిస్తోంది. ఈ ఒప్పందం వల్ల భారతదేశానికి యూకే ఎగుమతులు 60 శాతం పెరుగుతాయని యూకే ప్రభుత్వం అంచనా వేస్తోంది. అయినప్పటికీ, యూకేలో వలసలను నియంత్రించాలనే దేశీయ రాజకీయ ఒత్తిడి కారణంగా, నైపుణ్యం కలిగిన కార్మికుల (భారతీయులు అత్యధికంగా ఉన్న విభాగం) వలసలపై ప్రభుత్వం ఆంక్షలు విధించడం, ఈ వాణిజ్య ఒప్పందం యొక్క పూర్తి సామర్థ్యాన్ని దెబ్బతీయవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భారత్-యూకే వాణిజ్య ఒప్పందాల మధ్య అత్యంత సున్నితమైన అంశాలలో ఒకటి భారతీయ నిపుణులకు వీసా నిబంధనల సరళీకరణ. ఈఅంశంపై ఇరు దేశాల మధ్య కొంతకాలంగా స్పష్టమైన భేదం ఉంది. యూకే ప్రభుత్వం ఇటీవలి కాలంలో వలసలను నియంత్రించడానికి ప్రయత్నిస్తోంది. కన్జర్వేటివ్ పార్టీ, వలస వ్యతిరేక వైఖరి ఉన్న రిఫార్మ్ యూకే పార్టీ నుండి వస్తున్న ఒత్తిడి కారణంగా, లేబర్ ప్రభుత్వం కూడా నైపుణ్యం కలిగిన కార్మికుల వీసాలపై ఆంక్షలు విధించింది. ఈ ఆంక్షలు, యూకేలో విద్యను అభ్యసించిన భారతీయ విద్యార్థులు మరియు వృత్తి నిపుణులకు కొంత ఆందోళన కలిగిస్తున్నాయి. అయినప్పటికీ, యూకేలో నైపుణ్యం కలిగిన వీసాలు పొందుతున్న విదేశీయులలో భారతీయులు అగ్రస్థానంలో ఉండటం గమనార్హం. మరోవైపు, భారతదేశం ఈ వాణిజ్య ఒప్పందం ద్వారా 'మొబిలిటీ ఆఫ్ పీపుల్' అంశంపై పెద్ద ఎత్తున అంచనాలు పెట్టుకుంది. ముఖ్యంగా, భారతీయ ఐటీ నిపుణులు, డాక్టర్లు, ఇంజనీర్లు వంటి వృత్తి నిపుణులకు యూకేలో పని చేయడానికి మరియు నివసించడానికి వీసా నిబంధనలను మరింత సులభతరం చేయాలని భారతదేశం గట్టిగా కోరుకుంటోంది. ఈ కేవలం సాంకేతిక నిపుణులకు మాత్రమే కాక, భారతీయ విద్యార్థులకు పోస్ట్-స్టడీ వర్క్ వీసా (అధ్యయనంతర్వాత పనిచేసే వీసా) ప్రయోజనాలను పెంచాలని భారత్ ఆశిస్తోంది. ఎందుకంటే, మెరుగైన వీసా నిబంధనలు, ఇరు దేశాల మధ్య ఆర్థిక కార్యకలాపాలను, పెట్టుబడులను మరియు పీపుల్-టు-పీపుల్ (ప్రజల మధ్య) సంబంధాలను బలోపేతం చేస్తాయని భారత్ నమ్ముతోంది. బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ ఈ పర్యటన సందర్భంగా వీసాల అంశంపై స్పష్టమైన వైఖరిని ప్రదర్శించారు. ఇప్పటికే వాణిజ్య ఒప్పందం కుదిరిందని, దీనిలో వీసాల అంశం కలపబడలేదని మంచిదని, ఇప్పుడు ఆ అంశాన్ని మళ్లీ చర్చకు తీసుకురావాల్సిన అవసరం లేదని ఆయన పదేపదే చెప్పారు. స్టార్మర్, తమ దృష్టి అంతా ప్రస్తుత వాణిజ్య ఒప్పందం ద్వారా లభించే ప్రయోజనాలను పూర్తిగా వినియోగించుకోవడానికే అని స్పష్టం చేశారు. ఈ వైఖరి, దేశీయ రాజకీయాల్లో వలసలపై ఉన్న తీవ్రమైన ఒత్తిడిని ప్రతిబింబిస్తోంది. నైపుణ్యం కలిగిన నిపుణుల కదలికకు సంబంధించి 'సమతుల్యమైన మరియు ఊహించదగిన' విధానం ఉంటేనే యూకేలో పెట్టుబడులు పెరుగుతాయని యూకే ఇండియా బిజినెస్ కౌన్సిల్ వంటి సంస్థలు సూచించినా, వలసల నియంత్రణకు యూకే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది.

ప్రస్తుత ద్వైపాక్షిక చర్చలు 'విజన్ 2035' జరగబోతున్నాయి. . ఈ ఒప్పంద వాణిజ్యంతో పాటు విద్య మరియు ప్రజల మధ్య సంబంధాలను కూడా బలోపేతం చేయాలని లక్ష్యం కూడా ఉంది. దీనిలో భాగంగా, వీసాల అంశాన్ని ప్రధాన ట్రేడ్ డీల్ నుండి వేరు చేసి, ప్రజల కదలిక కోసం ప్రత్యేకమైన ద్వైపాక్షిక ఒప్పందం కుదిరే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. యూకే కూడా తమ ఆర్థిక వ్యవస్థకు అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరుల కోసం భారతదేశంపై ఆధారపడక తప్పదు. కాబట్టి, రాబోయే నెలల్లో లేదా సంవత్సరాలలో, వలసల నిర్వహణకు సంబంధించిన కఠినమైన విధానంలోనే, అత్యంత నైపుణ్యం కలిగిన భారతీయుల ప్రవేశానికి వీలుగా కొన్ని ప్రత్యేకమైన నిబంధనలను యూకే ప్రభుత్వం ప్రకటించే అవకాశం లేకపోలేదు. ఈ కారణంగానే ఈ పర్యటనలో అంతర్జాతీయ రాజకీయ సవాళ్లు ఉన్నప్పటికీ, ఇరు దేశాల నాయకుల మధ్య సత్సంబంధాలు మరియు సానుకూల వాతావరణం కొనసాగుతోంది.

యూకే ఇండియా బిజినెస్ కౌన్సిల్ వంటి సంస్థలు, పెట్టుబడులను ఆకర్షించడానికి 'సమతుల్యమైన మరియు ఊహించదగిన' వలస విధానం అవసరమని నొక్కి చెప్పాయి. గురువారం గ్లోబల్ ఫిన్టెక్ ఫెస్ట్లో ఇద్దరు ప్రధానులు ప్రసంగించడం, అలాగే కోబ్రా బీర్ వ్యవస్థాపకుడు కారాన్ బిల్లిమోరియా వంటి ప్రముఖ వ్యాపార నాయకులతో సమావేశమవడం, ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థల భవిష్యత్తుపై ఉన్న లోతైన నిబద్ధతను తెలియజేస్తోంది. ఈ పర్యటన, వ్యూహాత్మక ప్రాధాన్యతలు, ఆర్థిక ఆకాంక్షలు మరియు రాజకీయ వాస్తవాలను సమతుల్యం చేసుకుంటూ, భారత్-యూకే భాగస్వామ్యాన్ని ఒక కొత్త దశకు నడిపించడానికి ఒక శుభారంభంగా చెప్పవచ్చు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటే, బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ భారత పర్యటన భారత్-యూకే సంబంధాలలో ఒక మైలురాయి వంటిదని చెప్పవచ్చు. ఈ పర్యటన ద్వారా ఇరు దేశాల నాయకులు తమ చారిత్రక వాణిజ్య ఒప్పందానికి బలాన్ని చేకూర్చారు. ఈ ఒప్పందం ద్వారా ఆర్థిక మరియు సాంకేతిక సహకారాన్ని పెంచడానికి, 'విజన్ 2035' ప్రణాళికను అమలు చేయడానికి ఉన్న నిబద్ధతను ప్రపంచానికి స్పష్టం చేశారు. వీసాల విషయంలో యూకే తాత్కాలికంగా కఠినమైన వైఖరిని తీసుకున్నప్పటికీ, దీర్ఘకాలికంగా యూకే ఆర్థిక ప్రయోజనాలకు భారతీయుల నైపుణ్యం అవసరం కాబట్టి, ఈ సమస్యకు త్వరలోనే సమతుల్యమైన పరిష్కారం లభించే అవకాశం ఉంది. కాబట్టి, ఈ పర్యటన ఇరు దేశాల మధ్య ఉన్న పాత విభేదాలను పక్కనపెట్టి, వ్యూహాత్మక మరియు ఆర్థిక భాగస్వామ్యాన్ని ఒక కొత్త, ఆశాజనకమైన శకంలోకి నడిపించడానికి నిదర్శనంగా నిలిచింది.

# జవసత్వాలు కోల్పోతున్న యూరప్!

- ఆర్థిక, రాజకీయ సంక్షోభాల సుడిగుండంలో ఐరోపా ఖండం
- అగ్రగామిగా దేశాలలోనూ పెరుగుతున్న ఆందోళనలు
- బెల్జియం, యూకేలలో అంతర్గత విభజన వాదాలతో సతమతం
- ఫ్రాన్స్ లో అతి మితవాద పక్షాలతో పతాక స్థాయికి చేరిన రాజకీయ విభజన
- అతి వామపక్ష పక్షాలు బలపడుతుండటంతో, బలాన్ని కోల్పోతున్న సాంప్రదాయ మధ్యేవాద పార్టీలు




తేజస్విని

హైదరాబాద్


సామ్రాజ్యవాద చరిత్రకు, నాగరికతకు కేంద్రంగా నిలిచిన ఐరోపా ఖండం, నేడు అనేక కీలక ఆర్థిక, రాజకీయ సంక్షోభాల సుడిగుండంలో చిక్కుకుంది. జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ వంటి అగ్రగామి దేశాలలో పెరుగుతున్న ఆందోళనలు, రాజకీయ అస్థిరత, వలసల సమస్యలు, వృద్ధాప్య జనాభా వంటి నిర్మాణాత్మక సవాళ్లుబీ బెల్జియం, యూకేలలో అంతర్గత విభజన వాదాలుబీ అలాగే హంగరీలో ప్రజాస్వామ్య ప్రమాణాలపై పెరుగుతున్న ఆందోళనలు %-% ఇవన్నీ కలిసి ఐరోపా సమాఖ్య (ఈయూ) యొక్క సమగ్రతను మరియు భవిష్యత్తు స్థిరత్వాన్ని పెను ప్రమాదంలోకి నెడుతున్నాయి. ఈ సంక్షోభాల పరంపర, ఐరోపా దేశాలు కేవలం ఆర్థిక మాంద్యాన్ని మాత్రమే కాక, సామాజిక మరియు రాజకీయ పతనం అంచున ఉన్నాయా అనే తీవ్రమైన ప్రశ్నను ప్రపంచం ముందు ఉంచుతోంది.

**ఫ్రాన్స్:** ఫ్రాన్స్లో రాజకీయ స్థిరత్వం దారుణంగా దెబ్బతింది, ఇది దేశ సమగ్ర పాలనకే సవాలుగా మారింది. 2024 శాసనసభ ఎన్నికల తర్వాత ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ లభించకపోవడంతో, పార్లమెంట్లో గందరగోళం నెలకొంది. దీని ఫలితంగా, మైనారిటీ ప్రభుత్వాలు త్వరితగతిన ఏర్పడటం, విఫలమవడం మరియు ప్రధానమంత్రులు త్వరగా రాజీనామా చేయడం వంటి ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. ఈ రాజకీయ అనిశ్చితి, దేశ ఆర్థిక భవిష్యత్తుకు కీలకమైన పెన్షన్ సంస్కరణలు మరియు బడ్జెట్ కోతలు వంటి ముఖ్యమైన విధానాలను అమలు చేయకుండా ప్రభుత్వాన్ని అడ్డుకుంటోంది.

ఈ అస్థిరతకు తోడు, ఫ్రాన్స్లో రాజకీయ విభజ పతాక స్థాయికి చేరింది. అతి మితవాద పక్షం (ఫార్-రైట్) మరియు అతి వామపక్ష పక్షాలు బలపడుతుండటంతో, సాంప్రదాయ మధ్యేవాద పార్టీలు తమ బలాన్ని కోల్పోయాయి. ప్రతిపక్షం ప్రభుత్వానికి సహకరించడానికి నిరాకరించడం వల్ల, ముఖ్యమైన బిల్లుల ఆమోదం మరియు నిర్ణయాల అమలులో జాప్యం జరుగుతోంది. ఈ అంతర్గత ఘర్షణల కారణంగా, ఫ్రాన్స్ ఆర్థిక వృద్ధి మందగిస్తోంది, ప్రజా అప్పు జీడీపీలో 110 శాతానికి పైగా ఉండటం మరియు బడ్జెట్ లోటు ఈయూ పరిమితిని దాటడం వంటి సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయి. ప్రభుత్వాల స్థిరత్వం లేకపోవడం మరియు ఆర్థిక కష్టాలు పెరగడం వల్ల ప్రజలలో సామాజిక అసంతృప్తి పెరిగింది. కార్మిక సంఘాలు మరియు సాధారణ ప్రజలు తరచుగా వీధుల్లోకి వచ్చి, సంక్షేమ పథకాలలో కోతలకు వ్యతిరేకంగా మరియు జీవన వ్యయం పెరుగుదలకు వ్యతిరేకం గా నిరసనలు, సమ్మెలు చేస్తున్నారు. ఈ నిరంతర ఆందోళనలు దేశంలోని రోజువారీ కార్యకలాపాలను ప్రభావితం చేయడంతో పాటు, ప్రభుత్వ సంస్థలపై ప్రజలలో నమ్మకాన్ని తగ్గిస్తున్నాయి. ఫ్రాన్స్ ప్రస్తుతం ఆర్థికంగా బలహీనపడటం మరియు రాజకీయంగా చీలిపోవడంతో, ఇది ఐరోపా సమాఖ్యకు నాయకత్వం వహించే సామర్థ్యాన్ని కోల్పోతోంది.



**హంగరీ :** హంగరీ సమస్య ప్రధానంగా రాజకీయ ఒంటరితనం మరియు నియంతృత్వ పోకడల చుట్టూ తిరుగుతోంది. అక్కడి ప్రభుత్వం జాతీయవాద విధానాలను అనుసరిస్తూ, దేశంలోని న్యాయ వ్యవస్థ మరియు మీడియా స్వాతంత్ర్యంపై పట్టు సాధించడానికి ప్రయత్నిస్తోందనే ఆందోళనలు ఐరోపా సమాఖ్యలో వ్యక్తమవుతున్నాయి. ఈ చర్యలు హంగరీని ఐరోపా సమాఖ్యలోని మిగతా సభ్య దేశాల నుండి దూరం చేస్తున్నాయి, దీనివల్ల ముఖ్యంగా యూరోపియన్ నిధులు అందడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది లేదా ఆ నిధులు ఆగిపోతున్నాయి. హంగరీ ఈయూలోని పేద దేశాలలో ఒకటిగా ఉంది. ఈయూ నిధులు అందకపోవడం మరియు అంతర్గత ఆర్థిక విధానాల బలహీనత కారణంగా దేశంలో ఆర్థిక కష్టాలు పెరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం, జీవన వ్యయం పెరుగుదల వంటి సమస్యలు ప్రజలపై తీవ్ర భారం మోపుతున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో ఒంటరిగా మారడం, ఆర్థిక మద్దతు కోల్పోవడం వంటి కారణాల వల్ల, దేశంలో అంతర్గత ఒత్తిడి మరియు ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు పెరుగుతున్నాయి. కొంతమంది విశ్లేషకులు హంగరీ ఈయూ నుండి వైదొలిగే అవకాశం ఉందని పేర్కొనడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తుంది. అయితే, ఇది చాలా సంక్లిష్టమైన ప్రక్రియ అయినప్పటికీ, ఈయూ నుం చి వైదొలగాలనే ఆలోచన కూడా హంగరీ రాజకీయ భవిష్యత్తుపై అనిశ్చితిని పెంచుతోంది. ఈయూ ప్రమాణాలకు అనుగుణంగా పాలన సాగించకపోవడం, అంతర్గత ఆర్థిక సవాళ్లు, మరియు పెరిగిన జాతీయవాదం కారణంగా హంగరీ రాజకీయ వ్యవస్థ తీవ్ర ఒత్తిడిలో ఉంది.

**బెల్జియం :** బెల్జియం ఎదుర్కొంటున్న సవాలు ఆర్థికపరమైనది కాదు, పూర్తిగా సాంస్కృతిక మరియు భాషాపరమైన అంతర్గత విభజన. ఈ దేశం డచ్ మాట్లాడే ఫ్లెమిష్ ప్రాంతం మరియు ఫ్రెంచ్ మాట్లాడే వాలూన్స్ ప్రాంతంగా చీలిపోయింది. ఈ రెండు ప్రాంతాల ప్రజలు మరియు రాజకీయ పక్షాల మధ్య పరస్పర సహకారం లోపించడం ప్రధాన సమస్య. ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియ తరచుగా నెలల తరబడి కొనసాగుతుంది, ఎందుకంటే రెండు ప్రాంతాల మధ్య సమన్వయం సాధించడం కష్టంగా మారుతుంది. ఈ భాషా విభేదాలు రాజకీయ అస్థిరతకు దారితీయడంతో పాటు, దేశంలో నిరంతర సంక్షోభాన్ని సృష్టిస్తున్నాయి. సంకీర్ణ ప్రభుత్వాలు తరచుగా బలహీనంగా ఉంటాయి, కీలకమైన ఆర్థిక లేదా సామాజిక విధానాలను నిర్ణయించడంలో మరియు అమలు చేయడంలో విఫలమవుతాయి. ఈ అంతర్గత చీలికల కారణంగా దేశ వనరుల పంపిణీ మరియు ఆర్థిక ప్రాధాన్యతలపై కూడా తీవ్ర వివాదాలు తలెత్తుతున్నాయి. ఈ అంతర్గత ఘర్షణలు తరచుగా



విడిపోయే డిమాండ్లకు దారితీస్తున్నాయి. ఫ్లెమిష్ ప్రాంతంలోని కొంత మంది రాజకీయ నాయకులు పౌరులు తమ ప్రాంతానికి స్వతంత్ర ప్రతి పత్తి కావాలని లేదా బెల్జియం నుండి పూర్తిగా విడిపోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ రకమైన విభజన వాదం దేశ సమగ్రతకు నిరంతరప్రమాదాన్ని కలిగిస్తోంది. ఒక వేళ బెల్జియం విడిపోతే, అది ఐరోపా సమాఖ్య వ్యవస్థాపక దేశాలలో ఒకటిగా ఉండటం వల్ల, మిగతా సభ్య దేశాలలో కూడా విభజన వాదాలకు ఊతమిచ్చే ప్రమాదం ఉంది.

**యునైటెడ్ కింగ్డమ్ :** యూకే ఎదుర్కొంటున్న అంతర్గత ఒత్తిళ్లు బ్రెక్సిట్ (ఈయు నుండి వైదొలగడం) తర్వాత మరింత పెరిగాయి. యూకే మొత్తం ఆర్థికంగా మరియు రాజకీయంగా స్థిరంగా ఉన్నప్పటికీ, దేశ సమగ్రతకు సవాళ్లు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా స్కాట్లాండ్లో స్వాతంత్ర్య ఉద్యమం బలంగా కొనసాగుతోంది. ఈయూ నుండి యూకే వైదొలిగిన తర్వాత, స్కాట్లాండ్ తిరిగి ఈయూలో చేరాలనే లక్ష్యంతో స్వాతంత్ర్య ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని పట్టుబడుతోంది. ఈ సమస్య యూకే రాజకీయ వ్యవస్థలో నిరంతర ఆందోళనగా ఉంది. అదేవిధంగా, ఉత్తర ఐర్లాండ్లో కూడా తీవ్రమైన అంతర్గత ఒత్తిడి ఉంది. బ్రెక్సిట్ అనంతర ప్రోటోకాల్ సమస్యల కారణంగా, యూకే మరియు ఈయూ సరిహద్దు విధానాలపై ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగాయి. రిపబ్లిక్ ఆఫ్ ఐర్లాండ్తో ఏకీకరణ జరగాలనే డిమాండ్ ఈ ప్రాంతంలో బలపడుతోంది. ఇది శాంతి ఒప్పందాల స్థిరత్వాన్ని మరియు యూకేలో ఉత్తర ఐర్లాండ్ స్థానాన్ని ప్రశ్నార్థకం చేస్తోంది. ఈ ప్రాంతీయ విభేదాలు మరియు స్వాతంత్ర్య ఉద్యమాలు యూకే ప్రభుత్వానికి ఒక దీర్ఘకాలిక రాజకీయ సవాలుగా ఉన్నాయి. యూకే నాయకులు దేశ ఆర్థిక వ్యవస్థపై దృష్టి సారించడానికి బదులుగా, ఈ ప్రాంతీయ ఘర్షణలను సమన్వయం చేయడానికి ఎక్కువ సమయం కేటాయించాల్సి వస్తోంది. ఈ అంతర్గత విభేదాలు మరింత పెరిగితే, అది యూకే యొక్క అంతర్జాతీయ స్థానం, భద్రత మరియు ఆర్థిక బలాన్ని తీవ్రంగా ప్రభావితం చేయగలదు. యూరప్ ఖండం చరిత్రలో ఒకప్పుడు గొప్ప మేధో, రాజకీయ మరియు సాంస్కృతిక కేంద్రంగా విరాజిల్లింది. ఆధునిక ప్రపంచపు పునాదుల్లో చాలా వరకు ఐరోపా ఆలోచనలు, ఆవిష్కరణలే ఉన్నాయి. యూరప్ ఘనత కేవలం యుద్ధ విజయాలు లేదా సామ్రాజ్య విస్తరణకే పరిమితం కాలేదుబీ ప్రపంచాన్ని నడిపించిన తత్వ శాస్త్రం, కళ, శాస్త్ర సాంకేతిక రంగాలలో అపారమైన మార్పులను తీసుకు రావడంలో ఇది కీలక పాత్ర పోషించింది. ప్రాచీన గ్రీకు మరియు రోమన్ నాగరి కతలు యూరప్ వైభవాన్ని చాటిచెప్పాయి. ప్రాచీన గ్రీకులు ప్రజాస్వామ్యం అనే రాజకీయ భావనను ప్రపంచానికి పరిచయం చేశారు. ప్లేటో మరియు అరిస్టాటిల్ వంటి తత్వవేత్తలఆలోచనలు నేటికీ రాజకీయ మరియు నైతిక చర్చలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. రోమన్ సామ్రాజ్యం, తమ న్యాయ వ్యవస్థ, పరిపాలనా నైపుణ్యం మరియు ఇంజనీరింగ్ అద్భుతాల (రోడ్లు, వంతెనలు, ఆక్విడక్టు) ద్వారా, చట్టం మరియు పాలన యొక్క ఆధునిక నిర్మాణానికి గట్టి పునాది వేసింది.

మధ్యయుగం తర్వాత, 14వ శతాబ్దం నుండి ప్రారంభమైన పునరుజ్జీవనం, యూరప్లో అద్భుతమైన సాంస్కృతిక మరియు కళా విప్లవాన్ని తీసుకొచ్చింది. లియోనార్డో డా విన్సీ, మైఖేలాంజెలో వంటి కళాకారుల సృజనాత్మకత, సాహిత్యం, శిల్పం మరియు చిత్రలేఖనంపై చెరగని ముద్ర వేసింది. దీని తరువాత వచ్చిన జ్ఞానోదయం యుగం (17వ, 18వ శతాబ్దాలు) అనేది యూరప్ యొక్క మేధోపరమైన ప్రభావాన్ని పరాకాష్టకు చేర్చింది. ఈ సమయంలో, జాన్ లాక్, రూసో వంటి తత్వవేత్తలు స్వేచ్ఛ, హక్కులు, మానవత్వం మరియు వివేకం వంటి భావనలను బలంగా వినిపించారు. ఈ ఆలోచనలే ఫ్రెంచ్ విప్లవం, అమెరికన్ విప్లవాలకు దారితీసి, ఆధునిక రాజ్యాంగాలు మరియు మానవ హక్కుల ప్రకటనలకు పునాదులు వేశాయి. యూరప్ ప్రపంచ చరిత్రలో ఎన్నటికీ చెరగని ముద్ర వేసిన మరో ఘనత పారిశ్రామిక విప్లవం. 18వ శతాబ్దంలో మొదలైన ఈ విప్లవం, కేవలం సాంకేతిక ఆవిష్కరణలనే కాక, ఆధునిక ఆర్థిక వ్యవస్థ మరియు ఉత్పత్తి పద్ధతులలో సమూల మార్పులను తీసుకువచ్చింది. ఆవిరి యంత్రం, రైలు మార్గాలు మరియు కర్మాగారాల ఆవిర్భావం ప్రపంచ వాణిజ్యం మరియు రవాణా స్వరూపాన్ని మార్చేశాయి. అంతేకాక, ఐజాక్ న్యూటన్, మేరీ క్యూరీ, ఐన్స్టీన్ వంటి శాస్త్రవేత్తల పరిశోధనలు భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవశాస్త్ర రంగాలలో ఎన్నో అద్భుత ఆవిష్కరణలకు దారితీశాయి. ఈ విధంగా, యూరప్ ఒకప్పుడు ప్రపంచం ఆలోచనలకు,పాలనకు, కళలకు, ౧ విజ్ఞాన శాస్త్రానికి దిక్సూచిగా నిలిచింది.

ప్రస్తుతం ఐరోపా ఖండమంతటా వ్యాపించి ఉన్న ఉమ్మడి నిర్మాణపరమైన సవాళ్లు, దేశాల సమస్యల పరిష్కారాన్ని మరింత క్లిష్టం చేస్తున్నాయి. ముఖ్యంగా, వృద్ధాప్య జనాభా భారం కారణంగా, జనన రేట్లు తక్కువగా ఉండటం, మరియు పని చేయగలిగే వయసున్న జనాభా తగ్గిపోవడంతో, సంక్షేమ వ్యవస్థలు (సామాజిక భద్రతా వ్యవస్థలు) ఆర్థికంగా కుప్పకూలే దశకు చేరుకుంటున్నాయి. ఈ సమస్యకు తోడు, కోవిడ్ అనంతర పరిణామాలు మరియు ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ప్రభుత్వాలు భారీగా అప్పులు పెంచుకోవడం, బడ్జెట్ లోటును అదుపు చేయలేకపోవడం వంటి కారణాల వల్ల, ఈ అప్పులపై చెల్లించాల్సిన వడ్డీ వ్యయం విపరీతంగా పెరిగి ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తోంది. అదే సమయంలో, శిలాజ ఇంధనాల నుండి హరిత ఇంధనాల వైపు మారే పరివర్తన ఖర్చులు అధికంగా ఉండటం, మరియు అంతర్జాతీయ సరఫరా సమస్యల వల్ల ద్రవ్యోల్బణం (ధరల పెరుగుదల) పెరగడం, సాధారణ ప్రజల జీవన వ్యయాన్ని పెంచి సామాజిక అశాంతికి దారితీస్తోంది. ఈ ఆర్థిక కష్టాల నేపథ్యంలో, రాజకీయ వాతావరణం మరింత విభజనకు లోనవుతోందిబీ మధ్యేవాద పార్టీలు బలం కోల్పోయి, అతి మితవాద మరియు అతి వామపక్ష పక్షాలు బలపడుతుండటంతో, సంకీర్ణ ప్రభుత్వాలు అస్థిరంగా మారుతున్నాయి, ఇది సంస్కరణల అమలుకు ప్రధాన అవరోధంగా నిలుస్తోంది. ఈ సంక్షోభాల నుండి బయటపడటానికి ఐరోపా దేశాలు బహుముఖ వ్యూహం అవలంబించాలి. ఫ్రాన్స్, ఇటలీ వంటి దేశాలు అధిక ప్రజా అప్పు భారాన్ని తగ్గిం చడానికి ఆర్థిక సంస్కరణలు అమలు చేయాలి, అదే సమయంలో వృద్ధాప్య జనాభా సమస్యను ఎదుర్కోవడానికి పింఛను వ్యవస్థల్లో మార్పులు మరియు యువత కార్మిక శక్తిని పెంచేందుకు నైపుణ్యాల అభివృద్ధిపై పెట్టుబడి పెట్టడం తక్షణా వసరం. రాజకీయ ధ్రువీకరణను అరికట్టడానికి, మధ్యేవాద రాజకీయ పక్షాలు పరస్పరం సహకరించుకోవాల్సిన అవసరం ఉంది, ముఖ్యంగా ఫ్రాన్స్లో అస్థిర పార్లమెంట్ సమస్యను అధిగమించడానికి ఏకాభిప్రాయానికి రావాలి. బెల్జియం వంటి దేశాలు, ప్రాంతీయ మరియు భాషాపరమైన ఘర్షణలను తగ్గించడానికి, వికేంద్రీకరణ పద్ధతులను బలోపేతం చేయాలి. యూరప్ చరిత్ర ఎప్పుడూ సంక్షోభాలను విజయవంతంగా అధిగమించిన సందర్భాలతో నిండి ఉంది. ఈయూ తన నిబంధనలను బలంగా అమలు చేస్తూనే, బలహీన దేశాలకు ఆర్థిక మద్దతు అందించి, శక్తి వనరుల సంక్షోభాన్ని సమన్వయంతో ఎదుర్కోవాలి.

ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుంటే, యూరప్ ఖండం చరిత్రలో ఎన్నో విప్లవాలకు, ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచి, ప్రపంచానికి ప్రజాస్వామ్యం, న్యాయం, శాస్త్ర సాంకేతిక పునాదులను వేసింది. కానీ, నేడు అదే యూరప్ నిర్మాణపరమైన బలహీనతలు, ఆర్థిక అప్పులు మరియు రాజకీయ విభజన కారణంగా తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ ప్రస్తుత పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నప్పటికీ, సరైన సమయంలో దార్శనికతతో కూడిన, ధైర్యవంతమైన సంస్కరణలు తీసుకుంటే, ఈ సంక్షోభం నుంచి బయటపడటం అసాధ్యం కాదు. యూరప్ తన పూర్వ వైభవాన్ని తిరిగి పొందాలంటే, దేశాల నాయకులు వ్యక్తిగత రాజకీయాలకు అతీతంగా, సామూహిక ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. అప్పుల భారాన్ని తగ్గించి, వృద్ధికి తోడ్పడే విధానాలను అమలు చేసి, రాజకీయ సంస్థలపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించగలిగితేనే, ఐరోపా ఖండం ప్రపంచ నాయకత్వంలో తన స్థానాన్ని నిలబెట్టుకోగలదు.

# ప్రజలకు ఆశనిపాతం రిజిస్ట్రేషన్లలో అవకతవకలు




- బుగ్గన మధుసూదనరెడ్డి

9000369660


ఈ మధ్యకాలంలో ఏదైనా ఉమ్మడి స్థిరాస్తి విషయంలోనో లేదా సొంత స్థలాల విషయంలోనే దొడ్డిదారిన ఒకరికి తెలియకుండా మరొకరి ఆస్తిని రిజిస్టర్ చేయించుకోవడం అనేది ఒక సర్వ సాధారణ విషయంగా మారిపోవడం అత్యంత బాధాకరమైన విషయం.'మోసే గాడిద కూసే గాడిదను చెడగొడుతుంది ' ఆ విధంగా రిజిస్ట్రేషన్ ఆఫీసులో ఒకరి మించి మరొకరు అన్నట్లుగా లాభాలకు రుచి మరిగిన కొంతమంది కాసులకు కక్కుతి పడి చట్టవిరుద్ధంగా వ్యవహారిస్తూ నలుగురికి చెందాల్సిన ఉమ్మడి ఆస్తులను ఎదో ఒకరి పేరిట మాత్రమే రిజిస్ట్రేషన్ చేస్తూ మిగతా అందరి జీవితాలతో ఆటలాడుకోవడం అనేది ఈ మధ్యకాలంలో అక్కడక్కడ అడపదడప కొన్ని కేసులలో మన కళ్ళ ముందు బయటపడుతూనే వుంది అనే మాట సత్య దూరం కాదు. ' చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు ' తమ ఆస్తులు చట్ట విరుద్ధంగా వేరే వారి పేరిట రిజిస్టర్ అయిన తరువాత ఎలాగోలా తెలుసుకొని లబోదిబోమంటూ పోలీస్ స్టేషన్ల చుట్టూ,రిజిస్టర్ ఆఫీసుల చుట్టూ తిరిగి తమ గోడు వెళ్ళబోసుకుంటూ వుంటారు బాధితులు.అయితే జరిగిన పొరపాటు గ్రహించి ఎవరైనా మధ్యవర్తుల ద్వారానో,పోలీసుస్టేషన్ల ద్వారానో తిరిగి వేరొకరి పేరిట రిజిస్టర్ అయిన తమ ఆస్తులను తమ పేరిట రిజిస్టర్ చేయించుకోవాలంటే వేలాది,లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టాల్సిన దయనీయ పరిస్థితి నేటి సమాజంలో మనకు గొచరిస్తున్నది.దీనికి ప్రదాన కారణం రిజిస్ట్రేషన్ ఆఫీసులలో డబ్బు ప్రదాన పాత్ర పోషిస్తుండటం,'డబ్బుతో తిమ్మిని బమ్మి బమ్మిని తిమ్మి చేయొచ్చు ' అనే టక్కు టమరా విద్యలను బాగా నేర్చుకున్న కొంతమంది ప్రబుద్దులు ఇలా అడ్డదారిన ఇతరుల ఆస్తులను తమ పేరిట రిజిస్టర్ చేయించుకొని వికట్టహాసం చేస్తూ వుంటారు.ఇలాంటి బడుద్దాయిలు చట్టం అనేది తమ చుట్టంగా భావిస్తూ వాటితో నిత్యం చెలగాట మాడుతూ అక్రమంగా ఆస్తులను కొల్లగోడుతూ వుంటారు.మరికొంతమంది నంగా నాచి కబుర్లు చెప్పే ప్రబుద్దులు ఇతరుల ఆస్తుల నకలును అక్రమ మార్గంలో సృష్టిస్తూ అవి తమ అబ్బ సొత్తుగా భావిస్తూ వారి ఆస్తులను తమ పేరిట రిజిస్టర్ చేసుకొని పైశాచిక ఆనందం పొందుతూ వుంటారు.ఇలాంటి వారి విషయంలో ఉమ్మడి ఆస్తులు వున్న ప్రతి ఒక్క ప్రజానీకం అప్రమత్తం కాకపోతే మాత్రం భారీ మూల్యం చెల్లించుకోకతప్పదు.అలాంటి ఆందోళన, సంకట పరిస్థితులు తలెత్తకముందే నిద్రణావస్థ నుంచి సత్వరమే మేల్కొని ముందు జాగ్రత్త చర్యగా ఎవరికి చెందాల్సిన ఆస్తులు వారి పేరిట రిజిస్ట్రేషన్ చేసుకుంటే భవిష్యత్ లో ఎలాంటి సమస్య ఉత్పన్నం కాబోదు. ఎందుకంటే ఇది ఒక కలికాలం సొంత తము న్ని,అన్న దమ్ములను,తోబుట్టువులను సైతం ఒక పట్టనా నమ్మలేని దారుణపరిస్థితులు నేటి సమాజంలో పొడచూపుతున్నాయి.కాబట్టి 'అలస్యం అమృతం విషం ' అనే మన పెద్దల నానుడిని ఎలాంటి పరిస్థితుల్లో పెడచెవిన పెట్టకుండా తక్షణమే ప్రతి ఒక్క ప్రజానీకం మేల్కొని లక్షలాది,కోట్లాది రూపాయలు చేసే ఉమ్మడి ఆస్తులను ఉన్న ఫలంగా కాపాడుకోండి.లేకపోతే అన్యాయంగా,చేజేతులారా మీ అమూల్యమైన ఉమ్మడి ఆస్తులను ఇతరులకు ఉడింగనం లేదా పరుల పాలు చేయాల్సి వస్తుంది.

ఏదిఏమైన మన రాష్ట్ర ప్రభుత్వ అధికారులు,పోలీసు యంత్రాంగం రిజిస్ట్రేషన్ ఆఫీసులలో ఎల్లావేళలా ప్రత్యేక నిఘా ఉంచి స్వంత,ఉమ్మడి ఆస్తుల రిజిస్ట్రేషన్ విషయంలో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వకుండా, ఒరిజినల్ గా ఆస్తులు వున్న ప్రజలు ఎలాంటి మోసాల,దగాల బారినపడకుండా చూడాల్సిన గురుతర బాధ్యత ఎంతైన వారి భుజస్కందాలపై వుంది. ఏమైనా ప్రతి ఒక్క ప్రజానీకం కూడా తమ ఉమ్మడి ఆస్తుల విషయంలో ఎల్లవేళలా అత్యంత జాగురతతో వుంటూ పక్క వారు గాని,%+ముతీ% బంధువులు గాని ఎవ్వరూ కూడా తమ ఆస్తులను పొరపాటున కూడా వారి పేరిట రిజిస్ట్రేషన్ కాకుండా అప్పుడప్పుడు వీలు చిక్కినప్పుడల్లా మీ ఆస్తులపై మీ సేవా కేంద్రంలో అడంగల్ ను తీయడమో లేదా ఈసి తీయడమో చేస్తే అందులో మీ స్వంత ఆస్తులను ఎవరైనా రిజిస్ట్రేషన్ చేసుకున్నారో లేదో అనే విషయం అత్యంత స్పష్టంగా,అరటి పండు ఓలిచినట్లుగా మనకు కనపడుతుంది.ఈ తరహాలో ప్రజలు తమ స్వంత ఆస్తులను కాపాడుకునే విషయంలో అత్యంత శ్రద్ధాశక్తులు కనబరచకుంటే మాత్రం భవిష్యత్ లో మీకు అనవసర సమస్యలు,ఎనలేని,భరించలేని ఇబ్బందులు ఎదురవ్వడం తథ్యం.తస్మాత్ జాగ్రత్త!అదమరిస్తే మన ఆస్తులు గంగ పాలే ??????

## వాయు వేగానికి ప్రతీక భారతీయ వాయు సేన

దేశ భూతల సరిహద్దుల్లో ఇండియన్ ఆర్మీ, సముద్ర జలాలు/తీర ప్రాంతాల కాపలాలో భారత నావికాదళం, గగనతల నిఘా నేత్రంగా భారతీయ వైమానిక దళం అనబడే త్రివిధ దళాలు అనుక్షణం దేశ భద్రతలో కీలకపాత్రను పోషిస్తున్నాయి. గగన తలంలో భరతమాత రక్షణ కవచంగా విశిష్ట సేవలు అందిస్తూ, ప్రపంచంలోనే అత్యంత సమర్థవంతమైన రక్షణ శక్తిగా భారతీయ వైమానిక దళం లేదా వాయుసేన (ఇండియన్ ఏయిర్ ఫోర్స్) పేరొందింది. బ్రిటీష్ ప్రభుత్వ పాలనలో రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ను లొంగదీసుకోవడమే లక్ష్యంగా 08 అక్టోబర్ 1932 రోజు భారత వైమానిక దళం ఏర్పాటు చేయబడింది. ప్రతి ఏట 15 జనవరి రోజు భారతీయ ఆర్మీ దినోత్సవం, 04 డిసెంబర్ రోజు భారతీయ నావికాదళ దినోత్సవాలను నిర్వహించుకుంటున్నాం. వీటికి తోడుగా 07 డిసెంబర్ రోజు భారతీయ సాయుధదళాల దినోత్సవం (ఇండియన్ ఆర్మ్డ్ ఫోర్సెస్ డే) నిర్వహిస్తున్నారు. భారత ద్వీపకల్పంలో మూడు వైపుల సముద్ర జలాలు, నాలుగవ వైపు ఉత్తరాన హిమాలయ పర్వతాలు పెట్టని గోడల్లా దేశానికి సహజ రక్షణను కల్పిస్తున్నాయి. ప్రపంచంలో 4వ అతి పెద్ద వాయుసేనగా (అమెరికా, రష్యా, చైనా) నిలిచిన భారతీయ వాయుసేన నినాదంగా "టచ్ ది స్కై విత్ గ్లోరీ (గౌరవం లేదా కీర్తితో ఆకాశాన్ని తాకుదాం)" అనబడే అంశాన్ని తీసుకున్నారు. భారతీయ వైమానిక దళంలో ఏడు కమాండ్ విభాగాలతో (47 వింగ్స్, 19 ఫార్వర్డ్ బేస్ సపోర్ట్ యూనిట్స్) 1,70,000 మంది సుశిక్షితులైన సైనికులు, 1,500 ఏయిర్ క్రాఫ్టులు రక్షణ బాధ్యతలను నిర్వర్తిస్తున్నాయి. భారత రాష్ట్రపతి సుప్రీం కమాండర్గా, ఆపరేషనల్ అధిపతిగా ఏయిర్ ఛీఫ్‌ల నాయకత్వంలో సేవలు అందిస్తున్న వాయుసేన ప్రధాన కార్యాలయం న్యూ ఢిల్లీలో ఉన్నది. గగన సీమలో నిరంతరం గస్తీ తిరగడం, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు పౌర సమాజాన్ని రక్షించడం అనే ప్రధాన విధులను కూడా వాయుసేన సమర్థవంతంగా నిర్వహిస్తున్నది. భారత వాయుసేనలో అత్యాధునిక ఆయుధ సంపత్తిలో భాగంగా మిగ్ విమానాలు, సుఖోయ్, తేజాస్, జాగ్వార్, బోయింగ్ 707, హెలికాప్టర్లు, మెసైల్స్ లాంటివి అనేకం ఉన్నాయి. భారత వాయుసేన పాల్గొన్న ముఖ్య సంక్షోభాలు లేదా యుద్ధాల్లో ఇండో-చైనా వార్ (1962), ఆపరేషన్ కాక్టస్(1988), ఆపరేషన్ విజయ్(1961, 1999), కార్గిల్ల వార్ (1999), ఇండో-పాక్ వార్ (1947, 1965, 1971, 1999), కాంగో క్రైసిస్(1960-65), ఆపరేషన్ పూమలై(1987), ఆపరేషన్ పవన్(1987), ఆపరేషన్ మేఘదూత్(1984), గోవా దండయాత్ర (1961) లాంటివి పేర్కొనవచ్చు. ఆపరేషన్ సిందూర్ పోరాటంలో భాగంగా భారత త్రివిధ దళాలు పాకిస్థాన్‌కు ముచ్చెమటలు పట్టించడం, పాక్ కాళ్ల బేరానికి రావడం చూసాం, త్రివిధ దళాలను చూసి గర్వపడ్డాం. నేడు జరుగుతున్న యుద్ధాల్లో వాయుసేన మాత్రమే గెలుపోటములను నిర్ణయిస్తుంది. భారతీయ వాయుసేన వ్యవస్థాపక దినోత్సవం రోజున పెరేడ్లు, త్యాగధనులకు శ్రద్ధాంజలి, యువతకు స్ఫూర్తి రగిల్చే కార్యక్రమాలు, వాయుసేన సత్తాను చాటే ప్రదర్శనలు లాంటివి నిర్వహిస్తారు. అసాధారణ వీరత్వానికి ప్రతీకలుగా మన వైమానిక దళాలు అపార శక్తిని ప్రదర్శిస్తూ, దేశాన్ని కంటికి రెప్ప వలె కాపాడడంలో విజయవంతం కావడం హర్షణీయం. మన త్రివిధ దళాలకు సావాసం చేస్తూ జై జవాన్, జై కిసాన్, జై హింద్ అంటూ దిక్కులు పిక్కటిల్లే విధంగా నినదిద్దాం.


డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

9949700037

# బిజినెస్

# ఎంబీయూ నిపుణులకు ప్రపంచ శ్రేష్ఠ శాస్త్రవేత్తల గౌరవం

తిరుపతి లోని మోహన్ బాబు యూనివర్సిటీకి చెందిన ఏడుగురు ఫ్యాకల్టీ సభ్యులు స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం మరియు ఎల్సేవియర్ సంయుక్తంగా విడుదల చేసిన ప్రపంచపు అత్యుత్తమ 2% శాస్త్రవేత్తల జాబితాలో స్థానం పొందారు. ఈ గౌరవప్రదమైన జాబితా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యంత ప్రభావవంతమైన పరిశోధకులను వారి సైటేషన్ గణాంకాల ఆధారంగా గుర్తిస్తుంది. ఈ అధ్యయనం 22 విభిన్న ప్రధాన శాస్త్రీయ విభాగాల్లో మరియు 174 ఉప-విభాగాల్లో పరిశోధకుల ప్రదర్శనను విశ్లేషించి, వారి జీవితకాల పరిశోధన ఫలితాలపై మరియు గత సంవత్సరం పరిశోధన ఫలితాలపై ఆధారపడిన రెండు వేర్వేరు జాబితాలను రూపొందించింది. 2025 సంవత్సరానికి సంబంధించి ఒకే ఏడాది ప్రదర్శన విభాగంలో ఆరుగురు ఎంబీయూ ఫ్యాకల్టీ సభ్యులు గుర్తించబడ్డారు.

ఈ గుర్తింపు పొందినవారిలో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలోని ప్రొఫెసర్ డి. కరుణానిధి, మెకానికల్ విభాగంలోని డాక్టర్ జి. వెల్మురుగన్, డాక్టర్ పి. తేజశ్రీ, ప్రొఫెసర్ ఎన్. మణికందన్, ఎలక్ట్రికల్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఈ. పరిమళసుందర్ మరియు మ్యాథమెటికల్ సైన్సెస్ విభాగానికి చెందిన డాక్టర్ కె. వెంకటాద్రి ఉన్నారు. అంతేకాకుండా, ప్రొఫెసర్ అవిరేని శ్రీనివాసులు జీవితం మొత్తం పరిశోధన ప్రదర్శన కేటగిరీలో గుర్తింపు పొందారు.

ఈ ఘనతపై మోహన్ బాబు యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి మాట్లాడుతూ, "మా ఫ్యాకల్టీ అత్యున్నత పరిశోధనతో పాటు విద్యార్థులకు ప్రేరణనిచ్చే మెంటర్షిప్ ను అందిస్తున్నారని ఈ గుర్తింపు తెలియజేస్తోంది. ఇది మా విశ్వవిద్యాలయం అత్యున్నత విద్యా మరియు పరిశోధన ప్రమాణాలను పాటిస్తూ ఎలా ముందుకు సాగుతుందో సూచిస్తోంది" అన్నారు. ఇది మూడవ వరుస సంవత్సరంగా ఎంబీయూ ఫ్యాకల్టీ స్టాన్‌ఫర్డ్/ఎల్సేవియర్ టాప్ 2% శాస్త్రవేత్తల జాబితాలో చోటు దక్కించుకోవడం గమనార్హం. తిరుపతి కేంద్రంగా ఉన్న మోహన్ బాబు యూనివర్సిటీ, ప్రపంచ స్థాయి వసతులతో విద్యా, పరిశోధన, ఆవిష్కరణల అభివృద్ధికి అంకితమై ఉంది.



## శ్రీ జగదాంబా ముత్యాలకు దేశంలో ప్రథమ 50 ఆభరణ బ్రాండ్లలో స్థానం




శ్రీ జగదాంబా ముత్యాల సంస్థ 1924లో నిజాం యుగంలో ప్రారంభమై, నేటికీ నూరేళ్లకు పైగా విశ్వాసం, నాణ్యత, పారదర్శకత, సేవా విలువలతో అనేక తరాల విశ్వాసాన్ని సంపాదించుకుంది. ఇటీవలగా "ది ఈకానమిక్ టైమ్స్" సంస్థ భారతదేశంలో ప్రథమ 50 ఆభరణ బ్రాండ్లలో శ్రీ జగదాంబా ముత్యాలను ఎంపిక చేయడం గర్వకారణం. హైదరాబాద్ కేంద్రంగా అభివృద్ధి చెందిన ఈ సంస్థ, ఇప్పుడు బెంగళూరు నగరంలోని ప్రముఖ మాల్స్‌లో కొత్త దుకాణాలను ప్రారంభించి, దేశవ్యాప్తంగా టియర్-1, టియర్-2 నగరాల్లో తన పరిమితిని విస్తరిస్తోంది. వివాహాలు, పండుగలు, వ్యక్తిగత వేడుకల వంటి ప్రత్యేక సందర్భాల్లో కుటుంబాల పక్కన నిలిచే విశ్వాసనీయ బ్రాండ్‌గా నిలుస్తోంది.

## జనరేటివ్ ఎఐలో భారత్‌కు గర్వకారణమైన గుర్తింపు




అమెజాన్ వెబ్ సర్వీసెస్ 2025 జనరేటివ్ ఎఐ యాక్సిలరేటర్‌కు ప్రపంచవ్యాప్తంగా 40 స్టార్టప్‌లను ఎంపిక చేసింది, ఇందులో ఆసియా-పసిఫిక్ ప్రాంతం నుంచి 10 చోటు దక్కించుకోగా, భారత్‌కి చెందిన మూడు ప్రతిభావంతమైన స్టార్టప్‌లు - హైపర్‌బాట్స్, స్మాలెస్ట్ ఎఐ, మరియు స్టిమ్యూలర్ ఎంపికయ్యాయి. ఈ స్టార్టప్‌లకు ఒక మిలియన్ డాలర్ల విలువైన క్రెడిట్లు, టెక్నికల్ మరియు వ్యాపార మార్గదర్శకత, అలాగే ఎడబ్ల్యుఎస్ యొక్క అభివృద్ధిశీల ఎఐ సాంకేతిక మద్దతు లభించనుంది. ఈ కార్యక్రమం అక్టోబర్ 13న సియాటెల్‌లో ప్రారంభమై డిసెంబర్‌లో లాస్ వెగాస్‌లో ముగియనుంది, అక్కడ అన్ని 40 స్టార్టప్‌లు తమ పరిష్కారాలను ప్రదర్శించనున్నారు. భారత్‌కి చెందిన ఈ సంస్థలు ఆర్థిక సేవలు, వాయిస్ కమ్యూనికేషన్, మరియు విద్య రంగాలలో వినూత్నతను చూపిస్తూ, ప్రపంచ స్థాయి-ంలో తమ సత్తా చాటుతున్నాయి.

## ఎస్ఎంబీలకు ప్రత్యేకంగా రూపొందించిన డెల్ ప్రో ల్యాప్‌టాప్‌లు విడుదల



డెల్ టెక్నాలజీస్ తాజాగా భారత్‌లోని చిన్న మరియు మధ్యతరహా వ్యాపారాల (ఎస్ఎంబి) కోసం డెల్ ప్రో 14 ఎస్సెన్షియల్, డెల్ ప్రో 15 ఎస్సెన్షియల్ ల్యాప్‌టాప్‌లను విడుదల చేసింది. ఇవి ప్రాథమిక స్థాయి వ్యాపార అవసరాలను తీర్చేందుకు రూపొందించబడి, వందర్భవంతమైన పనితీరు, దీర్ఘకాల బ్యాటరీ, మరియు సమగ్ర భద్రతా లక్షణాలతో అందుబాటులోకి వచ్చాయి. క్లౌడ్ ఆధారిత ఫ్లీట్ మేనేజ్‌మెంట్, యాప్ పబ్లిషింగ్ వంటి ఐటీ సదుపాయాలు డెల్ మేనేజ్‌మెంట్ పోర్టల్ ద్వారా అందించబడతాయి. గోప్యతా షట్టర్, ఫింగర్‌ప్రింట్ రీడర్, టిపిఎం 2.0, మరియు మిలిటరీ-గ్రేడ్ మానకాలక పరీక్షలతో పాటు, పర్యావరణపరమైన దృష్టితో రీసైకిల్ మెటీరియల్స్‌ను ఉపయోగించడం వీటిని మరింత విశిష్టంగా మార్చుతోంది. ప్రారంభ ధర రూ.31,999 వద్ద ఇవి అందుబాటులో ఉండటం, ఎస్ఎంబిలకు టెక్నాలజీని సమర్థవంతంగా ఉపయోగించుకునే అవకాశాన్ని కల్పిస్తుంది.

## లార్స్ మార్క్ ఇండస్ట్రీస్‌కు యుఎస్ ఎఫ్డిఎ అనుమతి లభ్యము



లార్స్ మార్క్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు సర్జికల్ ఉత్పత్తులు, ఆర్థోపెడిక్ సహాయ పరికరాలు మరియు హైజీన్ ఉత్పత్తుల తయారీకి అమెరికా ఎఫ్‌డిఏ అనుమతి లభించింది. ఈ గుర్తింపు భారతదేశాన్ని ప్రపంచ ఆరోగ్య ఉత్పత్తుల రంగంలో కీలక భాగస్వామిగా నిలబెడుతుంది. కంపెనీ దాద్రా - నాగర్ హవేలీలో ఉన్న అత్యాధునిక యూనిట్‌లో ప్రామాణిక పద్ధతులతో ఉత్పత్తులను తయారు చేస్తోంది. క్లౌడ్ ఆధారిత లాజిస్టిక్స్, రియల్ టైమ్ ట్రాకింగ్, మరియు నాణ్యత నియంత్రణలతో లార్స్ మార్క్ గ్లోబల్ స్థాయిలో వ్యాపారాన్ని విస్తరిస్తోంది. ఈ మైలురాయి భారతదేశంలోని 700కి పైగా ఎఫ్‌డిఏ గుర్తింపు పొందిన సంస్థల జాబితాలోకి కంపెనీని చేర్చింది. అధునాతన సాంకేతికత, అద్భుతమైన లాజిస్టిక్స్, మరియు స్థిరత్వ దృష్టితో లార్స్ మార్క్ ప్రపంచ ఆరోగ్య సరఫరా వ్యవస్థలో తన స్థానాన్ని మరింత బలపరచింది.

## హెచ్‌సీఎల్‌టెక్‌కు టైమ్ జాబితాలో డబుల్ గౌరవం




ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాత టైమ్ మ్యాగజైన్ ప్రకటించిన 2025లో అత్యుత్తమ కంపెనీలు మరియు అత్యంత స్థిరమైన కంపెనీలు జాబితాల్లో హెచ్‌సీఎల్‌టెక్ స్థానాన్ని దక్కించుకుంది. వరుసగా రెండవ సంవత్సరం కూడా భారతదేశం కేంద్రంగా ఉన్న టెక్నాలజీ కంపెనీలలో నంబర్ 1 స్థానంలో నిలిచిన హెచ్‌సీఎల్‌టెక్, ప్రొఫెషనల్ సర్వీసెస్ విభాగంలో గ్లోబల్ టాప్ 20లో స్థానం పొందింది. అలాగే స్థిరత పరంగా టాప్ 15 సంస్థలలో చోటు దక్కించుకుంది.సంస్థ సేవల వృద్ధి, ఉద్యోగి సంతృప్తి మరియు పర్యావరణ బాధ్యత పరంగా అత్యుత్తమ ప్రదర్శనను నమోదు చేసింది. 2025 ఆర్థిక సంవత్సరంలో %వి%13.8 బిలియన్ రెవెన్యూ, 4.7% వృద్ధి నమోదు చేయడమే కాక, మహిళా సమాన భాగస్వామ్యాన్ని కలిగి ఉండటం, బోర్డులో 50% మహిళా సమభాగస్య వంటి సామాజిక పురోగతిని చూపించింది. కంపెనీ 31 రెట్లు నీటి పునర్వినియోగం, జీరో వేస్ట్ టు ల్యాండ్‌ఫిల్, మరియు 46% గ్రీన్ హౌస్ వాయు ఉత్పత్తి తగ్గింపు వంటి స్థిరత కార్యక్రమాల్లో ముందుంది.

## ఉన్నతి ఫౌండేషన్ కొత్త వ్యావసాయిక శిక్షణ కేంద్రం ప్రారంభం



ఉన్నతి ఫౌండేషన్ తన వ్యావసాయిక శిక్షణ కార్యక్రమాలను మరింత విస్తరిస్తూ, కాకినాడలో కొత్త శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించింది. ఈ కేంద్రం స్థాపనకు కెప్టెన్ సుబ్బారావు ప్రభల వారి ఉదార సహకారం ప్రధానాధారమైంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి సంవత్సరం 2,000కి పైగా యువతకు నైపుణ్యాలు, శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలు అందించబోతున్నారు.2024లో కాకినాడలో ప్రారంభమైన ఉన్నతి శిక్షణ కార్యక్రమం ద్వారా ఇప్పటికే 70 మంది పైగా యువత ఉద్యోగాల్లో స్థిరపడగలిగారు. ప్రస్తుతం "యువఎన్‌ఎక్స్ట్" పేరుతో ఉన్నతి పలువురు కళాశాల విద్యార్థులకు శిక్షణ ఇస్తోంది, ఇది 1,700 మంది విద్యార్థులకు చేరుకుంది. కొత్త కేంద్రం ఏప్రిల ప్రతి శిక్షార్థికి 35వ రోజు కల్ల ఉద్యోగం హామీగా ఇవ్వబడుతుంది.డాక్టర్ రమేష్ స్వామి, డైరెక్టర్, ఉన్నతి ఫౌండేషన్ మాట్లాడుతూ, "ఈ కేంద్రం ద్వారా మరింత మంది యువతకు జీవనోపాధి అవకాశాలు కల్పించడమే మా లక్ష్యం. కెప్టెన్ సుబ్బారావుగారి ఉదారతతో ఈ కేంద్రం సాధ్యమైంది. సమాజానికి తిరిగి ఇవ్వాలన్న వారి తత్వం మనందరికీ ఆదర్శం," అని అన్నారు.కెప్టెన్ సుబ్బారావు ప్రభల మాట్లాడుతూ, "కాకినాడ యువతకు విద్యతో పాటు ఉద్యోగార్హత నైపుణ్యాలు అవసరం. ఈ కేంద్రం ద్వారా వారు స్వయం సమర్థులుగా మారి సమాజానికి సేవ చేయగలగాలని నా ఆశ," అన్నారు.

## కెనరా హెచ్ఎస్‌బిసి జీవిత బీమా ఐపిఒ వివరాలు



కెనరా హెచ్ఎస్‌బిసి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ తన ఐపిఒను అక్టోబర్ 10, 2025న ప్రారంభించనుంది మరియు అక్టోబర్ 14, 2025 వరకు అందుబాటులో ఉంటుంది. ఒక్కో షేర్ ధర రూ.100 నుండి రూ.106 వరకు నిర్ణయించబడింది. కనీసంగా 140 షేర్లు మరియు దానికి మల్టిపుల్స్‌లో ఉండే గుణితాలుగా బిడ్ వేయాలి. మొత్తం 23.75 కోట్ల షేర్లను అమ్మకానికి ఉంచారు, ఇందులో కెనరా బ్యాంక్, హెచ్ఎస్‌బిసి ఇన్సూరెన్స్ (ఏషియా-పసిఫిక్), మరియు పంజాబ్ నేషనల్ బ్యాంక్ పాల్గొంటున్నాయి. ఈ షేర్లు ఎన్ఎస్ఈ మరియు బిఎస్ఈలలో లిస్టవుతాయి. అన్ని అభ్యర్థులు ఎఎస్బిఎ మరియు యుపిఐ విధానాల ద్వారా దరఖాస్తు చేయాలి. యాంకర్ ఇన్వెస్టర్ల ప్రత్యేకంగా ఒక రోజు ముందుగా అవకాశం ఉంటుంది. షేర్ల పంపిణీ విభాగాలుగా క్యూఐబిలు, రిటైల్, నాన్-ఇన్స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు, ఉద్యోగుల కోసం కేటాయింపు ఉంటుంది.



# 4 రోజుల వరుస లాభాలకు బ్రేక్..

## నష్టాల్లో ముగిసిన సూచీలు-డాలరుతో రూపాయి మారకం విలువ

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొని చివరికి నష్టాలకు పరిమితమయ్యాయి.

దీంతో సూచీల నాలుగు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. క్యూ2 ఫలితాల సీజన్ త్వరలో ప్రారంభం కానుండడం, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటించారు. ఐటీ, కన్జ్యూమర్ డ్యూరబుల్ షేర్లు మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు నష్టాలు చవిచూశాయి.

సెన్సెక్స్ ఉదయం 81,899.51 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,926.75) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే మళ్లీ లాభాల్లోకి వచ్చింది. ఈ క్రమంలోనే 82,257.74 వద్ద గరిష్ఠాన్ని తాకింది. కాసేపటికే మళ్లీ నష్టాల్లోకి జారుకుంది.

ఇలా రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీ.. చివరికి 153.09 పాయింట్ల నష్టంతో 81,773.66 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 62.15 పాయింట్ల నష్టంతో 25,046.15 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.80గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బీఈఎల్, అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టైటాన్, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి.

అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66.16 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔనసు 4043.76 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# మలేషియా ఐఐయుఎంలో 23 మంది విద్యార్థులకు ఇంటర్నేషనల్ ఇంటర్న్‌షిప్



హైదరాబాద్ : ప్రపంచవ్యాప్త బహిర్గతం మరియు అనుభవపూర్వక అభ్యాసం వైపు ఒక అద్భుతమైన అడుగులో, లార్డ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ %ఁ% టెక్నాలజీ 23 మంది విద్యార్థుల బృందాన్ని అంతర్జాతీయ ఇంటర్న్‌షిప్ మరియు పారిశ్రామిక శిక్షణా కార్యక్రమం కోసం మలేషియాకు తీసుకెళ్లింది, ఇది తరగతి గది అభ్యాసాన్ని వాస్తవ ప్రపంచ ఆవిష్కరణలతో అనుసంధానించే చొరవ. ఇంటర్నేషనల్ ఇస్లామిక్ యూనివర్సిటీ మలేషియా మరియు ప్రముఖ మలేషియా టెక్ సంస్థ డెలాయిడ్ సహకారంతో నిర్వహించబడిన ఈ కార్యక్రమం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్ లెర్నింగ్, కంప్యూటర్ విజన్ మరియు రియల్-టైమ్ సిస్టమ్స్‌లో ఆచరణాత్మక అనుభవాన్ని అందించింది. 15 రోజుల పారిశ్రామిక ఇమ్మర్షన్‌లో, విద్యార్థులు సిఎన్ ఎన్ ఆధారిత ఆబ్జెక్ట్ డిటెక్షన్, రియల్-టైమ్ వెహికల్ ట్రాకింగ్ మరియు ఇంటెలిజెంట్ ఆటోమేషన్ సిస్టమ్స్ వంటి లైవ్ ప్రాజెక్ట్‌లలో పనిచేశారు, అత్యాధునిక సాంకేతికతలు మరియు డీప్ లెర్నింగ్ యొక్క బహుళ అంశాలకు ఆచరణాత్మకంగా పరిచయం పొందారు. ఎల్ఐఈటి జాయింట్ సెక్రటరీ శ్రీ సయ్యద్ తన్వీర్ అహ్మద్ ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు, లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై సంతకం చేశారు మరియు సహకారానికి సంబంధించిన భావి రంగాలపై స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డీన్ మరియు ఐఐయుఎం పరిశోధన కేంద్రం డైరెక్టర్‌తో చర్చలు జరిపారు.

# స్నాప్‌చాట్ 'కేర్ నాట్ కంట్రోల్' క్యాంపెయిన్ ప్రారంభం




స్నాప్‌చాట్ ఇండియా, యువత మీడియా సంస్థ యువాతో కలిసి 'కేర్ నాట్ కంట్రోల్' అనే ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం కథనం మరియు హాస్యం ద్వారా, యువత మరియు తల్లిదండ్రుల మధ్య డిజిటల్ భద్రతపై ఆరోగ్యకరమైన సంభాషణలకు బలాన్నిస్తుంది. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం (అక్టోబర్ 10)ను దృష్టిలో పెట్టుకొని ప్రారంభించిన ఈ ప్రచారం, కుటుంబ సభ్యులు పరస్పర నమ్మకం, ఆత్మీయత, స్పష్టతతో డిజిటల్ ప్రపంచాన్ని ఎలా ఎదుర్కోవాలో తెలుసుకునేందుకు ప్రోత్సహిస్తుంది. ఈ ప్రచారం యువత సోషల్ మీడియా వాడకాన్ని ఎలా అర్థం చేసుకుంటున్నారో, వారి సంరక్షకులు దాన్ని ఎలా అర్థం చేసుకుంటున్నారో మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు రూపొందించబడింది.

అధిక నియంత్రణ కన్నా పరస్పర విశ్వాసంతో కూడిన సంభాషణలే ముఖ్యమని ఈ ప్రచారం ప్రతిపాదిస్తుంది. కుటుంబ సభ్యులు ఒకే భాషను అభివృద్ధి చేసుకుంటూ, ఈ బంధాన్ని బలపర్చుకోవాలని సూచిస్తుంది.

ఈ భావనను ప్రాణం పోయజేయడానికి, స్నాప్‌చాట్, యువా కలసి ఆరుగురు ప్రముఖ క్రియేటర్లతో కలిసి పని చేశారు. ధీరజ్ సానప్, కపిల్ కన్పూరియా, మాయో జపాన్, జేమ్స్ లిబాంగ్, ప్రాంజలి సింగ్, నమ్రితా కౌర్ లు తమ సొంత ప్రాంతీయ శైలిలో రూపొందించిన షార్ట్ వీడియోల ద్వారా తల్లిదండ్రుల వివరాలు మరియు యువత స్వాతంత్ర్యానికి మధ్య సమతుల్యత ఎలా సాధించాలో చూపించారు.

ఈ వీడియోల శ్రేణి అక్టోబర్ 7 నుండి 10 వరకు స్నాప్‌చాట్ మరియు ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రచురించబడుతుంది.

ఈ ప్రచారం ద్వారా భారతదేశవ్యాప్తంగా ఉన్న కుటుంబాలు తమ పిల్లల డిజిటల్ భద్రతను ఎలాంటి నియంత్రణలూ లేకుండా, పరస్పర విశ్వాసం ఆధారంగా ముందుకు తీసుకెళ్లేలా చేయడమే ముఖ్య ఉద్దేశ్యం.

# హ్యుందాయ్ అభినందన: ప్రపంచ పారా అథ్లెటిక్స్‌లో భారత గర్వం



హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్, ఇండియన్ ఆయిల్ ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025లో భారత క్రీడాకారులు చేసిన చారిత్రాత్మక విజయాన్ని ఘనంగా అభినందించింది. భారత బృందం మొత్తం 22 పతకాలు (6 స్వర్ణం, 9 రజతం, 7 కాంస్యం) సాధించి అత్యుత్తమ మెడల్ టాలీతో ఛాంపియన్‌షిప్‌ను ముగించింది.

ఈ విజయాల్లో ముఖ్యమైనది 'సమర్థ్ బై హ్యుందాయ్' ద్వారా మద్దతు పొందిన యోగేష్ కతునియా రజతం గెలిచిన డిస్కస్ త్రో (ఎఫ్56) ఈవెంట్. సమర్థ్ ప్రోగ్రామ్ క్రీడాకారులకు అందించిన శిక్షణ మరియు మద్దతు ఫలితంగా యోగేష్ చేసిన ప్రదర్శనకు క్రీడా రంగం అంతటినీ నుంచి ప్రశంసలు లభించాయి.

హ్యుందాయ్ ఇండియా సీఎఓ తరు గార్గ్ మాట్లాడుతూ, "ఇది భారత పారా అథ్లెటిక్స్ చరిత్రలో మైలురాయి. సమర్థ్ ద్వారా సమాన అవకాశాలు కల్పించేందుకు మేము భాగస్వామిగా ఉండడాన్ని గర్వంగా భావిస్తున్నాం. ఇది మానవాళికి పురోగతి సిద్ధాంతానికి నిదర్శనం" అన్నారు.

పారాలింపిక్ కమిటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు దేవేంద్ర ఝాజరియా మాట్లాడుతూ, "ప్రతి పతకం పట్ల క్రీడాకారుల కృషి, శ్రమ, నమ్మకం స్పష్టంగా కనిపిస్తుంది. హ్యుందాయ్ వంటి సంస్థల మద్దతు వల్ల వికలాంగ క్రీడాకారులకు ప్రపంచ స్థాయిలో ప్రదర్శించడానికి అవసరమైన వనరులు అందుతున్నాయి" అన్నారు. 'సమర్థ్' మద్దతుతో పాల్గొన్న పలువురు ఆటగాళ్లు గొప్ప ప్రదర్శనలతో భారత విజయాన్ని మరింత బలోపేతం చేశారు.

# విశాఖలో నిలిచిపోయిన గృహ ప్రాజెక్ట్‌ను పూర్తిచేసిన ఎంబసీ



ఎంబసీ డెవలప్‌మెంట్స్ లిమిటెడ్, విశాఖపట్నంలో సంవత్సరాలుగా నిలిచిపోయిన ఇండియాబుల్స్ సియెర్రా ప్రాజెక్ట్‌ను విజయవంతంగా పూర్తి చేసి, 620 కుటుంబాలకు ఇళ్ల కలను నెరవేర్చింది. 4.8 ఎకరాల్లో నిర్మితమైన ఈ ప్రాజెక్ట్‌కు ఇప్పటికే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు లభించాయి, ప్రస్తుతం కుటుంబాలు తమ ఇళ్లలోకి ప్రవేశించేందుకు సిద్ధమవుతున్నారు.

ముంబై, థానే, గురుగ్రామ్ తదితర నగరాల్లో కూడా సంస్థ మూడు ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తిచేసింది. వర్లిలోని బ్లూ ఇస్టేట్ %ఁ% క్లబ్, లోయర్ పరేల్లో స్కై ఫారెస్ట్, థానేలో వన్ ఇండియాబుల్స్ ప్రాజెక్టులు ఇప్పటికే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు పొందాయి, అలాగే హ్యాండోవర్లు కొనసాగుతున్నాయి. ఎన్‌సీఆర్‌లో గూర్గ్రామ్‌లోని ఎనిగ్మా మరియు సెంట్రమ్ పార్క్ అనే రెండు ప్రధాన ప్రాజెక్టులూ పూర్తయ్యాయి. సెంట్రమ్ పార్క్ ప్రాజెక్ట్ ఇప్పుడు పూర్తిగా స్వతంత్రంగా నివాసితులచే నిర్వహించబడుతోంది. ఎనిగ్మాలో చివరి హ్యాండోవర్లు ఈ సంవత్సరం చివరికి పూర్తవుతాయి.

ఈ విధంగా, మొత్తం ఆరు లెగసీ ప్రాజెక్టులను పూర్తిచేసిన ఎంబసీ డెవలప్‌మెంట్స్, దాదాపు 3,000 కుటుంబాలకు ఇళ్లు అందించింది. ఇది కంపెనీ నమ్మకాన్ని తిరిగి పొందటమే కాక, భవిష్యత్తులో మరింత అభివృద్ధికి బలమైన మౌలికాన్ని ఏర్పరిచిన మైలురాయి.

# కుఫ్రిలో ఐటీసీ హోటల్స్ స్టోరీ నరిందేరా ఓర్చర్డ్స్ ప్రారంభం



ఐటీసీ హోటల్స్ తమ ప్రీమియం బ్రాండ్ స్టోరీ బై ఐటీసీ హోటల్స్‌ను హిమాచల్ ప్రదేశ్‌లోని కుఫ్రి వద్ద ప్రారంభించిన తాజా ప్రాజెక్ట్ ు స్టోరీ నరిందేరా ఓర్చర్డ్స్ రూపంలో విస్తరించింది. ధౌలాధర్ పర్వత శ్రేణులు అంచనాలపై ఉన్న ఈ రిసార్ట్, ఆపిల్ తోటల మధ్య శాంతియుత పర్యావరణంలో నిర్మితమై, నెమ్మదిగా జీవించాలనుకునే వారికి అనుభూతులతో నిండిన మౌంట్ ఎస్కేప్‌ను అందిస్తోంది.

విస్తృతమైన లోయ వ్యూస్‌తో కూడిన గదులు, సౌకర్యవంతమైన స్పా సేవలు, ఆరోగ్యాన్ని అభివృద్ధి చేసే ప్రత్యేకమైన సేవలు ఈ హోటల్‌ను ప్రత్యేకంగా నిలిపాయి. దరన్ వ్యాలీ అనే రొమాంటిక్ కాఫీ షాప్, కేఫే మెహ్రాల్ అనే ఓపెన్ ఎయిర్ కేఫే, బాగ్ వ్యూ లౌంజ్, రస్ప్పిన్ బార్, ఇంకా బఖూల్ రూమ్ అనే బ్యాంక్వెట్ హాల్ వంటి ఎన్నో భోజన, వినోదం సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.

హోటల్ యజమాని ఉదయవీర్ సింగ్ పుంటా ప్రకారం, ఈ ప్రాజెక్ట్ కేవలం హోటల్ కాదు, శిమ్లా హిల్స్ మాధుర్యాన్ని ప్రతిబింబించే ఒక ప్రదేశంగా రూపుదిద్దుకుంది. ఆయన ఈ స్థలాన్ని స్థానికుల గర్వంగా, ప్రయాణికులకు భావోద్వేగ అనుభూతిగా తయారు చేయాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. ప్రత్యేకంగా ఆర్చర్డ్ వాక్స్, ట్రెక్స్, బోన్ఫైర్ ఈవెనింగ్‌లు, స్పా ట్రీట్మెంట్‌లు వంటి అనేక అనుభవాత్మక కార్యక్రమాలతో, శిమ్లా సమీపంలో ఉన్న ఈ హోటల్ నెమ్మదిగా పర్యటనలు, కార్పొరేట్ రీట్రీట్స్, వెడ్డింగ్ డెస్టినేషన్లకు ఆకర్షణీయమైన ఎంపికగా మారుతోంది.

# డిజిటల్ చెల్లింపుల్లో 35% వృద్ధి, మహిళలు ముందుంది




2025 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ పట్టణ ప్రాంతాల్లో డిజిటల్ చెల్లింపులు 35% మేర పెరిగాయి. దీనికి ప్రధానంగా మహిళలు, జెన్ %్గ% మరియు మిల్లీనియల్స్ తో పాటు చిన్న పట్టణాల వినియోగదారుల డిజిటల్ అవగాహన మరియు వినియోగం కారణమని "హౌ అర్బన్ ఇండియా పేస్ 2025" నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా యుటిలిటి బిల్లులు వంటి పునరావృత ఖర్చులకు డిజిటల్ పద్ధతులు ప్రాధాన్యత పొందుతున్నాయి. ఇది భారత్‌ను 2030 నాటికి %వి%7 ట్రిలియన్ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ దిశగా తీసుకెళ్తుందని అంచనా.

మహిళలు డిజిటల్ మార్పుకు ప్రధాన ప్రేరణగా నిలుస్తున్నారు. 89% మహిళలు ఆన్‌లైన్ కొనుగోళ్ల కోసం డిజిటల్ మార్గాలు ఎంచుకోవడం, అలాగే 80% మహిళా ఔత్సాహికులు తమ వ్యాపారాలను క్యాష్‌లెస్‌గా నడుపుతుండటం ఈ మార్పును స్పష్టంగా చూపిస్తున్నాయి. యుపిఐ, కార్డ్స్ మరియు వాలెట్ల వాడకం వేగంగా పెరిగింది. రివార్డ్స్, సౌలభ్యత లాంటి కారణాలతో మహిళల్లో క్రెడిట్ కార్డుల వాడకం పెరుగుతోంది.

జెన్ జెడ్ మరియు మిల్లీనియల్స్ డిజిటల్ క్రెడిట్ వాడకానికి దారితీస్తున్నారు. మొదటి జీతంతోనే 65% మంది తమ తొలి క్రెడిట్ కార్డ్‌కు దరఖాస్తు చేయడం, షాపింగ్ అనుభవాన్ని మెరుగుపరిచే సహ-బ్రాండెడ్ కార్డుల వాడకం 65% ఉండటం యువత డిజిటల్ చెల్లింపుల పట్ల ఆసక్తిని సూచిస్తుంది. మధ్య తరగతి వర్గాలు సాధారణ ఖర్చుల కోసం ఎక్కువగా యుపిఐ మరియు వాలెట్లు వాడుతున్నారు.

చిన్న పట్టణాలలో కూడా డిజిటల్ చెల్లింపుల వృద్ధి స్పష్టంగా కనిపిస్తోంది. లక్నో, జైపూర్, కొచ్చి, భువనేశ్వర్ వంటి పట్టణాలలో ఆఫ్‌లైన్ డిజిటల్ లావాదేవీలు 50%కి చేరాయి. మెట్రో ప్రాంతాలలో ఇది 62% వద్ద ఉంది. ట్యాప్ అండ్ గో పేమెంట్స్, బై నౌ పే లేటర్ ఎంపికలు వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరుస్తున్నాయి. వినియోగదారుల ప్రవర్తనలో స్పష్టమైన మార్పును ఇది సూచిస్తోంది. మొత్తంగా, డిజిటల్ చెల్లింపులు ఇప్పుడు కేవలం నగదు ప్రత్యామ్నాయంగా కాకుండా, వినియోగదారుల నమ్మకం, సౌలభ్యత, భద్రతతో కూడిన ఒక నూతన ఆర్థిక జీవితశైలిగా రూపుదిద్దుకుంటున్నాయి. ఆర్థికత వైపు వేగంగా మారుతోందని సూచిస్తోంది.

## జవాబుదారితనంతో కూడిన ఏఐతో అంతరాలు లేని ఆర్థిక వ్యవస్థ




ముంబయిలో నిర్వహించిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025లో, ఎన్పీసీఐ నాన్-ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ శ్రీ అజయ్ కుమార్ చౌదరి ప్రసంగిస్తూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆర్థిక సేవల రూపాన్ని మార్చేస్తుందని అన్నారు. 2027 నాటికి బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, పెట్టుబడి మరియు చెల్లింపుల రంగాలలో ఏఐపై పెట్టుబడి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని, ఇప్పటికే 78% ఆర్థిక సంస్థలు ఏఐను వినియోగిస్తున్నాయని తెలిపారు. జెనరేటివ్ ఏఐ మరియు ఏజెంటిక్ ఏఐ వంటి పరిజ్ఞానాలు మోసాల గుర్తింపు, కస్టమర్ సేవ, మరియు నియంత్రణ ప్రక్రియలలో విప్లవాత్మక మార్పులు తేవగలవని పేర్కొన్నారు. అయితే, మోడల్ పాక్షికత, క్లౌడ్ ఆధారిత అధిక నిబద్ధత వంటి సవాళ్లను కూడా గుర్తుచేశారు. ఏఐ ఆధారిత మౌలిక సదుపాయాలపై గల అధిక ఆధారపడటాన్ని తగ్గించేందుకు దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో సహకారం అవసరమని పిలుపునిచ్చారు. భారత్‌లో యూపీఐ, యూపీఐ లైట్, యూపీఐ ఫర్ హర్, యూపీఐ 123 పే వంటి వినూత్న చర్యల ద్వారా సరళమైన, సమగ్రమైన చెల్లింపుల వ్యవస్థను ఎన్‌పిసిఐ అమలు చేస్తోందని వివరించారు. చివరగా, "ఏఐని మనోపూర్వకంగా వినియోగిస్తే అది ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించగలదు, లేకపోతే ప్రమాదాలను పెంచుతుంది" అంటూ ఆయన హెచ్చరికలతో ముగించారు.

## అవాంటెల్ కొత్త డిఫెన్స్ టెక్నాలజీ యూనిట్ హైదరాబాద్‌లో ప్రారంభం



అవాంటెల్ లిమిటెడ్ హైదరాబాద్‌లో ₹56 కోట్ల పెట్టుబడితో 76,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండవ ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించింది. ఈ కేంద్రం ద్వారా సాఫ్ట్‌వేర్ డిఫైండ్ రేడియోలు, రాడార్ సిస్టమ్స్, ఉపగ్రహ ఇంటిగ్రేషన్ వంటి డిఫెన్స్ మరియు ఏరోస్పేస్ సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధిపై దృష్టి సారించనుంది. ఇది ఉపగ్రహాల అసెంబ్లీ, ఇంటిగ్రేషన్, టెస్టింగ్ (ఎఐటి) మరియు గ్రౌండ్ స్టేషన్ సేవలు (జీఎస్ఏఎస్) అందించగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. భారత్‌కి స్వయం సమృద్ధత సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకొని రూపొందించబడిన ఈ కేంద్రం 300కు పైగా ప్రత్యక్షంగా మరియు 1,000కు పైగా పరోక్షంగా ఉద్యోగాలను సృష్టించనుంది. ఇది దేశీయ రక్షణ రంగ అభివృద్ధికి తోడ్పడేలా అవాంటెల్ తమ స్వంత ఉత్పత్తులపై పరిశోధన, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోంది. మొబైల్ శాటిలైట్ సేవల ద్వారా వ్యూహాత్మక ప్లాట్‌ఫాంలకు సురక్షిత సంభాషణ అందించడంలో అవాంటెల్ కీలకపాత్ర పోషిస్తోంది. 'మేక్ ఇన్ ఇండియా' ఆవేశాన్ని కొనసాగిస్తూ, ఈ ప్రాజెక్టు ద్వారా దేశీయ టెక్నాలజీల అభివృద్ధికి మార్గం సుగమం అవుతోంది.

## విదేశీ కరెన్సీ సెటిల్‌మెంట్ వ్యవస్థ ప్రారంభించిన కేంద్ర ఆర్థిక మంత్రి




ముంబయిలో జియో వరల్డ్ సెంటర్‌లో జరుగుతున్న గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025 ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ 'ఫారిన్ కరెన్సీ సెటిల్‌మెంట్ సిస్టమ్' (ఎఫ్‌సిఎస్ఎస్) ను ప్రారంభించారు. ఇది భారతీయ ఆర్థిక వ్యవస్థ కోడ్ (ఐఎఫ్ఎస్‌సి) పరిధిలో విదేశీ కరెన్సీ లావాదేవీలను సమయానుగుణంగా, సమర్థవంతంగా సెటిల్ చేయడానికి సహాయపడుతుంది. 2024-25లో భారత్ 18,580 కోట్ల యూపీఐ లావాదేవీలు నిర్వహించిందని, ప్రపంచంలో రెండవ అత్యధిక డిజిటల్ చెల్లింపుల దేశంగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. భారత్ ప్రపంచంలో మూడవ స్థానంలో ఫిన్‌టెక్ సంస్థల సంఖ్యలో ఉంది. బాధ్యతాయుతమైన ఆవిష్కరణ, పర్యవేక్షణ, ఆదాయ పెరుగుదల, ఉత్పత్తి వినూత్నత మరియు ప్రమాద నిర్వహణపై ఫిన్‌టెక్ కంపెనీలు దృష్టి పెట్టాలన్నారు. టెక్నాలజీ సామాజిక ప్రయోజనాల కోసం ఉపయోగించబడాలి కానీ ఆయుధంగా మారకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రిత్వ శాఖలు, ఆర్‌బిఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, ఐఎఫ్ఎస్‌సీఏ వంటి ప్రముఖ నియంత్రణ సంస్థలు మద్దతు తెలిపాయి. 2030 నాటికి గ్లోబల్ ఫిన్‌టెక్ ఆదాయం %వి%1.5 ట్రిలియన్ చేరనుందని ఆమె ఊహించారు.

## మారియట్ బొన్వాయ్ దీపావళి మిఠాయిలతో సంప్రదాయానికి కొత్త మెరుగులు



ఈ దీపావళి సందర్భంగా మారియట్ బొన్వాయ్ తమ ఏడవ ఎడిషన్ "దీపావళి విత్ మారియట్ బొన్వాయ్" పేరుతో పరిమిత కాలానికి అందుబాటులో ఉండే ప్రత్యేక మిఠాయిల కలెక్షన్‌ను విడుదల చేసింది. భారత సంప్రదాయాలకు ఆధునిక స్పర్శను జోడించిన ఈ మిఠాయిలు మాస్టర్ చెఫ్స్ చేత నైపుణ్యంతో తయారయ్యాయి. రోసెట్, సిట్రస్ నోయర్, కాజూ బ్లూమ్, బేసన్ సోలెయిల్ లాంటి వినూత్న రుచులతో పాటు కాశ్మీరి వర్ బాదం, బాంబే భేల్ కాజూ, మింట్ కాజూ వంటి స్నాక్స్ కూడా ఉన్నాయి. బాక్సులు ₹1,200 నుంచి ₹2,800 ధరల మధ్య అందుబాటులో ఉండగా, మారియట్ బొన్వాయ్ సభ్యులు పాయింట్లు సంపాదించవచ్చు లేదా గిఫ్ట్ గా ఉపయోగించవచ్చు. భారతదేశవ్యాప్తంగా ఉన్న మారియట్ హోటల్స్ లో ఈ ప్యాక్స్ ముందుగా బుకింగ్ చేసుకోవచ్చు. ఈ పండుగలో మీ బహుమతులు భావోద్వేగాన్ని, సొగసును, సంబరాలను చెప్పేలా ఉండాలని మారియట్ పిలుపునిస్తోంది.

## భారతవ్యాప్తంగా జియోమి ప్రీమియం సర్వీస్ కేంద్రాలు ప్రారంభం



జియోమి కంపెనీ భారతదేశంలోని 10 ప్రముఖ నగరాల్లో ప్రీమియం సర్వీస్ సెంటర్లను ప్రారంభించింది. బెంగళూరు, హైదరాబాద్, కొచ్చి నగరాల్లో ఇవే ప్రారంభమైన తొలి కేంద్రాలు కాగా, చెన్నై, ఢిల్లీ, ముంబై, పుణె, అహ్మదాబాద్ సహా మరో ఎనిమిది నగరాల్లో త్వరలో ప్రారంభమవుతాయి. మున్ముందు మొత్తం 100 ప్రీమియం సెంటర్లను ఏర్పాటు చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సెంటర్లు కేవలం మరమ్మతులకు కాకుండా, వేగవంతమైన సేవలు, మౌలిక సదుపాయాలు, ఉత్పత్తుల అనుభవ కేంద్రాలుగా పనిచేస్తాయి. 24 గంటల్లో 95% రిపేర్లను పూర్తి చేసే సామర్థ్యంతో నిర్మించబడిన ఈ కేంద్రాలలో మహిళా సిబ్బంది, ట్రెయిన్‌డ్ ఇంజినీర్లు, పర్సనలైజ్డ్ కస్టమర్ మేనేజర్లు ఉంటారు. జియోమి డేస్ వంటి కార్యక్రమాల ద్వారా వినియోగదారులకు ప్రత్యేక సదుపాయాలు, డిస్కౌంట్లు లభిస్తాయి. వినియోగదారుల అనుభవాన్ని మరింత సమర్థంగా, ఆధునికంగా మార్చడమే ఈ కొత్త మోడల్ లక్ష్యం.

## ఏయూ బ్యాంక్ ఫారెక్స్ కార్డ్‌తో గ్లోబల్ యాత్రికులకు సురక్షిత ప్రయాణ చెల్లింపులు

AU SMALL FINANCE BANK
चलो आगे बढ़ें

గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025లో ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, మాస్టర్‌కార్డ్‌తో భాగస్వామ్యంగా 'ఏయూ మల్టీ-కరెన్సీ ఫారెక్స్ కార్డ్'ను ప్రారంభించింది. ఆరు విదేశీ కరెన్సీలను ఒక్క కార్డులో లోడ్ చేయగల ఈ కార్డ్, స్థిర మారకదరాలు, చిప్ - పిన్, ట్యాప్-అండ్-పే వంటి సురక్షిత చెల్లింపు పద్ధతులతో పాటు 24/7 కస్టమర్ సపోర్ట్, ఎమర్జెన్సీ నగదు సహాయం, ఎంబసీ సపోర్ట్ లాంటి విలువ ఆధారిత సేవలతో ప్రత్యేకంగా రూపుదిద్దుకుంది. ప్రయాణికులకు ప్రపంచవ్యాప్తంగా అనుభవాన్ని మెరుగుపరచేందుకు ఇది బలమైన పరిష్కారమని బ్యాంక్ సీఈఓ సంజయ్ అగర్వాల్ తెలిపారు. మాస్టర్‌కార్డ్ సౌత్‌అసియా హెడ్ గౌతమ్ అగ్గర్వాల్ కూడా ఈ భాగస్వామ్యం ప్రయాణ భవిష్యత్తును మరింత సురక్షితంగా, స్మార్ట్‌గా మార్చే దిశగా కీలకంగా నిలుస్తుందని అన్నారు.

## ఫోన్‌పే, జియో హాట్‌స్టార్ -రూపేతో భాగ్యసామ్యం




గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025లో, ఫోన్‌పే పేమెంట్ గేట్‌వే, జియో హాట్‌స్టార్ మరియు రూపే కలిసి కొత్త యుపిఐ ఆటోపే ఆధారిత సబ్‌స్క్రిప్షన్ పేమెంట్ సామర్థ్యాన్ని ప్రకటించాయి. ఇది వినియోగదారులకు క్రెడిట్ ఆధారంగా సబ్‌స్క్రిప్షన్ రెన్యూవల్స్‌ను సులభంగా నిర్వహించేందుకు సహాయపడుతుంది, ప్రత్యేకించి రూపే క్రెడిట్ కార్డులపై. బ్యాలెన్స్ సమస్యల వల్ల సబ్‌స్క్రిప్షన్ రద్దు కావడం ఇకపై ఉండదన్న ఆశతో, వినియోగదారులు తమకు ఇష్టమైన కంటెంట్‌ను నిరంతరాయంగా ఆస్వాదించవచ్చు. మర్చంట్‌లకు ఇది తక్కువ డ్రాప్-ఆఫ్‌లు, అధిక పేమెంట్ రేట్లు మరియు మెరుగైన వినియోగదారుల అనుభవాన్ని అందిస్తుంది. ఫోన్‌పే ప్రతినిధి ఈ కొత్త ఫీచర్‌ను వినియోగదారులకు నమ్మదగిన మరియు సులభమైన పరిష్కారంగా అభివర్ణించారు. జియో హాట్‌స్టార్ కూడా తమ కస్టమర్‌లకు నిరవధిక వినోదం అందించడంలో ఇది కీలకం అని తెలిపింది. త్వరలోనే ఇది మరిన్ని బిజినెస్‌లకు అందుబాటులోకి రానుంది. ఫోన్‌పే ప్రోడక్టులు, సర్వీసులలో కన్స్యూమర్ పేమెంట్లు (డిజిటల్ డిస్ట్రిబ్యూషన్ సర్వీసులతో సహా), మర్చంట్ పేమెంట్లు, లెండింగ్, ఇన్సూరెన్స్ డిస్ట్రిబ్యూషన్ సర్వీసులు, న్యూ ప్లాట్‌ఫామ్‌లు ఉన్నాయి. ఈ కొత్త ప్లాట్‌ఫామ్‌లలో షేర్.మార్కెట్ (స్టాక్ బ్రోకింగ్ %ఁ% మ్యూచువల్ ఫండ్స్ డిస్ట్రిబ్యూషన్ ప్లాట్‌ఫారమ్), పిన్‌కోడ్ (స్థానిక ఆఫ్‌లైన్ స్టోర్‌లతో వినియోగదారులను కనెక్ట్ చేసే ఓమ్ని-ఛానెల్ హైపర్‌లోకల్ కామర్స్ ప్లాట్‌ఫామ్), ఇండస్ యాప్‌స్టోర్ (ఆండ్రాయిడ్ ఆధారిత మొబైల్ యాప్ మార్కెట్‌ప్లేస్) ఉన్నాయి.

# ఉగ్రవాదులపై కాంగ్రెస్ మెతక వైఖరి

● 26/11 తర్వాత పాక్‌పై దాడిని ఎవరు ఆపారు..?

● కాంగ్రెస్ తీరుపై విరుచుకుపడిన ప్రధాని మోడీ ● నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం

ముంబై నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ఈ రోజు ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ హయాంలోని యూపీఏ పాలనపై విమర్శలు గుప్పించారు. 2008 ముంబై ఉగ్రవాద దాడుల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన "బలహీనత"ను ప్రదర్శించిందని ఆరోపించారు. అప్పటి రాజకీయ నిర్ణయాలు మరో దేశం నుంచి వచ్చిన ఒత్తిడి ద్వారా ప్రభావితమయ్యాయని బుధవారం ఆరోపించారు. ముంబై దేశంలోని అత్యంత శక్తివంతమైన నగరాల్లో ఒకటి అని, అందుకే ఉగ్రవాదులు 26/11 దాడులకు తెగబడ్డారని అన్నారు."కేంద్ర హెూంమంత్రిగా కూడా పనిచేసిన ఓ కాంగ్రెస్ నాయకుడు, 2008లో 26/11 ముంబయి ఉగ్రవాద దాడి తర్వాత సైనిక ప్రతీకార చర్యను ఒక దేశం నిరోధించిందని అన్నారు. దానిపై ఆ పార్టీ స్పష్టత ఇవ్వాలి. కాంగ్రెస్ బలహీనత ఉగ్రవాదులను బలపరిచింది. ఉగ్రవాద దాడి తర్వాత భారత సైన్యం ప్రతిదాడిలో ముందుకు సాగకుండా ఎవరు ఆపారో తెలుసుకునే హక్కు దేశానికి ఉంది" అని ప్రధానమంత్రి ౹ నరేంద్ర మోడీ అన్నారు "మాకు దేశం, పౌరుల భద్రత కంటే మరేమీ ముఖ్యం కాదు" అని పహల్గాం ఉగ్రవాద దాడి తర్వాత ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ను ప్రస్తావిస్తూ మోదీ అన్నారు. ఈ దశాబ్దం చివరి నాటికి భారతదేశాన్ని ప్రపంచ విమానయాన నిర్వహణ, మరమ్మతు, సమగ్ర (%వీ=హా%) కేంద్రంగా మార్చడమే తన ప్రభుత్వ లక్ష్యమని మోదీ తెలిపారు. ఉడాన్ యోజన కారణంగా, గత దశాబ్దంలో లక్షలాది మంది మొదటిసారిగా విమానాలు ఎక్కి, వారి కలలను నెరవేర్చుకున్నారని చెప్పారు. 2014లో దేశంలో కేవలం 74 విమానాశ్రయాలు ఉండేవని, కానీ ఇప్పుడు 160 కంటే ఎక్కువ ఉన్నాయని పేర్కొన్నారు.ఇటీవల, కాంగ్రెస్ మాజీ హెూం మంత్రి పి. చిదంబరం ముంబై ఉగ్రదాడుల గురించి మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల ఒత్తిడి వల్ల తాము పాకిస్తాన్పై దాడి చేయలేదని చెప్పారు. ముంబై దాడుల తర్వాత మన భద్రతా దళాలు పాకిస్తాన్పై దాడి చేయడానికి సిద్ధమయ్యాయని, కానీ వేరే దేశం ఒత్తిడి కారణంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భద్రతా బలగాలను ఆపిందని చిదంబరం అన్నారు.

**దీనిపై ప్రధాని మోడీ మాట్లాడుతూ :** ఏ దేశం ఒత్తిడి తెచ్చిందో వెల్లడించాలని కాంగ్రెస్ను డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం కారణంగా భారత్ తీవ్రంగా నష్టపోయిందని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ బలహీనత ఉగ్రవాదుల్ని బలపరిచిందని, ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా దేశం పదే పదే ఉగ్రవాదానికి మూల్యం చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. మన దేశ భద్రత, పౌరుల భద్రత కన్నా మరేది ముఖ్యం కాదని మోడీ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ ప్రస్తావిస్తూ, నేటి భారతదేశం తన శత్రువులను వారి ఇళ్లలోకే వెళ్లి హతమారుస్తోదని ప్రధాని అన్నారు.నవీ ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ "వికసిత్ భారత్"ను ప్రతిబింబించే ప్రాజెక్ట్ అని ప్రధాని అఅన్నారు. కొత్త విమానాశ్రయం ద్వారా మహారాష్ట్రలోని రైతుల ఉత్పత్తులు మిడిల్ ఈస్ట్, యూరప్ మార్కెట్లతో అనుసంధానించబడుతాయని చెప్పారు.

**నవీ ముంబయి విమానాశ్రయం వివరాలు ఇలా!**

ప్రభుత్వ- ప్రైవేట్ భాగస్వామ్యం కింద అభివృద్ధి చేసిన నవీ ముంబయి విమానాశ్రయాన్నినవీ ముంబయి ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తుంది. అదానీ ఎయిర్పోర్ట్స్ హెూల్డింగ్స్ లిమిటెడ్ మధ్య 74 శాతం, సిటీ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ మహారాష్ట్ర లిమిటెడ్ 26 శాతం వాటాను కలిగి ఉన్న జాయింట్ వెంచర్ అది. ముంబయి అంతర్జాతీయ విమానాశ్రయంలో రద్దీని తగ్గించడం, నవీ ముంబయిని ప్రపంచ విమానయాన, లాజిస్టిక్స్ హబ్గా ఉంచడం ప్రాజెక్ట్ లక్ష్యం.దక్షిణ ముంబయి నుంచి 37 కిలోమీటర్ల



దూరంలో ఉన్న నవీ ముంబయిలోని ఉల్వే వద్ద ఉన్న నవీ ముంబయి ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ,160 హెక్టార్లలో (2,866 ఎకరాలు) విస్తరించి ఉంది. విమానాశ్రయ నిర్మాణం దేశ జాతీయ పుష్పం కమలం నుంచి ప్రేరణ పొందింది. విప్పుతున్న రేకులను సూచించే 12 శిల్పకళా ఫీచర్ స్తంభాలు, టెర్మినల్ పైకప్పుకు మద్దతు ఇచ్చే 17 మెగా స్తంభాలు ఉన్నాయి. ప్రధాని మోదీ ప్రారంభించిన ఈ ప్రాజెక్టు మొదటి దశలో దేశీయ, అంతర్జాతీయ కార్యకలాపాల కోసం సంవత్సరానికి 2 కోట్ల మంది ప్రయాణికుల సామర్థ్యంతో (%వీరాూ%) ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ ఉంది. చివరి దశలో సామర్థ్యాన్ని 90 ఎంపిపిఏ లకు విస్తరిస్తారు.భవిష్యత్ లక్ష్యాలు: విమానాశ్రయం పూర్తి స్థాయిలో (నాలుగు టెర్మినల్స్, రెండు రన్‌వేలు) అందుబాటులోకి వచ్చిన తర్వాత, ఏటా 90 మిలియన్ల మంది ప్రయాణికులకు సేవలందించే స్థాయికి చేరుకుంటుంది. అంతేకాకుండా ఇది పవర్ రిప్రొడక్షన్, రెయిన్ వాటర్ స్టోరేజ్ వంటి సౌకర్యాలను కూడా కలిగి ఉంది. ఈ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కమలం పువ్వుని పోలి ఉంటుంది. ఈ మెగా ప్రాజెక్ట్ లాజిస్టిక్స్, ఐటీ, హాస్పిటాలిటీ వంటి వివిధ రంగాలలో 2 లక్షలకు పైగా ఉద్యోగాలను సృష్టిస్తుందని అంచనా. వాణిజ్య కార్యకలాపాలు డిసెంబర్ 2025లో ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు.



# '15సీట్లు ఇవ్వాల్సిందే

● ఇవ్వకపోతే ఎన్నికల్లో పోటీ చేయం' ● ఎన్డీఏపై మిత్రపక్షం అసహనం

● పోటీలో లేకున్నా ఎన్డీఏకు మద్దతు ● తేల్చి చెప్పిన కేంద్ర మంత్రి జీతన్ రామ్ మాంఝీ

పట్నా : బిహార్ శాసనసభకు ఎన్నికల నగారా మోగడంతో అన్ని పార్టీలు సీట్ల సర్దుబాటుపై ఫోకస్ చేశాయి. అటు ఎన్డీఏతో పాటు ఇండీ కూటమి సీట్ల పంపకాలపై చర్చలు తుది దశకు చేరుకున్నాయి. ఈక్రమంలోనే కూటమిలోని పార్టీల మధ్య విబేధాలు భగ్గమంటున్నాయి. సీట్ల సర్దుబాటుపై ఎన్డీఏ కూటమికి చెందిన హిందుస్థాన్ అవామ్ మోర్చా అధినేత, కేంద్ర మంత్రి జీతన్ రామ్ మాంఝీ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తన పార్టీకి కనీసం 15 సీట్లు కేటాయించకపోతే ఎన్నికల్లో పోటీ చేయబోనని స్పష్టం చేశారు. పోటీలో లేకున్నా ఎన్డీఏకు మద్దతుగా ఉంటానని చెప్పారు. ఈ క్రమంలోనే కేంద్ర మంత్రి మాంఝీతో బీజేపీ చీఫ్ జేపీ నడ్డా మాట్లాడినట్లు తెలుస్తోంది."ఎన్నికల్లో మాకు గౌరవప్రదమైన సంఖ్యలో సీట్లు కేటాయించాలి. అందువల్ల మాకు గుర్తింపు దక్కుతుంది. ఒకవేళ మేము ప్రతిపాదించిన సంఖ్యలో సీట్లు దక్కకపోతే ఎన్నికల్లో పోటీ చేయము. కానీ ఎన్డీఏకు మద్దతు ఇస్తాం. నాకు ముఖ్యమంత్రి కావాలనే ఉద్దేశం లేదు. కేవలం మా పార్టీకి గుర్తింపు దక్కితే చాలు. అని ౹జీతన్ రామ్ మాంఝీ, కేంద్ర మంత్రి.

15 సీట్లు కావాలంటూ నర్మగర్భంగా ఎక్స్లో పోస్ట్ : అంతకుముందు తనకు 15 సీట్లు కావాలని సంకేతంగా మహాభారత యుద్ధంలోని ఓ పద్యాన్ని జోడిస్తూ నర్మగర్భంగా ఎక్స్లో పోస్ట్ చేశారు. మొదట్లో దాదాపు 20 సీట్లు కావాలని జీతన్ రామ్ మాంఝీ డిమాండ్ చేశారు. కానీ ఆ తర్వాత కాస్త వెనక్కి తగ్గి 15 సీట్లు కేటాయించాలని కోరారు.ప్రస్తుతం ఎన్డీఏ కూటమిలో బీజేపీతో పాటు జేడీయూ, ఎల్జేపీ (రామ్ విలాస్), హిందుస్థాన్ అవామ్ మోర్చా (హెచ్ ఏఎం ), ఉపేంద్ర కుష్వాకు చెందిన ఆర్ఎల్ఎస్పీ ఉన్నాయి. బిహార్లోని 243 సీట్లలో బీజేపీ, జేడీయూ చెరో 100 స్థానాలకు పైగా పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. మిగిలిన స్థానాల్లో చిరాగ్ పాశవాన్కు చెందిన ఎల్జేపీకి 24, మాంఝీ పార్టీకి 10, ఉపేంద్ర కుశ్వాకు 6 సీట్లు కేటాయించనున్నట్లు సమాచారం.గతంలో జరిగిన 2020 ఎన్నికల్లో బీజేపీ-జేడీయూ, హెచ్ ఏఎం కూటమిగా పోటీ చేశాయి. ఆ ఎన్నికల్లో 243 స్థానాలకు గాను ఎన్డీఏ కూటమిలోని బీజేపీకి 74స్థానాలు రాగా, జేడీయూకు 49సీట్లు, హెచ్ ఏఎం కు 4సీట్లు వచ్చాయి. విపక్ష మహా కూటమిలోని ఆర్జేడీకి ఆర్జేడీ 75సీట్లు గెలిచి అతిపెద్ద పార్టీగా అవతరించింది. కాంగ్రెస్కు 19 స్థానాలు, సీపీఐ, సీపీఐ-ఎం.ఎల్, సీపీఎంకు కలిపి 16స్థానాలు వచ్చాయి.కాగా, ఇప్పటికే బిహార్లో రెండు విడతల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నట్లు ఈసీ వెల్లడించింది. నవంబర్ 6, నవంబర్ 11న ఓటింగ్ ప్రక్రియ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు ప్రకటించింది. ఈ ఎన్నికలను ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామని, 7.43 కోట్ల మంది ఓటు వేయనున్నారని తెలిపారు. ఓటర్లలో 3.92 కోట్ల మంది పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు ఉన్నారు.

# తేజస్వీ హ్యాట్రిక్ కొట్టేనా?

● రెండు విడతల్లో బిహార్ ఎన్నికల పోలింగ్ ● కీలక అసెంబ్లీ సెగ్మెంట్లుపై అన్ని పార్టీల ఫోకస్




పట్నా : బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ క్రమంలో అధికార ఎన్డీఏ, విపక్ష మహాఘట్ బంధన్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అయితే ఇంకా బిహార్లోని ఏ ప్రధాన రాజకీయ పార్టీ కూడా తమ అభ్యర్థులను ప్రకటించలేదు. ఈ క్రమంలో పోటీ చేసే కొన్ని స్థానాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. వాటిలో పోటీ ఉత్కంఠభరితంగా ఉండే అవకాశం ఉంది. అందరి దృష్టిని ఆకర్షించే ఆ నియోజకవర్గాలు ఏవి? ఆయా స్థానాల్లో ప్రముఖులు ఎవరైనా పోటీ చేస్తున్నారా? అక్కడ గతంలో ఎలా ఉండేది? ఇప్పుడు ఎలా ఉండే అవకాశం ఉంది? తదితర విషయాలు తెలుసుకుందాం.రాఘోపూర్ – ఈ నియోజకవర్గం ఆర్జేడీకి కంచుకోట. గతంలో ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన భార్య రబ్రీ దేవీ ఇక్కడి నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచారు. ఆ తర్వాత లాలూ చిన్న కుమారుడు, బిహార్ మాజీ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ 2015, 2020 ఎన్నికల్లో రాఘోపూర్ నుంచి విజయకేతనం ఎగురవేశారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో యాదవ్ ఓటర్ల ఎక్కువగా ఉండడం తేజస్వీ పెద్ద ప్లస్ పాయింట్. అయితే జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ కొంతకాలంగా వైశాలి జిల్లాలోని ఏదైనా స్థానంలో పోటీ చేయొచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందుకే అదే జిల్లాలో ఉన్న రాఘోపూర్ నియోజకవర్గంపై కూడా అందరీ దృష్టి పడింది.మహువా – రాఘోపూర్ పక్కనే ఉన్న మహువా నియోజకవర్గంలో 2020లో ఆర్జేడీ గెలిచింది. 2015లో ఈ అసెంబ్లీ సెగ్మెంట్లో గెలుపొందిన లాలూ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ 2020లో ఇక్కడ పోటీ చేయలేదు. తేజ్ ప్రతాప్ను మళ్లీ మహువాలో పోటీలోకి దింపితే గెలుపు కష్టమని భావించి, హసన్ పుర్లో పోటీ చేయించి గెలిపించుకున్నారు. మహువాలో తేజస్వీ సన్నిహితుడు ముఖేశ్ రౌషన్ జయకేతం ఎగురవేశారు. కాగా, ఈ ఏడాది మేలో తేజ్ ప్రతాప్ కుటుంబం, పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. ఇటీవలే కొత్త పార్టీని ప్రకటించారు. ఈ క్రమంలో తేజ్ ప్రతాప్ ఈసారి మహువాలో పోటీ చేసి గెలుస్తానని ప్రకటించారు. దీంతో ఈ నియోజకవర్గం కూడా అందరీ దృష్టిని ఆకర్షించింది.మోకామా – ఈ నియోజకవర్గం గ్యాంగ్ స్టర్ నుంచి రాజకీయ నాయకుడిగా మారిన అనంత్ కుమార్ సింగ్, ఆయన కుటుంబానికి కంచుకోట. ఈ సీటులో 1990 నుంచి పార్టీ ఏదైనా ఆనంత కుమార్ లేదా ఆయన కుటుంబ సభ్యులే గెలుస్తూ వస్తున్నారు. 2005, 2010, 2015, 2020 ఇలా వరుస నాలుగు ఎన్నికల్లో మోకామాలో అనంత్ విజయం సాధించారు. 2005, 2010 ఎన్నికల్లో జేడీయూ, 2015 ఎన్నికల్లో ఇండిపెండెంట్, 2020లో ఆర్జేడీ తరఫున జయకేతనం ఎగురవేశారు. అయితే యూఏపీఏ కేసులో దోషిగా తేవడంతో అనంత కుమార్పై అనర్హత వేటు పడింది. దీంతో ఆయన భార్య నీలం దేవీ ఉపఎన్నిక బరిలో దిగి గెలుపొందారు.ఆ తర్వాత అనంత్ కుమార్ ను పట్నా హైకోర్టు నిర్దోషిగా ప్రకటించింది. అయితే తమ కంచుకోట సీటును కాపాడే బాధ్యతను తన జీవిత భాగస్వామికి ఇకనుంచి అప్పగించలేనని అనంత్ స్పష్టం చేశారు. ఈసారి ఆయన తన కుమారుల్లో ఒకరిని పోటీలోకి దింపుతారని తెలుస్తోంది. 2020లో అనంత్కు 2022లో ఆయన భార్య నీలం దేవీకి ఆర్జేడీ టికెట్ ఇచ్చింది. అయిన ఉపఎన్నికలో గెలుపు తర్వాత నీలం దేవీ పార్టీ ఫిరాయించారు. గతేడాది భర్త ఆమోదంతో జేడీయూలో చేరిపోయారు. దీంతో ఈసారి కూడా మోకామాలో అనంత్ కుమార్ కుటుంబం నుంచి ఒకరు బరిలోకి దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**ఆరోపణలతో హాట్ టాపిక్ :** షియోహర్ – ఈ నియోజకవర్గంలో 2020లో చేతన్ ఆనంద్ ఆర్జేడీ టికెట్పై సీటు గెలిచారు, కానీ లోక్ సభ ఎన్నికలకు ముందు ఆయన జేడీయూలో చేరిపోయారు. చేతన్ తల్లి లవ్లీ ఆనంద్ జేడీయూ తరఫున గత సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. ఇప్పుడు ఈ సీటు కూడా హాట్ టాపిక్గా మారింది. ఎందుకంటే చేతన్ ఆనంద్ తండ్రి మోహన్ ఆనంద్ను జైలు నిబంధనల సవరించి నీతీశ్ సర్కార్ విడుదల చేసిందని ఆరోపణలున్నాయి.

**జేడీయూకి కంచుకోట!**

హర్నాట్ – జేడీయూ అధినేత, బిహార్ సీఎం నీతీశ్ కుమార్ మొదట 1977లో జనతా పార్టీ టికెట్ పై హర్నాట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 1980లో అదే స్థానంలో పోటీ చేసి ఓటమి చవిచూశారు. 1985లో పోటీ చేసి తొలిసారి గెలిచారు. అందుకే ఈ సీటును నీతీశ్ సొంత సీటుగా ప్రజలు భావిస్తారు. గత 30 ఏళ్లుగా అసెంబ్లీ ఎన్నికల్లో నీతీశ్ పోటీ చేయనప్పటికీ ఈ స్థానాన్ని నీతీశ్ సిట్టింగ్ సీటుగానే అందరూ చూస్తుంటారు. ఒకవేళ నీతీశ్ కుమారుడు నిశాంత్ కుమార్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తే హర్నాట్ నుంచి పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. సీఎం గతంలో పోటీ చేసిన సీటు, జేడీయూకి కంచుకోట కావడంతో హర్నాట్ స్థానంపై కూడా అందరి దృష్టి ఉంది.

## రసాయనశాస్త్రంలో ముగ్గురికి నోబెల్ బహుమతి



ఢిల్లీః రసాయన శాస్త్రంలో ముగ్గురు శాస్త్రవేత్తలకు ఈ ఏడాది నోబెల్ బహుమతి వరించింది. మెటల్ అర్గానిక్ ఫ్రేమ్వర్క్స్ను అభివృద్ధి చేసినందుకు గాను కిటాగవా, రిచర్డ్ రాబ్సన్, ఒమర్ ఎం యాఘీలకు ఈ పురస్కారం అందించనున్నట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ పేర్కొది. ఈ ముగ్గురు కొత్తరకం మాలిక్యూలర్ ఆర్కిటెక్చర్ను అభివృద్ధి చేసినట్లు పేర్కొంది. గతేడాది కూడా ఈ విభాగంలో ముగ్గురికి నొబైల్ ప్రైజ్ దక్కింది. ప్రొటీన్లపై విశేష పరిశోధనలు చేసినందుకు గాను డెమిస్ హసాబిస్, జాన్ జంపర్, డేవిడ్ బేకర్కు ఈ బహుమతి లభించింది. 1901 నుంచి 2024 మధ్యకాలంలో 116 సార్లు రసాయన శాస్త్రంలో నోబెల్ అవార్డులు ప్రకటించారు. ఈ విభాగంలో ఇప్పటిదాకా 195 మంది ఈ బహుమతులు అందుకున్నారు. వీళ్లందరిలో 97 ఏళ్ల వయసులో జాన్ బీ గూడ్‌ఎనఫ్ అనే వ్యక్తి రసాయన శాస్త్రంలో నోబెల్ పురస్కారం అందుకున్న వృద్ధుడిగా నిలిచారు. ఇక 35 ఏళ్ల వయసులోనే నోబెల్ అందుకున్న అతి పిన్న వయస్కుడిగా ఫ్రెడెరిక్ జొలియట్ గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక ఫ్రెడరిక్ సాంగెర్, బ్యారీ షార్ప్లెస్లు కెమిస్ట్రీ విభాగంలో రెండుసార్లు నోబెల్ అందుకున్నారు.ఇదిలాఉండగా అక్టోబర్ 6న నోబెల్ పురస్కారాలు ప్రకటన మొదలైన సంగతి తెలిసిందే. అక్టోబర్ 13 వరకు ఇది కొనసాగనుంది. ముందుగా వైద్యశాస్త్రంలో, భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి అందుకున్న వాళ్ల పేర్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో బుధవారం రసాయన శాస్త్రమంలో ఈ అవార్డు గెలుచుకున్న వారి పేర్లు ప్రకటించారు. ఇక గురువారం సాహిత్యం, శుక్రవారం శాంతి బహుమతి, చివరగా అక్టోబర్ 13న అర్థశాస్త్రంలో ఈ పురస్కారం అందుకోబోయే వాళ్ల ప్రకటించనున్నారు. ఈ ఏడాది డిసెంబర్ 10న ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి సందర్భంగా ఈ అవార్డును విజేతలకు అందిస్తారు.



# భారత్-యూకే ఒప్పందం

● ఇండియా అభివృద్ధికి లాంచ్ ప్యాడ్ లాంటిది

● 125మంది ప్రతినిధులతో వచ్చిన ప్రధాని స్టార్మర్ ● నేడు ప్రధాని మోదీతో పూర్తిస్థాయి చర్చలు

న్యూఢిల్లీ : యూరోపియన్ యూనియన్ నుంచి వైదొలిగిన తర్వాత జరిగిన భారత్- యూకే వాణిజ్య ఒప్పందం చాలా కీలకమైనదని బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ అన్నారు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారిగా భారత్లో పర్యటనకు వచ్చిన స్టార్మర్, బుధవారం ముంబయిలో పలువురు పారిశ్రామిక వేత్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం భారత్ అభివృద్ధికి లాంచ్ ప్యాడ్ లాంటిదని అభిప్రాయపడ్డారు. 2028 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడానికి ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీని వల్ల ఇరు దేశాల మధ్య వాణిజ్యం సులభంగా, చౌకగా మారడమే కాకుండా అనేక అవకాశాలు ఎదురుచూస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఒప్పందం వల్ల యూరోపియన్ యూనియన్పై బ్రిటన్ ఆధారపడడం తగ్గుతుందని తెలిపారు. దీంతో పాటు భారత్ లాంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థతో వాణిజ్య భాగస్వామ్యం బలోపేతం అవుతుందని వివరించారు.

**గురుపీఠం ఇద్దరు ప్రధానుల చర్చలు :** బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్కు స్వాగతం పలికారు ప్రధాని నరేంద్ర మోదీ. భారీ వాణిజ్య ప్రతినిధి బృందంతో ప్రధానిగా తొలిసారిగా భారత్ పర్యటనకు వస్తున్న ప్రధాని స్టార్మర్కు స్వాగతమంటూ ఎక్స్లో పోస్ట్ చేశారు. కాగా, భారత్-బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్టీఏ)లో పదేళ్ల మార్గసూచీకి అనుగుణంగా వ్యూహాత్మక భాగస్వామ్య పురోగతిపై ఇద్దరు ప్రధానులు ఆర్థిక రాజధాని ముంబయిలో చర్చించనున్నారు.

125మంది ప్రతినిధులతో వచ్చిన ప్రధాని : బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి భారత పర్యటనకు వచ్చిన కీర్ స్టార్మర్ మహారాష్ట్ర ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్లో ఘన స్వాగతం అందుకున్నారు. మహారాష్ట్ర గవర్నర్ ఆచార్య దేవ్రత్, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, డిప్యూటీ సీఎంలు ఏక్నాథ్ శిందే, అజిత్ పవార్ హాజరయ్యారు. స్టార్మర్ వెంట పారిశ్రామికవేత్తలు, వర్సిటీల ఉప కులపతులు సహా 125మంది ప్రతినిధులు వచ్చారు. గురువారం జరిగే గ్లోబల్ ఫిన్టెక్ ఫెస్ట్లో వారు పాల్గొంటారు. దీనికోసం 75 దేశాలకు చెందిన లక్షమంది ప్రతినిధులు, 7,500 కంపెనీల నుంచి 800 మంది వక్తలు హాజరు కానున్నారు. అంతకుముందు బ్రిటిష్ ఎయిర్వేస్కు చెందిన 9100 విమానంలో స్టార్మర్ ముంబయికి వచ్చే క్రమంలో విమానంలోని కాక్పిట్ వద్దకు వెళ్లి ఇంటర్కామ్ ద్వారా ప్రధాని స్టార్మర్ ప్రయాణికులతో మాట్లాడారు. "ఇది ఎయిర్ సేఫ్టీ ప్రకటన కాదు. కాక్పిట్లో ఉన్నది మీ ప్రధానమంత్రి స్టార్మర్. ప్రయాణికులందరికీ హృదయ పూర్వక స్వాగతం. మీరంతా విమానంలో ఉండటం అద్భుతంగా ఉంది. ఇప్పటి వరకు జరగనివిధంగా భారత్- యూకే మధ్య వాణిజ్య ఒప్పందం కుదరనుంది. మా కొత్త స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంలోని అన్ని అవకాశాలను పూర్తిగా ఉపయో గించుకు నేందుకు మీతో కలిసి పనిచేసేందుకు చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. అందరూ విమాన ప్రయాణాన్ని ఆస్వాదించండి. తర్వాత మరిన్ని విషయాలను మీకు అందిస్తా. థాంక్యూ" అని స్టార్మర్ చెప్పారు.

కాగా, ఈ ఏడాది జులైలో భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఎఫ్టీఏసంబంధించిన ఒప్పందంపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ద్వారా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా వేస్తున్నారు.

# టాటా గ్రూప్, ఛారిటీలో గొడవలు

● రంగంలోకి కేంద్రం ప్రభుత్వం

● ట్రస్టీల మధ్య నెలకొన్నపాలనాపరమైన తీవ్ర విభేదాలు

● గ్రూప్ అగ్ర నాయకులతో కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అత్యవసర భేటీ



న్యూఢిల్లీః టాటా గ్రూప్లో పాలనాపరమైన వివాదాలు, ట్రస్టీల మధ్య నెలకొన్న తీవ్ర విభేదాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఇందులో భాగంగా గ్రూప్ అగ్ర నాయకులు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్తో అత్యవసర సమావేశం నిర్వహించారు. టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ నోయెల్ టాటా, టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ తో పాటు టాటా ట్రస్ట్స్ వైస్-ఛైర్మన్ వేణు శ్రీనివాసన్, ట్రస్టీ డారియస్ ఖంబాటాలు అక్టోబర్ 7 రాత్రి ఢిల్లీలోని అమిత్ షా నివాసానికి చేరుకున్నారు. ఈ సమావేశంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా పాల్గొన్నారు. టాటా ట్రస్ట్లో చీలిక, బోర్డు నియామకాలపై తలెత్తిన వివాదాల కారణంగా సంస్థ కార్యకలాపాలు ప్రభావితం కాకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకున్నట్లు తెలుస్తోంది.

**విభేదాలకు కారణం ఏమిటి?**

టాటా గ్రూప్లో ప్రధాన వాటాదారుగా ఉన్న టాటా ట్రస్ట్లో ట్రస్టీలు రెండు వర్గాలుగా విడిపోవడమే ఈ సంక్షోభానికి ప్రధాన కారణం. దివంగత రతన్ టాటా తర్వాత ఛైర్మన్గా బాధ్యతలు చేపట్టిన నోయెల్ టాటాకు ఒక వర్గం మద్దతుగా ఉండగా, షాపూర్జీ పల్లోంజి కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్న మెహలీ మిస్త్రీ నాయకత్వంలో మరో నలుగురు ట్రస్టీలు ఉన్నారు. కీలక నిర్ణయాల నుంచి తమను దూరంగా ఉంచుతున్నారని మిస్త్రీ వర్గం ఆరోపిస్తోంది. ముఖ్యంగా, టాటా సన్స్ బోర్డులో నామినీ డైరెక్టర్ల నియామకం, కంపెనీ లిస్టింగ్ అంశాలు విభేదాలకు దారితీశాయి.కేంద్రం నుండి స్పష్టమైన సందేశం:భారత ఆర్థిక వ్యవస్థకు టాటా గ్రూప్ అత్యంత కీలకం కాబట్టి, ఈ అంతర్గత వివాదం సంస్థ స్థిరత్వాన్ని దెబ్బతీయకుండా చూడటంపై కేంద్రం దృష్టి పెట్టింది. "టాటా సన్స్లో ట్రస్ట్కు ఉన్న మెజారిటీ వాటా అనేది ప్రజా బాధ్యత" అని మంత్రులు టాటా ప్రతినిధులకు స్పష్టం చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఎలాంటి చర్యలు తీసుకునైనా సరే సంస్థలో స్థిరత్వాన్ని వెంటనే పునరుద్ధరించాలని కేంద్రం గట్టిగా సూచించింది. బోర్డు రూమ్ వివాదాలు గ్రూప్ కంపెనీల పనితీరుపై ప్రభావం చూపకుండా నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు సమాచారం. ఈ కీలక సమావేశం తర్వాత, వివాదాస్పద అంశాలపై చర్చించడానికి అక్టోబర్ 10న టాటా ట్రస్ట్స్ బోర్డు సమావేశం కానుంది. కేంద్రం జోక్యంతోనైనా టాటా గ్రూప్లోని ఆధిపత్య పోరుకు తెరపడుతుందో లేదో చూడాలి.

## రష్యా చమురే భారత్‌కు ఆధారం కాదు

ట్రంప్ సలహాదారు కీలక వ్యాఖ్యలు




న్యూయార్క్: రష్యా నుంచి కొనుగోలు చేసే చమురే భారత ఆర్థిక వ్యవస్థకు ఆధారం కాదని అమెరికా వాణిజ్య ప్రతినిధి, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సలహాదారు జెమీసన్ గ్రీర్ అన్నారు. అయినా ఇప్పటికే భారత్ తన చమురు కొనుగోళ్లను మాస్కో నుంచి మళ్లిస్తోందని తెలిపారు. న్యూయార్క్లో జరిగిన ది ఎకనామిక్ క్లబ్లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."రష్యా తో భారత్కు బలమైన సంబంధాలు ఉన్నాయి. కానీ, గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో మాస్కో నుంచి చమురు ను కొనుగోలు చేయలేదు. డిస్కౌంట్ ధరల కారణంగా గత రెండు, మూడేళ్ల నుంచి రష్యా చమురును ఎక్కువగా కొంటోంది. ఇది కేవలం వినియోగం కోసం మాత్రమే కాదు.. ఆ చమురును శుద్ధి చేసి రీసేల్ చేస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే భారత ఆర్థిక వ్యవస్థకు రష్యా చమురు కొనుగోళ్లు ఒక్కటే బలమైన ఆధారం కాదని అర్థమవుతోంది. అందుకే వారు ఇతర దేశాల నుంచి కొనుగోలు చేయాలని సూచిస్తున్నాం. దీన్ని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాం. ఇప్పటికే వారు ఈ విషయంలో వైవిధ్యభరిత చర్యలు ప్రారంభించడం మేం చూస్తున్నాం" అని గ్రీర్ పేర్కొన్నారు. ఇక, భారత్ సార్వభౌమత్వ దేశమని ట్రంప్ సలహాదారు అన్నారు. ఆ దేశం సొంత నిర్ణయాలు తీసుకోగలదని తెలిపారు. "ఇతర దేశాలు ఎవరితో సంబంధాలు కొనసాగించాలి.. ఎవరితో కొనసాగించకూడదు అనేది మేం చెప్పాలనుకోవడం లేదు. ఈ విషయంలో మేం ఎవర్నీ శాసించడం లేదు" అని గ్రీర్ తెలిపారు.ఈ సందర్భంగా రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్పై ట్రంప్ విధించిన సుంకాల గురించి కూడా ఆయన ప్రస్తావించారు. "అమెరికాతో వాణిజ్యం కారణంగా భారత్కు 40 బిలియన్ డాలర్లకు పైగా మిగులు ఉంటోంది. మేం వారికి విక్రయించే దానికంటే.. భారత్ మాకు అమ్మేవే ఎక్కువ. అయితే, రష్యా చమురును కొనుగోలు చేయడంతో ఉక్రెయిన్పై యుద్ధానికి పుతిన్కు న్యూదిల్లీ వనరులను అందించినట్లవుతోంది. మాస్కోపై ఒత్తిడి తెచ్చేందుకే భారత్పై ఈ స్థాయిలో సుంకాలు విధించాల్సి వచ్చింది. అయితే, టారిఫ్ల విషయంలో అమెరికాతో ఆ దేశం గొప్ప డీల్ చేసుకుంటోంది" అని గ్రీర్ వెల్లడించారు.

## అభ్యర్థుల పేర్లపై బిజేపీలో చర్చోప చర్చలు

● పాట్నాలో బీజేపీ ఎలక్షన్ కమి కీలక సమావేశం

● అధ్యక్షత వహించిన ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి,కో-ఇన్చార్జి కేశవ్ ప్రసాద్ మౌర్య ● హాజరైన కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్చార్జి ధర్మేంద్ర ప్రధాన్

పాట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీలు వెలువడటంతో ప్రధాన పార్టీలు, కూటముల్లో ఒక్కసారిగా వేడి మొదలైంది. సీట్ల షేరింగ్, అభ్యర్థుల పేర్ల ఖరారుపై విస్తృత మంతనాలు, సమావేశాలు జరుగుతున్నాయి. బీజేపీ ఎలక్షన్ కమిటీ బుధవారం పాట్నాలో కీలక సమావేశం జరిపింది. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్చార్జి ధర్మేంద్ర ప్రధాన్, ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, కో-ఇన్చార్జి కేశవ్ ప్రసాద్ మౌర్య ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. బీజేపీ కీలక నేతలు సమావేశంలో పాల్గొన్నారు. అభ్యర్థుల ఎంపికపై ప్రధానంగా ఈ సమావేశంలో చర్చిస్తున్నారు.కాగా, ఎన్డీయే భాగస్వామ్య పార్టీల కీలక సమావేశం కూడా బుధవారంనాడు పాట్నాలో నిర్వహిస్తున్నారు. బీజేపీ, జేడీయూ, ఎల్జేపీ (రామ్విలాస్), ఇతర భాగస్వామ్య పార్టీలకు చెందిన కీలక నేతలు ఇందులో పాల్గొంటున్నారు. ఆయా పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, బీజేపీ, జేడీయూ చెరో 103 స్థానాల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయి. జితిన్ రామ్ మాంఝీ 'హిందుస్థాని అవామ్ మోర్చా' 15 నుంచి 18 సీట్లు డిమాండ్ చేస్తోంది. బీజేపీ 7 నుంచి 8 సీట్లు ఇవ్వచూపుతోంది. చిరాగ్ పాశ్వాన్ ఎల్జేపీ 40 నుంచి 50 సీట్లు కోరుతుండగా, బీజేపీ 20 సీట్లు ప్రతిపాదిస్తోంది.మరోవైపు కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ కూడా బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేసేందుకు ధవారంనాడు పాట్నాలో సమావేశమవుతోంది. సీట్ల షేరింగ్ ఫార్ములాను మాత్ర విపక్ష 'ఇండియా' కూటమి ఇంకా ప్రకటించలేదు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలను నవంబర్ 6,11 తేదీల్లో రెండు విడతల్లో నిర్వహించనున్నట్టు ఈసీ ఇటీవల ప్రకటించింది. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.



"ఒక వ్యవస్థాపకుడి జీవితం ఎల్లప్పుడూ అంచున ఉంటుంది. కఠినమైన సమయాల్లో మిమ్మల్ని ముందుకు నడిపించేది అభిరుచి."
- దీప్ కల్రా



"మీరు విలువైనదాన్ని నిర్మించాలనుకుంటే, దీర్ఘకాలానికి సిద్ధంగా ఉండండి."- భవిష్ అగర్వాల్



"కోసం వేచి ఉండకండి పరిపూర్ణమైన ఉత్పత్తి. ప్రారంభించండి మరియు మీరు ముందుకు సాగుతున్న కొద్దీ మెరుగుపరుస్తూ ఉండండి."
- బైజు రవీంద్రన్

# హైకోర్టులో బీసీలకు న్యాయం జరుగుతుంది

● మా వాదనలు కూడా వినాలని రేపు హైకోర్టుకు విన్నవిస్తాం
● బీసీ రిజర్వేషన్ల అమలుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి ● హైకోర్టు విచారణ అనంతరం జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీ రిజర్వేషన్ల అంశంపై ఈరోజు తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో సుదీర్ఘంగా ఏడు గంటల పాటు జరిగిన విచారణను బట్టి చూస్తే బీసీలకు హైకోర్టులో న్యాయం జరుగుతుందనే విశ్వాసం కలిగిందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు ఈరోజు రాష్ట్ర హైకోర్టులో విచారణ జరిగిన సందర్భంగా కోర్టు హాల్ లో ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన విచారణను శ్రీనివాస్ గౌడ్ ప్రత్యక్షంగా వీక్షించారు కోర్టు విచారణ ముగిసిన అనంతరం హైకోర్టు వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా హైకోర్టులో పిటిషన్ వేసిన రెడ్డి జాగృతి తరపున సుమారు న్యాయవాదులు ఐదు గంటలసేపు వారి వాదనలు వినిపించారని వారి వాదన పూర్తి అయిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింగ్ మనవి వాదనలు వినిపించారని, ఇదే కేసులో బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా 60 బీసీ సంఘాల నేతలు ఇంప్లీఎడ్ అయ్యమని బీసీ రిజర్వేషన్ల కోసం సుదీర్ఘకాలంగా పోరాటం చేస్తున్న బీసీ సంఘాల నేతల తరఫున కూడా మా వాదనలు కూడా వినాలని రేపు హైకోర్టుకు విన్నవిస్తామని ఆయన తెలిపారు ఏది ఏమైనాప్పటికీ రిజర్వేషన్ వ్యతిరేకులది అధర్మ పోరాటమని వారు చేసే వాదనలలో ఏమాత్రం న్యాయం లేదని, అన్యాయంగా బీసీలకు రావలసిన వాటాను అడ్డుకోవాలని చూడడం చాలా దుర్మార్గమన్నారు గత 80 సంవత్సరాలుగా బీసీలకు రావలసిన న్యాయ బద్ధంగా, చట్టబద్ధంగా రావలసిన రిజర్వేషన్లు దక్కనీయకుండా చేశారని ఇప్పటికైనా చట్టబద్ధంగా బీసీలకు రావలసిన రిజర్వేషన్లకు అడ్డు తగిలి చరిత్ర లో బీసీ రిజర్వేషన్ వ్యతిరేకులుగా మారొద్దని ఆయన కోరారు బీసీ రిజర్వేషన్లపై అందరూ సహకరించాలని బీసీ రిజర్వేషన్లు అమలు కోసం చిత్తశుద్ధితో వ్యవహరించి బీసీల పక్షాన నిలబడాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ అందరికీ విజ్ఞప్తి చేశారు ఈ మీడియా



సమావేశంలో బీసీ నేతలు కేపీ మురళి కృష్ణ కుల్కచర్ల శ్రీనివాస్, ప్రొఫెసర్ సంఘని మల్లేశ్వర్, గొడుగు మహేష్ యాదవ్,జాజుల లింగం, సదానందం, మాదేశి రాజేందర్, రావులకోల్ నరేష్ ప్రజాపతి, ఈడిగ శ్రీనివాస్, శేఖర్ సగర, వరికుప్పల మధు, వెంకటేష్ గౌడ్, కౌల జగన్నాథం, జ్ఞానేశ్వర్ గూడూరు భాస్కర్, వారాల శ్రీనివాస్, బండి గారి రాజు, భరత్ గౌడ్, తదితరులు ఉన్నారు.

భక్తులకు అందుబాటులో

# టిటిడి 2026 డైరీలు, క్యాలెండర్లు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలుగు రాష్ట్రాల భక్తులకు శుభ వార్త. శ్రీవారి భక్తుల సౌకర్యార్థం టీటీడీ 2026 సంవత్సర క్యాలెండర్లు, డైరీలను ఆఫ్ లైన్ లో ఎంపిక చేసిన ప్రాంతాలలోనూ, టిటిడి వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో భక్తులకు విక్రయిస్తోంది. 2026 సంవత్సరానికి సంబంధించి 12- పేజీలు, 6-పేజీలు, టేబుల్-టాప్-క్యాలెండర్లు, డీలెక్స్ డైరీలు, చిన్న డైరీలను, శ్రీవేంకటేశ్వర స్వామి, శ్రీపద్మావతి అమ్మవారి పెద్దసైజు, శ్రీవారి, శ్రీపద్మావతి అమ్మవారు ఇరువురు ఉన్న కేలండర్లను టిటిడి అందుబాటులో ఉంచింది. ముఖ్యంగా తిరుమల, తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనం ఎదురుగా సేల్స్ సెంటర్, శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయం సమీపంలోని ధ్యానమందిరం, శ్రీనివాసం, విష్ణునివాసం ప్రాంతాల్లోనూ, తిరుచానూరులో ఉన్న టిటిడి పబ్లికేషన్ స్టాల్సులో అందుబాటులో ఉన్నాయి. అంతేకాక విజయవాడ, విశాఖపట్నం, చెన్నై, హైదరాబాద్ లోని హిమయత్ నగర్ లోని ఎస్వీ ఆలయం, జూబ్లీహిల్స్ లోని ఎస్వీ ఆలయం, బెంగళూరు, న్యూఢిల్లీ, ముంబై, వేలూరులతో పాటు రాజమండ్రి, కర్నూలు, కాకినాడ, నెల్లూరులోని కళ్యాణమండపాల్లో 2026 సంవత్సరం క్యాలెండర్లు, డైరీలను భక్తులకు అందుబాటులో ఉంచింది.టిటిడి వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో బుకింగ్ చేసుకున్న వారికి పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా వారి ఇంటి వద్దే టిటిడి డైరీలు, క్యాలండర్లను పొందే సౌలభ్యం గతంలో లాగానే ఉంది.టిటిడి క్యాలెండర్ లు, డైరీలను టిటిడి వెబ్ సైట్ ద్వారా (www.tirumala.org, ttdevasthanams.ap.gov.in) ఆన్ లైన్ లో పొందవచ్చు.

సికింద్రాబాద్‌లో 47వ ఆల్ ఇండియా

# రైల్వే కబడ్డీ ఛాంపియన్‌షిప్ క్రీడలు

రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రాంగణంలో ప్రారంభం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రైల్వే స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డ్ (ఆర్.ఎస్.పి.బి) ఆధ్వర్యంలో దక్షిణ మధ్య రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ , 47వ ఆల్ ఇండియా రైల్వే కబడ్డీ (మహిళలు) ఛాంపియన్షిప్ 2025 అక్టోబర్ 7 నుండి 10 అక్టోబర్ వరకు నిర్వహిస్తోంది . ఈ కార్యక్రమాన్ని దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ శ్రీ సత్య ప్రకాష్ ఈరోజు అనగా అక్టోబర్ 07, 2025న సికింద్రాబాద్లోని రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్లో దక్షిణ మధ్య రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు %d% ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ శ్రీమతి అరోమా సింగ్ ఠాకూర్బీ దక్షిణ మధ్య రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఫైనాన్షియల్ అడ్వైజర్ మరియు చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్/స్టోర్స్ వర్క్షాప్ శ్రీ పి. కోటేశ్వరరావు , ఇతర సీనియర్ రైల్వే అధికారులు మరియు క్రీడా సిబ్బంది సమక్షంలో ప్రారంభించారు. ఈ సంవత్సరం, - సౌత్ ఈస్టర్న్ రైల్వే, ఈస్టర్న్ రైల్వే, వెస్టర్న్ రైల్వే, సెంట్రల్ రైల్వే, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ, నార్త్ ఈస్టర్న్ రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే మరియు ఆతిథ్య వహిస్తు న్న సౌత్ సెంట్రల్ రైల్వేలకు సంబంధించిన మొత్తం తొమ్మిది జట్లు ఈ పోటీలో పాల్గొంటున్నాయి. ఈ టోర్నమెంట్లో అంతర్జాతీయ మరియు జాతీయ స్థాయి ఆటగాళ్ళు పాల్గొంటారు. ఇది పోటీ యొక్క ఉన్నత ప్రమాణాలను మరియు క్రీడా నైపుణ్యాన్ని హామీ ఇస్తుంది. తొలి నాకౌట్ ప్రారంభ మ్యాచ్ దక్షిణ మధ్య రైల్వే మరియు నార్త్ ఈస్టర్న్ రైల్వే మధ్య జరిగింది. ఈ మ్యాచ్ లో దక్షిణ మధ్య రైల్వే 48 పాయింట్లు సాధించి విజేతగా నిలిచింది. నార్త్ ఈస్టర్న్ రైల్వే 25 పాయింట్లు సాధించింది.ఈ సందర్భంగా అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్ మాట్లాడుతూ, ఛాంపియన్షిప్లో పాల్గొనే జట్లకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించడానికి నిజమైన క్రీడా స్ఫూర్తి, నిబద్ధత మరియు కృషిని ప్రదర్శించాలని ఆయన పాల్గొనేవారిని ప్రోత్సహించారు.

నేటి నుంచి ఎంపీటీసీ, జడ్పీటీసీ

# ఎన్నికలకు నోటిఫికేషన్ ?




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో స్థానిక సమరం ఆరంభం కానుంది. తెలంగాణలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు గురువారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. రేపు ఉదయం 10.30 గంటల నుంచి అధికారులు నామినేషన్లు స్వీకరించనున్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో రేపటి ఎన్నికల నోటిఫికేషన్ను నిలుపుదల చేస్తూ స్టే ఇవ్వాలని పిటిషనర్ కోరారు. అయితే, పిటిషనర్ విజ్ఞప్తిని హైకోర్టు ధర్మాసనం పరిగణనలోకి తీసుకోలేదు. దీంతో రేపటి నుంచి ఎన్నికల ప్రక్రియ యథావిధిగా కొనసాగనుంది.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూలు ప్రకారం తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు.. ఆ తర్వాత సర్పంచి, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఐదు దశల్లో జరిగే ఎన్నికల ప్రక్రియ ఈనెల 9న ప్రారంభమై నవంబరు 11న ముగుస్తుంది. రెండు విడతల్లో జరిగే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు 9న (గురువారం).. మూడు విడతల్లో జరిగే సర్పంచి, వార్డు స్థానాల ఎన్నికలకు 17న నోటిఫికేషన్ విడుదల చేస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ప్రకటించిన విషయం తెలిసిందే.

**అక్కడ ఎన్నికల్లేవు**

వివిధ కారణాలతో న్యాయస్థానాలు స్టే విధించిన కారణంగా 14 ఎంపీటీసీ, 27 సర్పంచి, 246 వార్డు స్థానాలకు ఎన్నికలను నిలిపివేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఇందులో ములుగు జిల్లా మంగపేట మండలంలోని 14 ఎంపీటీసీ, 25 సర్పంచి, 230 వార్డులుండగా.. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని రెండు సర్పంచి, 16 వార్డు స్థానాలకూ ఎన్నికలు నిర్వహించడం లేదని పేర్కొంది.

**ముగ్గురు పిల్లలుంటే అనర్హులే..**

గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలుంటే అనర్హత వేటు నిబంధన ఈ ఎన్నికల్లోనూ అమలు కానుంది. దీన్ని సడలించేందుకు పంచాయతీరాజ్శాఖ ప్రతిపాదనలు సమర్పించినా.. జనాభా రేటుపై శాస్త్రీయ సమాచారం లేదనే కారణంతో ప్రభుత్వం తొలుత తిరస్కరించింది. ఆ తర్వాత ఇటీవల పునరాలోచన చేసినా... శాసనసభలో చట్టాన్ని సవరించాల్సి ఉన్నందున సమయాభావం కారణంగా జరపలేదు. దీంతో ముగ్గురు పిల్లలున్నవారు ఈ ఎన్నికల్లో పోటీకి అనర్హులని అధికారులు ప్రకటించారు.

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్**

మొదటి విడత ఎంపీటీసీ (2,963), జడ్పీటీసీ (292) ఎన్నికలు
నామినేషన్ల స్వీకరణ ప్రారంభం: అక్టోబరు 9
చివరి తేదీ: అక్టోబరు 11
పరిశీలన: అక్టోబరు 12
ఉపసంహరణ: అక్టోబరు 15

రెండో విడత ఎంపీటీసీ (2,786) జడ్పీటీసీ (273) ఎన్నికలు
**నామినేషన్ల స్వీకరణ ప్రారంభం: అక్టోబరు 13**
చివరి తేదీ: అక్టోబరు 15
పరిశీలన: అక్టోబరు 16
ఉపసంహరణ: అక్టోబరు 19

ఓటర్ల వివరాలిలా..
రాష్ట్రంలో మొత్తం ఓటర్లు: 1,67,03,168
పురుషులు: 81,65,894
మహిళలు: 85,36,770
ఇతరులు: 504

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో

# కలిసికట్టుగా పనిచేయండి

**బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు కేటీఆర్, హరీశ్రావు దిశానిర్దేశం**
**పాల్గొన్న మాగంటి సునీత**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయానికి కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి నేతలకు కేటీఆర్, హరీశ్రావు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, దాన్ని సమర్థంగా ఉపయోగించుకోవాలన్నారు. ఈమేరకు బుధవారం సమావేశం నిర్వహించారు. మాగంటి సునీత, దివంగత మాగంటి గోపీనాథ్ సోదరుడు వజ్రనాథ్ తదితర నేతలు హాజరయ్యారు."ఎన్నికల బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలి. ఎవరికి వారు తమకు అప్పగించిన డివిజన్లలో పూర్తిస్థాయిలో బాధ్యతలు నిర్వర్తించాలి. బాకీ కార్డుల ద్వారా విస్తృత ప్రచారం చేయాలి. ఉదయం, సాయంత్రం వేళల్లో పాదయాత్రలు నిర్వహించాలి. బూత్ కమిటీలు నిరంతరం ఓటర్లతో సంప్రదింపులు జరపాలి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలిస్తేనే రాష్ట్ర ప్రభుత్వానికి చెక్ పడుతుంది" అని పేర్కొన్నారు. ప్రచారం చివరి దశలో రోడ్ షోలు నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీ అధినేత కేసీఆర్ కూడా ప్రచారానికి రావాలని కొందరు నేతలు ప్రతిపాదించినట్లు సమాచారం.

మంత్రి కందుల దుర్గేష్ కృషితో...

# రూ.8.30 కోట్ల నిధులు మంజూరు

● త్వరలోనే దాదాపు 17 కి.మీ ల రహదారి మరమ్మత్తుల ప్రక్రియ ప్రారంభం ● ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్



ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : మంత్రి కందుల దుర్గేష్ నిరంతర సమన్వయం, కృషితో నిడదవోలు నియోజకవర్గంలోని పెరవలి, ఉండ్రాజవరం మండలాల్లోని రోడ్లకు మహర్దశ పట్టనుంది. మంత్రి కందుల దుర్గేష్ చొరవతో నిడదవోలు లో దాదాపు 17 కి. మీ పొడవైన రెండు రహదారుల మరమ్మత్తులకు రూ. 8.30 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. అందులో భాగంగా 8.65 కి. మీ ల పొడవైన కానూరు-గోపవరం రోడ్డు, ఖండవల్లి ప్రధాన రహదారి మరమ్మతులకు రూ. 4.15 కోట్లు,8.25 కి. మీ పొడవైన దువ్వ-తీతలి మునిపల్లి రహదారికి రూ. 4.15 కోట్లు విడుదల అయ్యాయి.మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక చొరవతో గత ప్రభుత్వంలో అడుగుకో గోతితో ఇబ్బంది పడిన వాహనదారుల కష్టాలకు ఇక కాలం చెల్లినట్లే. త్వరలోనే టెండర్లు పిలిచి వాహనదారులకు మార్గం సుగమం చేస్తామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసి చర్చించి నిడదవోలు నియోజకవర్గంలో ఇప్పటివరకు కేవలం ఎన్ఆర్ఈజీఎస్ నిధుల క్రిందే దాదాపు రూ. 15.5 కోట్లు ఖర్చు చేసి రోడ్లను వేశామన్నారు. లింకు రోడ్లను సీసీ రోడ్లుగా మార్చామన్నారు. ఇప్పటికే చాలా రోడ్లు ప్రారంభించామని, రాబోయే రోజుల్లో మరిన్ని రోడ్లు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. పట్టణంలో, ఇతరత్రా మండలాల్లో మరిన్ని లింకు రోడ్లు ఏర్పాటు చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

వివరాల్లోకి వెళ్తే రాష్ట్రంలోని పలుచోట్ల రోడ్ల స్థితి, ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాల ప్రభావం, ప్రయాణికుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని ఏపీలో 274 రహదారుల మరమ్మతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1000 కోట్ల నిధులు మంజూరు చేయగా అందులో నిడదవోలు నియోజకవర్గంలోని ప్రధాన రహదారులకు నిధులు మంజూరు చేయమని మంత్రి దుర్గేష్ ఇచ్చిన ప్రతిపాదనలకు ప్రభుత్వం అంగీకరించి దాదాపు 8.30 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే పాలనాపరమైన అనుమతులను మంజూరు చేస్తూ ఉత్తర్వుల జారీ చేయబడ్డాయని, రాష్ట్రవ్యాప్తంగా స్టేట్ హైవేస్ 108 పనులకు రూ. 400 కోట్లు, జిల్లా రోడ్లలో 166 పనులకు రూ. 600 కోట్లు మంజూరు అయినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాం

● చర్చించుకుని మన సమస్యలను మనమే పరిష్కరించుకుందాం ● ఏపీలో విద్యావ్యవస్థను నెం.1గా తీర్చిదిద్దాలనేదే లక్ష్యం
● అంతర్ జిల్లా బదిలీల ఉపాధ్యాయులు, భాషా పండితులతో సమావేశంలో మంత్రి నారా లోకేష్
● విద్యార్థులకు బాగా చదువు చెబితే అదే పెద్ద గిఫ్ట్ అన్న మంత్రి



ఉండవల్లి: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చర్చించుకుని మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో ఎమ్మెల్సీలు ఆలపాటి రాజేంద్రప్రసాద్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు అంతర్ జిల్లా బదిలీల ఉపాధ్యాయులు, భాషా పండితులతో మంత్రి సమావేశమయ్యారు. టీచర్ల అంతర్ జిల్లా బదిలీలను (మ్యూచువల్, స్పౌజ్) విజయవంతంగా నిర్వహించడంతో పాటు ఏళ్లుగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న భాషా పండితుల సమస్యను పరిష్కరించడం పట్ల మంత్రి నారా లోకేష్ ను ప్రత్యేకంగా కలిసి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. విద్యాశాఖలో మొదటి ఏడాది సంస్కరణలు పూర్తిచేశాం. వచ్చే నాలుగేళ్ల పాటు ఫలితాలపైనే దృష్టిసారిస్తాం. గత ప్రభుత్వం మాదిరిగా విద్యార్థులను డ్రాప్ బాక్స్ లో పెట్టి దొంగలెక్కలు చూపబోం. పారదర్శకంగా వ్యవహరిస్తాం. విద్యాశాఖను ఛాలెంజింగ్ గా తీసుకున్నాం. ఏపీలో విద్యావ్యవస్థను నెం.గా తీర్చిదిద్దాలనేదే లక్ష్యం. ఇందుకు ఉపాధ్యాయుల సహకారం కావాలి. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచించాలి. అభ్యసన ఫలితాల్లో విద్యార్థులు వెనుకబడి ఉన్నారు. దీనిని అధిగమించేందుకు కృషిచేస్తున్నాం. 150 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేశాం. ఉపాధ్యాయుల బదిలీలను పారదర్శకంగా నిర్వహించాం. విద్యావ్యవస్థలో మార్పునకు మీ అందరి సహకారం కావాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. లివిద్యార్థులకు బాగా చదువు చెబితే అదే పెద్ద గిఫ్ట్లి టీచర్ల అంతర్ జిల్లా బదిలీలను విజయవంతంగా నిర్వహించడంతో పాటు భాషా పండితులకు పదోన్నతులు కల్పించిన మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపేలా రాష్ట్రవ్యాప్తంగా 'థాంక్యూ లోకేష్' కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఉపాధ్యాయులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అందుకు మంత్రి స్పందిస్తూ.. అలాంటి కార్యక్రమాలేవీ వద్దని, విద్యార్థులకు చదువు బాగా చెబితే అదే పెద్ద గిఫ్ట్ అని వారితో చెప్పారు. లిబి.లక్ష్మీ ప్రసన్న, ఉపాధ్యాయురాలులి నేను ఏలూరు జిల్లాలో ఎస్జీటీ గా పనిచేస్తున్నాను. అయితే నా భర్త కడపలో పనిచేస్తున్నారు. ఎవరికి ఆరోగ్యం బాగాలేకపోయిన వందల కిలోమీటర్లు ప్రయాణం చేస్తూ.. గత ఐదేళ్లుగా మేం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. బదిలీ కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా సక్సెస్ కాలేకపోయాం. ఇక బదిలీ కాదు అనే స్థిర నిర్ణయానికి వచ్చాం. ఈ సమయంలో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిగారి కలిసి మా సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లాం. ధైర్యంగా ఉండాలని, విద్యాశాఖ మంత్రి గారు కచ్చితంగా అంతర్ జిల్లా బదిలీలు చేస్తారని చెప్పారు. అనుకున్నట్లుగానే అంతర్ జిల్లాల బదిలీలకు సంబంధించి నోటిఫికేషన్ ఇచ్చారు. అంతర్ జిల్లాల బదిలీలు అంటే చాలా ప్రాసెస్ ఉంటుంది. ఎన్నో ఏళ్లు పడుతుంది. ఎప్పటికో అవుతుందిలే అని భావించాం. నిర్దిష్ట సమయంలోనే నోటిఫికేషన్ రావడం, జీవో రావడం జరిగిపోయింది. మేం స్కూల్ లో కూడా జాయిన్ అయ్యాం. ఇవాళ చాలా సంతోషంగా ఉంది. మీకు కృతజ్ఞతలు



చెప్పుకోవడానికి వచ్చాం. ఈ ప్రభుత్వానికి ఎప్పటికీ రుణపడి ఉంటాం. లిపి.కొండయ్య, భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులులి భాషా పండితులకు పదోన్నతులు కల్పించి.. విజయదశమి రోజున మా జీవితాల్లో వెలుగులు నింపారు. మీకు కృతజ్ఞతలు. దశాబ్దాల కలను సాకారం చేశారు. ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాసరాజు, జనరల్ సెక్రటరీ బి.హైమారావు, ఫైనాన్షియల్ సెక్రటరీ జే.శ్రీనివాస్, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ అధ్యక్షులు సంపత్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం.రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి గొట్టిపాటి చొరవతో రూ.11.80 కోట్లతో అద్దంకి రోడ్ల ఆధునికీకరణ**
● అద్దంకి నియోజకవర్గ పరిధిలో రహదారులకు మహర్దశ
● మౌలిక వసతుల కల్పనతో మోడల్ నియోజకవర్గంగా అద్దంకి



అద్దంకి : ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్లి ప్రాతినిధ్యం వహిస్తున్న అద్దంకి నియోజకవర్గ పరిధిలో రహదారులకు మహర్దశ పట్టింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో గుంతలతో ప్రయాణాలు నరకప్రాయంగా మారిన నేపథ్యంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మంత్రి గొట్టిపాటి కోట్లాది రూపాయిలతో నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నారు. పరుచూరు - పెద జాగర్లమూడి - పురిమెట్ల (పీపీపీ) రాష్ట్ర రహదారితో పాటు సింగరకొండ పాలెం నుంచి పెద అంబడిపూడి వరకు, జె.పంగులూరు నుంచి నిడమానూరు వరకు ఉన్న మేజర్ డిస్ట్రిక్ రహదారులను రూ. 11.80 కోట్లతో ఆధునీకరిస్తున్నారు. మంత్రి గొట్టిపాటి చొరవతో దీనికి సంబంధించి ప్రభుత్వం బుధవారమే నిధులను విడుదల చేసింది. పీపీపీ రోడ్డుకు రూ. 8.80 కోట్లు, మిగిలిన రెండు మేజర్ డిస్ట్రిక్ రోడ్లకు రూ. 3 కోట్లు మంజూరు అయ్యాయి. మరోవైపు సీఎం చంద్రబాబు నాయుడు పీ4 పథకానికి అనుగుణంగా తన స్నేహితులు, విద్యార్థులు అందరికీ దాదాపు 10,000 సైకిళ్ల పంపిణీని లక్ష్యంగా పెట్టుకోవడమే కాకుండా ఇప్పటి వరకు సుమారు 4,000 పైగా సైకిళ్లను పంపిణీ చేశారు. మంత్రి గొట్టిపాటి చేస్తున్న అభివృద్ధి, సేవా కార్యక్రమాలతో మోడల నియోజకవర్గంగా మారుతున్న అద్దంకిని చూసి ప్రజలూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి సుభాష్

● అమరావతి నుంచి నేరుగా రాయవరం చేరుకున్న మంత్రి ● క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు
● బాణాసంచాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం కొమరిపాలెంలో బుధవారం బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ఘోర ప్రమాదంలో మరణించిన కుటుంబాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పరామర్శించారు. అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగే ఎస్ఐపిబి సమావేశానికి హాజరైన మంత్రి ఈ విచారకర సంఘటన విషయం తెలియగానే హుటాహుటిన బయలుదేరి రాయవరం చేరుకున్నారు. అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. తొలుత ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ తో చరవాణి ద్వారా మాట్లాడి జరిగిన సంఘటనపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ బాణాసంచా పేలుడు సంఘటనలో ఏడుగురు మరణించడం తనను తీవ్రంగా కలచివేసింది అన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందేలా చూడాలని కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. బాణాసంచా తయారీ కర్మాగారాలు కనీస ప్రమాణాలు పాటించాలన్నారు. భద్రత విషయంలో రాజీ పడకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ సంఘటనపై విచారణ జరిపించి అధికారుల నిర్లక్ష్యం ఉంటే తగు తీసుకుంటామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మంత్రినాయకులు సుభాష్ వెంట రామచంద్రపురం ఆర్డీవో అఖిల, డి.ఎస్.పి. రఘువీర్, అగ్నిమాపక సిబ్బంది, కూటమి పార్టీ ఉండవిల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు, విశాఖల్లో ఐటీ దాడులు

గుంటూరు: నగరంలోని కందిపప్పు కమీషన్ ఏజెంట్ వెంకటేశ్వరరావు నివాసంలో ఆదాయ పన్నుశాఖ అధికారుల తనిఖీలు రెండో రోజూ కొనసాగాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో కందిపప్పు సరఫరా కాంట్రాక్టు పొందిన వెంకటేశ్వరరావు.. ఆదాయపన్ను చెల్లించలేదు. 30 ఏళ్లుగా కమీషన్ వ్యాపారంతోపాటు రియల్ ఎస్టేట్, బంగారం వ్యాపారం చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు.ఇటీవల హైదరాబాద్లోని ఓ దుకాణంలో ఐటీ సోదాలు నిర్వహించగా..

గుంటూరు, విశాఖపట్నంలోని కమీషన్ ఏజెంట్లకు పెద్ద మొత్తాల్లో బంగారు బిస్కెట్లు అమ్మినట్లు తేలింది. దీంతో అప్రమత్తమైన అధికారులు విజయవాడలోని ఐటీ దర్యాప్తు విభాగం ఆధ్వర్యంలో 30 బృందాలుగా ఏర్పడి గుంటూరు, విజయవాడ, కర్నూలు, విశాఖపట్నం, వినుకొండ ప్రాంతాల్లోని దాల్ మిల్లు వ్యాపారుల ఇళ్లు, వ్యాపార ప్రాంతాల్లో సోదాలు చేస్తున్నారు.గుంటూరు దర్గారోడ్డులోని ఓ బహుళ అంతస్తుల సముదాయంలోని వెంకటేశ్వరరావు ఫ్లాట్లో బుధవారం సోదాలు కొనసాగించారు.

# బహుజన రాజకీయ యుద్ధ వీరుడు



## నేడు కాన్షీరాం 19వ వర్ధంతి

**అనేక సంవత్సరాలుగా మానవ హక్కులకు దూరంగా ఉంచబడిన పీడిత జనులను విముక్తి చేయడానికి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ తన జీవితం చివరి వరకు కృషి చేస్తే,ఆయన వారసత్వాన్ని అందిపుచ్చుకుని మరణించే వరకు అందుకోసం పోరాడిన గొప్ప యోధుడు కాన్షీరామ్. పీడిత జనులను పాలకులుగా చూడాలనుకున్న అంబేడ్కర్ కలలను నిజం చేసినవాడు కాన్షీరామ్. నేడు ఆతని 19వ వర్ధంతి సందర్భంగా జ్ఞాపకాలలో....**

భారతదేశ రాజకీయ వ్యవస్థలో పెను భూకంపాన్ని సృష్టించి సామాజిక రాజకీయ సాంస్కృతిక సమానత్వానికి పునాది వేసిన, ఎవరి జనాభా ఎంతో వారికి అంత రాజకీయ వాటా ఉండాలని విప్లవాత్మక నినాదంతో అగ్రవర్ణ భూస్వామ్య పాలకుల గుండెల్లో అలజడి సృష్టించిన సామాజిక సమానత్వ సిద్ధాంతకర్త మాన్యశ్రీ కాన్షీరాం. పంజాబ్ రాష్ట్రం లోని రోపార్ జిల్లా కవాస్పూర్ గ్రామంలో హరిసింగ్, బిషన్ సింగ్ కౌర్ దంపతులకి 1934 మార్చి 15 న కాన్షీరాం జన్మించాడు. ఇక కాన్షీరాం విద్యాభ్యాసానికి వస్తే 1956లో బీఎస్సీ డిగ్రీ పూర్తి చేసి, తదనంతరం డెహ్రాడూన్ లోని భారతీయ భూ వైజ్ఞానిక సర్వే విభాగంలో ప్రభుత్వ ఉద్యోగిగా పని చేస్తూ డిఫెన్స్ అండ్ రీసెర్చ్ డెవలప్మెంట్ పోటీ పరీక్షలు రాసి ఉత్తీర్ణుడై డిఫెన్స్ లేబరేటరీలో ఉద్యోగాన్ని సంపాదించాడు. 1958 లో పూనా పట్టణంలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిలిటరీ ఎక్స్ ప్లోసివ్స్ సంస్థలో పరిశోధనకారిగా కాన్షీరాం నియమించబడ్డాడు. కాన్షీరాం జీవితాన్ని మలుపు తిప్పిన సంఘటన రెండు ఒకటి తన సహ ఉద్యోగి ఐన గైని అంబేద్కర్ మరణ వార్త విని ఏడవడం, రెండవ సంఘటన 1963 సంవత్సరంలో కాన్షీరాం ఉద్యోగం చేస్తున్న సంస్థలో అంబేద్కర్, బుద్ధ జయంతి సెలవు దినాలను రద్దు చేయడం కాన్షీరాం గారికి అంబేద్కర్ సిద్ధాంతం పట్ల ఆకర్షణకు గురి చేశాయి. తన సహ ఉద్యోగి ఐన డి.కె. ఖపార్డే అంబేద్కర్ రాసిన కుల నిర్మూలన గ్రంధాన్ని కాన్షీరాంకి ఇవ్వడం అది చదివి అంబేద్కర్ ఉద్యమానికి ఎలాగైనా కొనసాగింపు ఇవ్వాలని నిబద్ధుడైన కాన్షీరాం తన జీవితంలో సొంత కుటుంబాన్ని, సొంత ఆస్తిని కలిగి ఉండొద్దని, వివాహం చేసుకోకూడదు అని బహుజన సమాజమే తన కుటుంబంగా నిర్ణయించుకుని 30 పేజీలతో కూడిన ఉత్తరాన్ని రాసి తల్లిదండ్రులకు పంపిస్తాడు. ఇక కాన్షీరాం ఉద్యమానికి సైకిలే ప్రధాన సాధనం సైకిల్ ముందు అంబేద్కర్ చిత్రపటం పెట్టుకుని,సైకిల్ వెనుక రొట్టెల పెన



తగిలించుకొని వివిధ ప్రాంతాలకు వెళ్తూ ప్రజల దగ్గర నుండి గోధుమపిండి అడుక్కొని దారి వెంట రొట్టెలు చేసుకుని అవి తిని ఉద్యోగస్తులునీ, విద్యావంతులని కలుస్తూ అంబేద్కర్ ఉద్యమాన్ని పరిచయం చేసేవాడు.అంబేద్కర్ పుట్టిన మహారాష్ట్రలో తాను పెట్టిన రిపబ్లిక్ పార్టీ ని అంబేద్కర్ అనుచరులు ముందుకు నడిపించలేక ఒక్క సీటు కోసం పొత్తు పెట్టుకుని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయడం చూసి ఆర్పీఐ పార్టీ నుండి బయటికి వచ్చి అంబేద్కర్ సామాజిక రాజకీయ సాంస్కృతిక ఉద్యమాన్ని ముందుకు కొనసాగించడానికి మహారాష్ట్ర నుండి ఉత్తరప్రదేశ్ కి వెళ్లి అంబేద్కర్ ఉద్యమానికి ప్రాణం పోశాడు. కాన్షీరాం ఆయన సహచరులు డీ.కే.ఖపర్డే తదితర ఉద్యోగులతో కలిసి 1978 డిసెంబర్ 6 న అంబేద్కర్ మహా పరినిర్యాణం చెందిన రోజున బ్యాక్వర్డ్ అండ్ మైనారిటీ కమ్యూనిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్(%దీూవీజజుఖీ%) అనే సంస్థను చాలా అట్టహాసంగా ప్రారంభించాడు. ఆ సమావేశంలో 20 వేలకు పైగా ఉద్యోగులు పాల్గొన్నారు. అంబేద్కర్ కృషి ద్వారా ఉద్యోగస్తులైన వారు పే బ్యాక్ టూ సొసైటీ లో భాగంగా తమ జాతుల కోసం మేధస్సు, మనీ బ్యాంక్, టాలెంట్ అందించాలని ఉద్యోగస్తులకు దిశ నిర్దేశం చేశాడు. అదేవిధంగా 1981 డిసెంబర్ 6 న బహుజన సమాజాన్ని రాజకీయ పోరాటం వైపు నడిపించడానికి దళిత్ సోషిత్ సమాజ్ సంఘర్ష్ సమితి(డిఎస్‌బి4) సంస్థను స్థాపించాడు.1932 సెప్టెంబర్ 24 న గాంధీ అంబేద్కర్ మధ్య పూనా లోని ఎర్రవాడ జైల్లో కుదిరిన ఒడంబడికె పూనా ఒప్పందం 1982 సెప్టెంబర్ 24 నాటికి ఆ ఒప్పందం కుదిరి 50 సంవత్సరాలు నిండుతాయి, పూనా ఒప్పందంలో ప్రయోజనాలు పొందిన అగ్రకులాల వారు దీన్ని స్వర్ణోత్సవ సంవత్సరంగా జరుపుకుంటున్నారు. కానీ ఈ ఒప్పందం మూలంగా బాధితులైన వారి మాటేమిటి వారు ఏలాంటి ఉత్సవం జరుపుకోలేరు మరేం చేయాలి, బలహీనులు తల ఉంచుకొని జీవించాలి లేదా లేచి నిలబడి ఈ ఒప్పందాన్ని వ్యతిరేకంగా ఉద్యమించాలని కాన్షీరాం నిర్ణయించుకొని మార్చి.15.1983 న సైకిల్ మార్చు వంద మందితో ప్రారంభమై 40 రోజులలో 3000 కిలోమీటర్లతో ఏడు రాష్ట్రాల్లోని 5 3 ముఖ్య పట్టణాలు ప్రధాన సెంటర్లో ప్రచారం చేసి అగ్రకుల రాజకీయ పార్టీలు ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీలను సామాజికంగా రాజకీయంగా ఏ విధంగా దోపిడీ చేస్తున్నారో వివరించారు. లిమిటెడ్ పొలిటికల్ యాక్షన్ రాజకీయ ఉద్యమంలో భాగంగా డీఎస్‌బి4 ద్వారా హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో 66 మంది ఎమ్మెల్యే అభ్యర్థులని నిలబెట్టి 57,588 ఓట్లతో ఒకటి 1.20 శాతం ఓట్లు సాధించాడు. దాదాపు 15 ఏళ్ల పాటు బామ్ సేఫ్ మరియు డిఎస్‌బి4 ద్వారా సామాజిక రాజకీయ పోరాటం చేసిన కాన్షీరాం ఇక బహుజన సమాజానికి సొంత పార్టీ ఉండాలనే అవసరతని గుర్తించి అంబేద్కర్ జన్మదినం సందర్భంగా ఏప్రిల్ .14.1984 న బహుజన సమాజ్ పార్టీ ని పెట్టడం జరిగింది. ఓటు హమారా రాజ్ తుమారా నహి చలేగా నహి చలేగా అంటూ అగ్రకుల రాజకీయ నాయకులని భయభ్రాంతులకు గురిచేశాడు. బాబా సాహెబ్ అంబేద్కర్ అసంపూర్తిగా అగిపోయిన నీ మిషనరీ వర్క్ ని కాన్షీరాం ఐన నేను పూర్తి చేస్తానని బహుజన సమాజంలో విప్లవాత్మక చైతన్యాన్ని రగిలించాడు. దేశ్ కి నేత కైసా హెూ కాన్షీరాం జైసాహెూ బి దేశ నేత ఎట్లా ఉండాలి అంటే కాన్షీరాం ల ఉండాలని బహుజనుల ద్వారా మెప్పు పొందాడు. ఏ భూమి అయితే ప్రభుత్వానిదో ఆ భూమి మనదే అంటూ ఆయన సమాజాన్ని చైతన్యపరిచాడు, కులాన్ని నిర్మూలిద్దాం బహుజన సమాజాన్ని నిర్మిద్దాం, ఎవరి జనాభా ఎంతో వారి భాగస్వామ్యం కూడా అంతే ఉండాలి. బ్రాహ్మణులు వైశ్యులు ఠాకూర్లు మినహా తక్కిన వారంతా డిఎస్‌బి4 అని విప్లవాత్మక స్టేట్మెంట్లతో నినదించాడు. నిధులు ఇచ్చిన వారే విధులు కూడా చెప్తారని బహుజన సమాజాన్ని ఒక నోటు ఇస్తూ ఓటు వేయమని అభ్యర్థించాడు. విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్ లేకపోవడం మూలంగా 50% పైగా ఉన్న బీసీ లకు న్యాయం జరుగుతలేదాని భావించి మండల్ కమిషన్ అమలు అయ్యేలా ఢిల్లీలో 46 రోజుల పాటు మహాధర్నా చేసి నేడు 27% బీసీ లు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పొందేలా మహత్తరమైన పోరాటం కాన్షీరాం నిర్వహించాడు.



అంబేద్కర్ ఉద్యమం తో రాజకీయంగా విజయం సాధించిన కాన్షీరాం 2001 శతాబ్దన్ని అంబేద్కర్ శకంగా ఆవిష్కరించాలంటూ 1996లో భారతదేశ పార్లమెంటులో ప్రకటించాడు. ఐదు రూపాయలు పైసలు లేనటువంటి స్థాయి నుండి హెలికాప్టర్ ఎక్కే స్థాయి వరకు బహుజన సమాజన్ని నిర్మించుకున్న కాన్షీరాం బ్రెయిన్ స్ట్రోక్ మరియు హార్ట్ ఎటాక్ అనారోగ్య కారణంతో 2006.అక్టోబర్.9 న మహాపరి నిర్యాణం చెంది, అవిశ్రాంత యోధుడుగా కోట్లాది మంది బహుజనుల గుండెల్లో అమరుడుగా నిల్చిపోయాడు. కుల రహిత సమాజాన్ని సృష్టించడానికి మీరు పాలకులు కావాలని బహుజన సమాజానికి దిశా నిర్దేశం చేసేవాడు కాన్షీరాం. నీ సమాజపు అవసరాలు అర్థం చేసుకో బాబా సాహెబ్ అంబేద్కర్ కలను సహకారం చేయాలని ఉద్యోగస్తులకి, కార్యకర్తలకి హితబోధ చేసేవాడు కాన్షీరాం.అడుక్కోవడం మానండి సొంత ఓట్లతో అధికారం సాధించాలని చెప్పేవాడు.మహాత్మా జ్యోతిరావు పూలే పోరాటాన్ని విజయవంతం చేయడమే మన లక్ష్యమని, 500 సంవత్సరాల చరిత్రను అధ్యయనం చేస్తే చాలు భావినూతన చరిత్రను నిర్మించవచ్చని, రాజకీయేతర పునాదులు బలపడితేనే రాజ్యాధికారం సాధించగలమని, పూలే, సాహు మహారాజ్, అంబేద్కర్ సిద్ధాంతం ద్వారానే బహుజనులకు రాజ్యాధికారం వస్తుందని, సామాజిక ప్రజాస్వామ్యాన్ని స్థాపించడమే నా జీవిత లక్ష్యమని, సామాజిక సమీకరణతోనే రాజ్యాధికారం సిద్ధిస్తుందని, 3% లేని బ్రాహ్మణులు కులాన్ని ఉపాయోగించుకొని రాజ్యాధికారంలో ఉంటూ ఎలా లాభ పడుతున్నారో అదే కులాన్ని ఉపయోగించుకొని మెజార్టీగా ఉన్న బహుజనులు రాజ్యాధికారాన్ని చేజికించుకొని కుల రహిత సమాజాన్ని ఏర్పాటు చేయవచ్చునని, అంతిమంగా ఈ దేశ మూలవాసులు ఐన బహుజనులు ఈ దేశాన్ని పాలించలాని చెప్తూ కాన్షీరాం నిరూపణ చేశాడు.

నాడు మహారాష్ట్రలో అంబేద్కర్ అనుచరుల అసమర్థత వల్ల కాంగ్రెస్ పార్టీలో విలీనమైన ఆర్పిఐ పార్టీ విఫలం చూసి అంబేద్కర్ చేసిన సామాజిక రాజకీయ ఉద్యమానికి ప్రాణం పోయాలనే ఉద్దేశంతో ఎందరో అసమర్థుల ద్వారా అవహేళనలకి గురి అవుతూ ఆర్పిఐ నుండి బయటికి వచ్చి ఉత్తరప్రదేశ్ కేంద్రంగా బహుజన సమాజాన్ని నిర్మించి అంబేద్కర్ ఉద్యమాన్ని కాన్షీరాం పునర్జీవింప చేశాడు.దశాబ్దా కాలం పైబడి ఉత్తర భారతంలో మరియు తెలుగు రాష్ట్రాల్లో విఫలమవుతున్న బీఎస్పీ వైఫల్యం చూసి కాన్షీరాం ఉద్యమానికి ప్రాణం పోయాలనే ఉద్దేశంతో ఎందరో అసమర్థ నాయకుల నుండే వచ్చే అవహేళనలని లెక్క చేయకుండా అన్నింటినీ ఎదుర్కొంటు, 2006 లో కాన్షీరాం మరణాంతరం బీఎస్పీ నుండి బయటకు వచ్చిన విశారదన్ మహారాజ్ అంబేద్కర్ కాన్షీరాం లు చెప్పినట్టు రాజకీయేతర పునాదులు లేకుండా రాజకీయంగా విజయం సాధించలేమని కాన్షీరాం ఉద్యమానికి ఎలాగైనా కొనసాగింపు ఇవ్వాలనే దృఢమైన సంకల్పం పెట్టుకొని ఎక్కడ కూడా సైద్ధాంతికపరంగా రాజీ పడకుండా కాన్షీరాం ఆలోచనాలే శ్వాసగా జీవిస్తూ, 14 ఏళ్ళ పాటు 90% ఉన్న బీసీ ఎస్డీ ఎస్టీ మరియు అగ్రకుల ప్రజాస్వామ్య వాదుల కేంద్రంగా బలమైన సామాజిక సాంస్కృతిక రాజకీయేతర ఉద్యమాన్ని నడిపి ధర్మ సమాజ్ పార్టీ ని డా. విశారదన్ మహారాజ్ స్థాపించారు.కాన్షీరాం మరణించినప్పటి నుండి ఆయన మిషనరీ వర్క్ ని ముందుకు తీసుకెళ్లడానికి డా.విశారదన్ మహారాజ్ సైద్ధాంతిక భావజాల నిబద్ధత ఉన్న వేలాది నాయకులని, కార్యకర్తలని నిర్మించుకున్నాడు. విశారదన్ మహారాజ్ కాన్షీరాం పని విధానంతో ఎక్కడ కూడా రాజీ పడకుండా నిబద్ధతతో 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని అనేక మంది దళిత బహుజన నాయకులు మేధావులు విశారదన్ మహారాజ్ ని తెలంగాణ కాన్షీరాం అని, మరికొందరు సౌత్ ఇండియా కాన్షీరాం అంటున్నారు మరికొంత మంది మేధావులు భవిష్యత్తులో కాన్షీరాం ఆలోచనలకు నిజమైన వారసుడు విశారదన్ మహారాజ్ అవుతారని జోస్యం చెప్తున్నారు.నేడు తెలంగాణ రాష్ట్రంలో అణగారిన వర్గాలు అగ్రకుల పార్టీలను రాజ్యాధికారంలో జనాభా దామాషా ప్రకారం వాటా అడిగే చైతన్యనికి వచ్చారంటే అందుకు ప్రధానంగా గత దశాబ్ద కాలంగా విశారదన్ మహారాజ్ చేసిన సామాజిక రాజకీయ సాంస్కృతిక చైతన్యమేనని అనేక మంది దళిత బహుజన మేధావులు, నాయకులు చెప్తున్నారు. తెలంగాణలో ఉన్న 90% బీసీ ఎస్సి ఎస్టీ ల రాజ్యాధికారం కోసం, సామాజిక న్యాయం కోసం తాజాగా డా. విశారదన్ మహారాజ్ నేతృత్వంలో మార్చ్.31.2025 న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మేధావులు, విద్యావంతుల సమక్షంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఏర్పాటు చేసి, ఏప్రిల్.14 న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంగా ప్రారంభించబడి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు సంవత్సరాల, మూడు నెలల పాటు ఒక లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర చేస్తుండటం గమనార్హం. ఇది కాన్షీరాం ఆశయ సాధన పట్ల డా. విశారదన్ మహారాజ్ కి ఉన్న నిబద్ధతకి నిదర్శనంగా మేధావులు, విద్యావంతులు, సామాన్యులు సైతం గ్రహించాల్సిన చారిత్రక సత్యం.

**– పుల్లెంల గణేష్ , 9553041549**

### మాయావతి నాయకత్వంలో



ఇకపోతే కాన్షీరాం మరణ తదనంతరం మాయావతి నాయకత్వంలో దశాబ్ద కాలంగా బిఎస్పి కి ఓట్లు, సీట్లు తగ్గడం బహుజనులకి బాధాకర అంశం. ఐతే దక్షిణ భారతంలో తెలంగాణ నుండి కాన్షీ రాం వెంట పదియెడేల్లా వయస్సు నుండే సామాజిక రాజకీయ ప్రయాణం చేసి వారి పైనే పీహెచ్డీ చేసిన డా. విశారదన్ మహారాజ్ బలహీన పడుతున్న కాన్షీరాం ఉద్యమాన్ని పునర్జీవింప చేయడానికి కాన్షీరాం మరణించిన రోజు ఐన అక్టోబర్.9 న సామాజిక రాజకీయ సాంస్కృతిక పరివర్తన మరియు భారత రాజ్యాంగ రక్షణ కోసం 2009 లో దళిత్ శక్తి ప్రోగ్రాం అనే సంఘాన్ని స్థాపించి, కాన్షీరాం వలె 14 సంవత్సరాల పాటు బలమైన సామాజిక రాజకీయ సాంస్కృ తిక ఉద్యమాలతో తెలంగాణ కేంద్రంగా ఉన్న 90% బీసీ ఎస్సీ ఎస్టీ ల నామరూప గుణాల్లో మార్పు తీసుకొస్తూ బలమైన సైద్ధాంతిక నిర్మాణంతో, అమ్ముడుపోని మేధో తనంతో కూడిన క్యాడర్ ని తయా రుచేసుకొని మరణం అంచులో ఉన్న కాన్షీరాం ఉద్యమానికి ప్రాణం పోశాడు. అందులో భాగంగానే 2012 లో యావత్ తెలంగాణ వ్యాప్తంగా 2,500 కిలోమీటర్ల సైకిల్ యాత్రలు, అక్టోబర్ 14బి 2017 నుండి ఏప్రిల్ 14బి2018 వరకు 5,000 కిలోమీటర్ల మహా కాలి నడక, మార్చి15బి2022 నుండి ఏప్రిల్ 30బి2023 వరకు 10,000 కిలోమీటర్లు స్వరాజ్య పాదయాత్ర చేసి తెలంగాణ రాష్ట్రంలో 90% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల్లో విప్లవాత్మకమైన సామా జిక రాజకీయ సాంస్కృతిక చైతన్యాన్ని రగిలించాడు. 2023 లో 15 న మహనీయుల పరంపరాన్ని కొనసాగించడంలో భాగంగా కాన్షీ రాం జయంతి సందర్భంగా ముఖ్య కార్యకర్తల మధ్య పార్టీని పెట్టిన ప్పటికీ హైదరాబాదులోని ఎల్బీనగర్ క్రీడామైదానంలో వారు చేసిన పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభ సంద ర్భంగా లక్షలాదిమందితో సభ నిర్వహించి సామ్రాట్ అశోకుడి ధర్మ పాలనే ఆదర్శంగా తీసుకొని కుల మత వర్గ రహిత జంబూద్వీప సమాజమే ఎజెండాగా బహిరంగ సమావేశంలో “ధర్మ సమాజ్ పార్టీ’ ’ని ఆవిష్కరణ చేశారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సైద్ధాం తిక నిబద్ధత కలిగిన నిరుపేద బిడ్డలైన 101 మంది ఎమ్మెల్యే అభ్యర్థు లని ఎన్నికల బరిలో నిలిపి ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా మీడియాలో ఎక్కడ ప్రచారం కాకున్న, ఎన్నికల ప్రచార ఖర్చుల నిమిత్తుం బడుగు బలహీన వర్గాల నుండే ఆర్థిక నిధులని సేకరించి 50,000 పైగా ఓట్లు రాబట్టి ఒక శాతం పైగా ఓట్లని సాధించి కాన్షీ రాం రాజకీయేతర ఉద్యమంతో మొదట సాధించిన ఓట్లు విశారదన్ మహారాజ్ సాధించారు.అంతేకాకుండా 2024 పార్లమెంటు ఎన్నికల్లో 15 మంది ఎంపీ అభ్యర్థులను నిలిపి దాదాపు 60,000 ఓట్లని ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థులు సాధించడం గమనర్హం.





# ‘రోహిత్ భాయ్ వల్లే సక్సెస్ ఫార్ములా

**రోహిత్ భాయ్ థాంక్యూ’ అంటూ మాజీ కెప్టెన్ పై శాంసన్ ప్రశంసలు**
**వరల్డ్ కప్ విజయంపై శాంసన్- ఆ క్రెడిట్ అప్పటి కెప్టెన్ దేనట!**
**‘సక్సెస్ ఫార్ములా తెలుసుకోవడానికి 16ఏళ్లు పట్టిందని వ్యాఖ్య**




వెస్టిండీస్, బార్బడోస్ వేదికగా 2024 టీ20 వరల్డ్కప్ ఫైనల్లో సౌతాఫ్రికాపై భారత చిరస్మరణీయ విజయం సాధించి ఛాంపియన్గా నిలిచిన ఆ సందర్భాన్ని టీమ్ఇండియా ప్రతీ అభిమాని గుర్తుపెట్టుకుంటాడు. ఆ టోర్నీలో రోహిత్ శర్మ సారథ్యంలో టీమ్ఇండియా ఒక్క ఓటమి లేకుండా ఛాంపియన్గా నిలిచింది. ఈ క్రమంలో శాంసన్ అప్పటి కెప్టెన్ రోహిత్పై ప్రశంసలు కురిపించాడు. అతడు జట్టును నడిపించిన విధానం అద్భుతంగా ఉందని కొనియాయాడు. అతడి గేమ్ అప్రోచింగ్, ప్లేయర్లపై ఉంచుకున్న నమ్మకమే జట్టును ఏకం చేశాయని అన్నాడు.

“సక్సెస్ ఫార్ములా తెలుసుకోవడానికి 16 ఏళ్లు పట్టింది. ఈ క్రెడిట్ రోహిత్ భాయ్దే. థాంక్స్ రోహిత్ భాయ్” అని వరల్డ్కప్ విజయాన్ని ఉద్దేశించి హిట్మ్యాన్పై శాంసన్ ప్రశంసలు కురిపించాడు. దీంతో అక్కడున్న వాళ్ల చప్పట్లతో ఆడిటోరియం మార్మోగిపోయింది. 2007లో టీ20 వరల్డ్కప్ విజేతగా నిలిచిన టీమ్ఇండియా ఆ తర్వాత పలుమార్లు సెమీ ఫైనల్, ఫైనల్ వరకు వచ్చినా టైటిల్ నెగ్గలేకపోయింది. గతేడాది రోహిత్ కెప్టెన్సీలో సమష్టిగా రాణించిన జట్టు విశ్వవిజేతగా నిలిచింది.

**10ఏళ్లైనా ఆడింది 40 మ్యాచ్లే! :** టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించడం జీవితంలో వచ్చిన గొప్ప అవకాశం అని శాంసన్ అన్నాడు. భారత్ జెర్సీ ధరించిన ప్రతిసారీ గర్వంగా ఫీల్ అవుతానని చెప్పాడు. అలాగే అంతర్జాతీయ క్రికెట్లో అరంగేట్రం చేసి పదేళ్లు అవుతున్నా, 40 మ్యాచ్లోనే ఆడానంటూ సరదాగా మాట్లాడాడు. “ఇంటర్నేషనల్ క్రికెట్లో రీసెంట్గా 10ఏళ్లు పూర్తి చేసుకున్నా. కానీ 40 మ్యాచ్లోనే ఆడాను కావొచ్చు. అయితే ఈ నెంబర్లు ముఖ్యం కాదు. కానీ సవాళ్లను అధిగమించి ఇప్పుడు ఈ స్థాయికి వచ్చినందుకు గర్వపడుతున్నా” అని శాంసన్ పేర్కొన్నాడు.

**జట్టు కోసం దేనికైనా రెడీ:** అయితే సాధారణంగా శాంసన్ ఓపెనింగ్ బ్యాటర్. లేదంటే టాపార్డర్లోనే వస్తాడు. కానీ రీసెంట్గా ముగిసిన ఆసియా కప్ టోర్నమెంట్ ఓ మ్యాచ్లో శాంసన్ 8వ స్థానంలో బ్యాటింగ్కు వచ్చాడు. దీనిపై అడగ్గా, ‘ఒకసారి టీమ్ఇండియా జెర్సీ వేసుకున్నామంటే, మనం దేనికి కూడా నో అని చెప్పకూడదు. ఆ జెర్సీ ధరించే అవకాశం కోసం నేను ఎంతో కష్టపడ్డాను. నా దేశం కోసం ఆడడం నాకు గర్వకారణం. అందుకే నేను 9వ స్థానంలో బ్యాటింగ్ చేయాల్సి వచ్చినా, లెఫ్ట్ ఆర్మ్ స్పిన్ బౌలింగ్ చేయమని అడిగిన సంతోషంగా చేసేస్తా’ అని శాంసన్ చెప్పాడు. శాంసన్ 2015లో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. కానీ ఇప్పటిదాకా టీ20ల్లో శాంసన్ ఆడింది 49 మ్యాచులు మాత్రమే. జట్టులోకి వస్తాడనుకున్న ప్రతిసారీ పోటీ తీవ్రంగా ఉండడంతో సెలక్టర్లు ఎంపిక చేసేవారు కాదు. ఒక్కోసారి తీరా ఎంపికైయ్యాక పేలవ ప్రదర్శనతో మళ్లీ జట్టుకు దూరం అయ్యేవాడు. ఇలా ఇప్పటిదాకా 42 ఇన్నింగ్స్లో 993 పరుగులు చేశాడు. ఇందులో 3 సెంచరీలు, 3 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# ఆస్ట్రేలియాను వదిలేయండి...

## చెరో రూ.58 కోట్లు ఇస్తాం.. ఐపీఎల్ ఫ్రాంచైజీ బంపరాఫర్!

ప్రపంచవ్యాప్తంగా జరిగే ఫ్రాంచైజీ టీ20 లీగ్లలో మాత్రమే ఆడటం కోసం ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్, స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్కు ఒక ఐపీఎల్ ఫ్రాంచైజీ రూ. 58 కోట్ల చొప్పున సుమారు 10 మిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్ల భారీ ఆఫర్ను ఇచ్చినట్లుగా సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే అందుకు ఓ షరతు పెట్టినట్లుగా తెలుస్తోంది. ఆస్ట్రేలియా జాతీయ జట్టు తరపున ఆడటం మానేయాలి.

**ఇద్దరూ తిరస్కరించారు.:** ఆ ఐపీఎల్ ఫ్రాంచైజీకి చెందిన ప్రపంచవ్యాప్త టీ20 లీగ్లలో (దక్షిణాఫ్రికాలోని %వాూ%20, యు.ఏ.ఈ.లోని %×ూ%20 వంటివి) పూర్తి సమయం అందుబాటులో ఉండాలి. ఈ ఆఫర్ వారి ప్రస్తుత ఆస్ట్రేలియా కాంట్రాక్ట్, ఐపీఎల్ జీతం కంటే చాలా రెట్లు ఎక్కువ. అయితే ఈ ఆఫర్ను పాట్ కమిన్స్, ట్రావిస్ హెడ్ ఇద్దరూ తిరస్కరించారు. ఆస్ట్రేలియా జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించాలనే తమ నిబద్ధత, దేశం కోసం ఆడాలనే ఆసక్తి కారణంగా వారు ఈ భారీ మొత్తాన్ని వదులుకున్నారు.కాగా ఈ ఇద్దరు ఆటగాళ్లు ప్రస్తుతం ఐపీఎల్లో సన్రైజర్స్ హైదరాబాద్ (%ూ=ఎ%) జట్టు తరపున ఆడుతున్నారు. కమిన్స్ %ూ=ఎ% కెప్టెన్గా ఉండగా, హెడ్ ఓపెనర్గా రాణిస్తున్నాడు. పాట్ కమిన్స్ ను ఏడాదికి రూ.18 కోట్లకు రిటైన్ చేసుకుంది. ఇక అతనికి ఏడాదికి ఆస్ట్రేలియా తరుపున కాంట్రాక్ట్ రూపంలో రూ. 8.74 కోట్లు వస్తాయి. ఈ రెండు కలుపుకుంటే అతడికి రూ. 17.50 కోట్ల వరకూ వస్తాయి. అతని మొత్తం వార్షిక ఆదాయం సుమారు రూ. 35-40 కోట్ల వరకు ఉంటుంది.

ఇక ట్రావిస్ హెడ్ విషయానికి వస్తే ఎస్ఆర్హెచ్ అతడిని రూ. 14 కోట్లకు రిటైన్ చేసుకుంది. సెంట్రల్ కాంట్రాక్ట్ కారణంగా క్రికెట్ ఆస్ట్రేలియా నుంచి రూ. 8.70 కోట్లు వస్తాయి. మొత్తం వార్షిక ఆదాయం సుమారు రూ. 25-30 కోట్ల వరకు ఉంటుంది. ఈ ఈ భారీ ఆఫర్లు ఫ్రాంచైజీ క్రికెట్ ప్రభావం అంతర్జాతీయ క్రికెట్పై పెరుగుతున్న తీరుకు అద్దం పడుతోంది, అయితే కమిన్స్, హెడ్ వంటి ఆటగాళ్లు దేశం కోసం ఆడటానికే ఎక్కువ విలువ ఇస్తున్నారు.




# ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్..

# రోహిత్ శర్మ సీక్రెట్ నెట్ ప్రాక్టీస్!



పరిమిత ఓవర్ల సిరీస్ల కోసం త్వరలో టీమ్ఇండియా ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. అక్టోబర్ 19 నుంచి మూడు వన్డేల సిరీస్.. 29 నుంచి ఐదు టీ20ల సిరీస్ ప్రారంభంకానున్నాయి. స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఆసీస్తో వన్డే సిరీస్కు ఎంపికయ్యాడు. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత భారత్ తరఫున రోహిత్ ఆడనున్న సిరీస్ ఇదే. శుభ్మన్ గిల్కు వన్డే పగ్గాలు అప్పగించడంతో రోహిత్ ఆటగాడిగా మాత్రమే బరిలోకి దిగబోతున్నాడు. సారథ్య బాధ్యతలు లేకపోవడంతో రోహిత్ స్వేచ్ఛగా చెలరేగి ఆడాలని అభిమానులు ఆశిస్తున్నారు. ఈ క్రమంలో హిట్మ్యాన్ నవీ ముంబయిలో సీక్రెట్గా నెట్ ప్రాక్టీస్ సెషన్లో పాల్గొంటున్నట్లు తెలుస్తోంది. ఘన్సోలిలోని రిలయన్స్ కార్పొరేట్ పార్క్లో సాధన చేస్తున్నట్లు సమాచారం.

**ఇక మారవా పృథ్వీ.. ఇంకెన్ని తప్పులు చేస్తావ్? :** రోహిత్ మంగళవారం ఉదయం మూడు గంటలపాటు ప్రాక్టీస్ చేసి సాయంత్రం సియట్ క్రికెట్ రేటింగ్ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రైవేట్ ట్రైనింగ్ సెషన్ను రోహిత్ సొంతంగా ఏర్పాటు చేసుకున్నాడట. ముంబయి ఇండియన్స్ ఫిజియో అమిత్ దుబే పర్యవేక్షణలో జరిగిన ప్రాక్టీస్ సెషన్లో 8-10 మంది నెట్ బౌలర్లు రోహిత్కు బౌలింగ్ చేశారని సమాచారం. ఆస్ట్రేలియా పిచ్లను దృష్టిలో ఉంచుకుని ఎక్కువగా బౌన్సర్లను ఎదుర్కొన్నాడట.

**ఆస్ట్రేలియాతో ఆడటం ఎంతో ఇష్టం :** సియట్ క్రికెట్ రేటింగ్ అవార్డుల కార్యక్రమంలో రోహిత్ శర్మ మాట్లాడుతూ.. ఆస్ట్రేలియాతో ఆడటం తనకు ఎంతో ఇష్టమని పేర్కొన్నాడు. ‘ఆస్ట్రేలియా మాతో ఆడిన ప్రతిసారీ భిన్నమైన సవాలును విసురుతుంది. మేం చాలాసార్లు అక్కడ మ్యాచ్లు

## ఇంకెన్ని తప్పులు చేస్తావ్? పృథ్వీ..

“నువ్వు ఇంతకుమించి దిగజారవు అనుకున్న ప్రతిసారీ యు ప్రూవ్ మి రాంగ్”... ఇదీ తెలుగు సినిమాలోని ఓ డైలాగ్. ఇప్పుడు ఈ డైలాగ్ ఎందుకు అంటారా? భారత యువ క్రికెటర్ ‘వివాదాస్పద’ ప్రవర్తనకు సరిగ్గా అతికే మాటలు ఇవి. అతడి తీరును చూసి ‘ఇంకెప్పుడు’ మారతావు అంటూ బయట నుంచి విమర్శలు రావడం మొదలయ్యాయి. ఆ ప్లేయర్ ఇంకెవరో కాదు పృథ్వీషా.. క్రికెట్ వర్గాల్లో ఇప్పుడు అతడొక హాట్ టాపిక్.

మొన్నటివరకూ సరైన ప్రదర్శన ఇవ్వకుండా విమర్శలకు గురైన పృథ్వీ.. ఆటపరంగా దారిలో పడ్డాడని సంబరపడేలోగా తన ‘తీరు’తో ఇక్కట్లు కొనితెచ్చుకున్నాడు. ఒకప్పుడు కలసికట్టుగా ఆడిన మాజీ సహచరుడి పైనే ‘బ్యాట్’ ఎత్తేవరకూ వెళ్లాడు. కాలర్ పట్టుకొని వివాదాస్పదరీతిలో ప్రవర్తించాడు. ముంబయి - మహారాష్ట్రల మధ్య జరుగుతున్న మూడు రోజుల మ్యాచ్లో పృథ్వీషా బరిలోకి దిగాడు. మహారాష్ట్ర తరఫున ఆడిన అతడు భారీ శతకం (181) కూడా సాధించాడు. ఇంకాస్తలో డబుల్ సెంచరీ చేయడం ఖాయమని భావించాడు. అయితే, ముంబయి బ్యాటర్ ముషీర్ ఖాన్ వేసిన లెగ్ సైడ్ బంతిని భారీషాట్కు యత్నించిన పృథ్వీ లాంగ్లో దొరికిపోయాడు. బౌలర్ ముషీర్ ఖాన్ ‘థాంక్యూ’ అనే మాట అనడంతోనే వివాదం మొదలైందని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. దానికి సీరియస్గా రియాక్ట్ అయిన పృథ్వీ తన బ్యాట్ను ముషీర్ వైపు తిప్పాడు. కొద్దిలో ముషీర్ను తాకేదే కానీ, అప్పటికే అతడు తప్పించుకున్నాడు. అయినాసరే వదలని పృథ్వీ మరింత దూకుడుగా ముషీర్ వైపు వెళ్లి కాలర్ పట్టుకోవడం, ఆ తర్వాత దుర్భాషలాడటం నెట్టింట వైరల్గా మారింది. ఈ ఘటనతో అతడు కష్టపడి చేసిన 181 పరుగుల ఇన్నింగ్స్ కనుమరుగైంది. ఇదే మొదటిది అనుకుంటే పొరపాటే. పృథ్వీ షా కెరీర్లో ఇలాంటివి చాలా వివాదాలూ ఉండటం గమనార్హం.

**సప్నా గిల్ ఉదంతం..** రెండేళ్ల కిందట పృథ్వీ షా ఓ రెస్టారంట్కు వెళ్లినప్పుడు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ సప్నా గిల్తో వివాదమైంది. సెల్ఫీలు అడుగుతూనే ఉండటంతో ఆమె నుంచి తప్పించుకొనే క్రమంలో కాస్త హార్ష్గా ప్రవర్తించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. దీంతో ఒకరిపై మరొకరు పోలీసులకు ఫిర్యాదులు చేసే వరకూ వెళ్లింది. ఆ తర్వాత సోషల్ మీడియాలోనూ ఇరువురి మధ్య వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి.

**డోపింగ్లో విఫలమై.. సస్పెన్షన్ :** 2019లో పృథ్వీషాపై బీసీసీఐ ఎనిమిది నెలల నిషేధం విధించింది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ సందర్భంగా డోపింగ్ టెస్టులో విఫలమయ్యాడు. నిషేధించిన మందులను వాడినట్లు అప్పట్లో తేలింది. దీంతో అతడిపై బీసీసీఐ బ్యాన్ విధించింది. గతేడాది పృథ్వీ షా ఫిట్నెస్ లెవల్స్ మరీ పడిపోయాయి. అతడి బాడీలో ఫ్యాట్ పర్సంటేజీ 35 శాతానికి చేరినట్లు నివేదికలు వచ్చాయి. దీంతో రంజీ, విజయ్ హజారే ట్రోఫీ స్క్వాడ్ నుంచి ముంబయి అతడిని తప్పించింది.



ఐపీఎల్లోనూ అతడి తీరు వివాదాస్పదమే. దిల్లీ క్యాపిటల్స్కు ప్రాతినిధ్యం వహించిన పృథ్వీషా తమ జట్టు ప్రధాన కోచ్ రికీ పాంటింగ్ పైనా విమర్శలు గుప్పించాడు. ప్రాక్టీస్ చేయమని చెబితే.. ‘ఇవాళ నేను మ్యాచ్లో బ్యాటింగ్ చేయను’ అని పృథ్వీ షా అన్నట్లుగా రికీ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. ఆ తర్వాత అక్కడా అవకాశాలు తగ్గిపోయాయి. గత సీజన్లో ఎవరూ అతడిని కొనుగోలు కూడా చేయలేదు.

ఓవైపు భారత జట్టులోకి రావాలంటే పోటీ చాలా తీవ్రంగా ఉంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఆటగాళ్ల విషయంలో చాలా కఠినంగా ఉంటాడని తెలుసు కదా.. ఇలాంటప్పుడు కూడా ‘వివాదాస్పద’ ప్రవర్తనతో ఉంటే జాతీయజట్టులోకి ఎంట్రీ ఇచ్చే అవకాశాలు మూసుకుపోతాయనేది క్రీడా పండితుల విశ్లేషణ. ఓవైపు ఆట పరంగా మరింత ఉన్నతంగా మారాల్సింది పోయి.. రోజుకో వివాదంతో వార్తల్లోకి వస్తే క్రికెట్ కెరీర్పై తీవ్ర ప్రభావం పడటం ఖాయం. భారీ సెంచరీ చేసిన ఆనందం లేకుండా చేసుకున్నాడు. ఇదే కొనసాగితే మున్ముందు దేశవాళీలోనూ ఛాన్స్ రావడం కష్టమే. ఇప్పుడు భారత క్రికెట్లో ఇలా ‘వివాదాలు’ తలకెత్తుకున్న క్రికెటర్లు లేరేమో!

# వాటే బ్యాటింగ్..

**పాక్ పై ఆస్ట్రేలియా ప్లేయర్ కుమ్మేసింది!**




ఉమెన్స్ వరల్డ్ కప్ లో ఆస్ట్రేలియా స్టార్ ప్లేయర్ బెత్ మూనీ అదరగొట్టింది. పాకిస్తాన్ తో జరుగుతోన్న మ్యాచ్ లో 76 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయిన క్రమంలో ఒంటరి పోరాటంతో సూపర్ సెంచరీ సాధించి జట్టుకు గౌరవ ప్రదమైన స్కోరును అందించింది. కొలంబో వేదికగా పాకిస్తాన్ తో జరుగుతోన్న లీగ్ మ్యాచ్ లో టాస్ ఓడి బ్యాటింగ్ ఎంచుకుంది. ఆస్ట్రేలియా తొమ్మిది వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. పాకిస్తాన్ బౌలర్లు అద్భుతమైన ఆరంభం ఇచ్చారు.

**76 పరుగులకే ఏడు వికెట్లు :** ఓపెనర్లు అలీస్సా హిలీ (20), ఫోబ్ లిచ్ఫీల్డ్ (10) త్వరగానే వెనుదిరిగారు. దీంతో ఆస్ట్రేలియా 76 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఇలాంటి సమయంలో బెత్ మూనీ అద్భుతంగా ఆడి సెంచరీ సాధించింది. 109 పరుగులు (114 బంతుల్లో, 11 ఫోర్లు) చేసి జట్టును ఆదుకుంది.చివర్లో అలానా కింగ్ కీలకమైన ఇన్నింగ్స్ ఆడింది. ఆమె 51 పరుగులు (49 బంతుల్లో, 3 ఫోర్లు, 3 సిక్సు) చేసి నాటౌట్గా నిలిచింది. పాకిస్తాన్ తరఫున నష్రా సంధు మూడు వికెట్లు పడగొట్టగా, రమీన్ షమీమ్ రెండు వికెట్లు పడగొట్టాడు. పాకిస్తాన్కు 50 ఓవర్లలో 222 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. 222 పరుగుల విజయ లక్ష్యంతో బరిలో దిగిన పాక్ కూడా కష్టాల్లో పడింది. 55 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. సిద్రా అమీన్(25), రమీన్ షమీమ్(0) పరుగులతో క్రీజులో ఉన్నారు.

# దుమ్మురేపిన మహ్మద్ సిరాజ్

**ఐసీసీ టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్ విడుదల**




ఐసీసీ టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్లో టీమిండియా పేసర్ మహ్మద్ సిరాజ్ దుమ్మురేపాడు. కెరీర్లో అత్యుత్తమ టెస్టు రేటింగ్ పాయింట్లు ఖాతాలో వేసుకున్నాడు. బుధవారం ఐసీసీ విడుదల చేసిన ర్యాంకింగ్స్లో మూడు స్థానాలు ఎగబాకిన సిరాజ్.. 12వ స్థానానికి చేరుకున్నాడు. హైదరబాదీ పేసర్ ఖాతాలో ప్రస్తుతం 718 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. వెస్టిండీస్తో జరిగిన మొదటి టెస్టులో రెండు ఇన్నింగ్స్లో ఏడు వికెట్లు పడగొట్టడంతో సిరాజ్ దూసుకొచ్చాడు. అక్టోబర్ 10 నుంచి న్యూఢిల్లీలో ఆరంభం కానున్న రెండో టెస్టులో కూడా చెలరేగితే.. తర్వాతి ర్యాంకింగ్స్లో టాప్ 10లోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్లో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. బుమ్రా ఖాతాలో 885 రేటింగ్ పాయింట్స్ ఉన్నాయి. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ 7 స్థానాలు ఎగబాకి.. 21 ర్యాంకులో నిలిచాడు. బ్యాటింగ్ ర్యాంకింగ్స్లో ఇంగ్లాండ్ ఆటగాడు జో రూట్ (908) నంబర్ వన్ ర్యాంక్లో ఉన్నాడు. యశస్వి జైస్వాల్ ఐదవ ర్యాంక్లో ఉన్నాడు. రిషభ్ పంత్ 8, శుభ్మన్ గిల్ 13 స్థానాల్లో కొనసాగుతున్నారు. విండీస్పై సెంచరీ చేసిన రవీంద్ర జడేజా బ్యాటింగ్ ర్యాంకింగ్స్లో కెరీర్లో ఉత్తమ రేటింగ్ పాయింట్లు సాధించాడు. జడేజా 6 స్థానాలు మెరుగై 25వ స్థానానికి ఎగబాకాడు. ఇక ఆల్రౌండర్ల విభాగంలో జడేజా టాప్లో ఉన్నాడు.

# ట్రోఫీ లేకుండానే టీమిండియా సంబరాలు



ఈ ఏడాది జరిగిన ఆసియా కప్ చాలా వాడివేడిగా సాగింది. ముఖ్యంగా భారత్, పాక్ మధ్య జరిగిన మ్యాచ్లు తీవ్ర ఉద్రిక్త పరిస్థితులకు దారితీశాయి. ఈ టోర్నీలో విజేతగా నిలిచిన టీమిండియా ట్రోఫీ తీసుకోలేకపోయింది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ చీఫ్గా ఉన్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ తనతో పాటే ట్రోఫీని తీసుకెళ్లిపోయారు. నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీ తీసుకోవడానికి టీమిండియా నిరాకరించడంతో అతడు తనతో పాటు హోటల్ గదికి ట్రోఫీని తీసుకెళ్లిపోయారు

ట్రోఫీ లేకపోయినప్పటికీ టీమిండియా ఆటగాళ్లు తమదైన శైలిలో సంబరాలు చేసుకున్నారు. గత టీ-20 ప్రపంచకప్ విజేతగా నిలిచిన తర్వాత రోహిత్ ట్రోఫీ అందుకుని రోబోలా నడిచి వచ్చాడు. ట్రోఫీ లేకపోయినా ప్రస్తుత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా అదే తరహాలో నడిచి వచ్చి జట్టు ఆటగాళ్లతో సంబరాలు చేసుకున్నాడు. ఇలా చేయడం వెనుక టీమిండియా బౌలర్ అర్ష్దీప్ సింగ్ ఉన్నాడట. ఈ విషయాన్ని తాజాగా వరుణ్ చక్రవర్తి వెల్లడించాడు

‘ట్రోఫీ కోసం చాలా సేపు ఎదురు చూశాం. కానీ అలా జరగలేదు . అప్పుడు అర్ష్దీప్ ఒక ఐడియా ఇచ్చాడు. ట్రోఫీ లేకపోయినా కప్ అందుకున్నట్టు చేద్దామని, తర్వాత ఫొటోలు మార్చుకుందామని చెప్పాడు. దీంతో అందరం అలాగే చేశాం. నేనూ కూడా అలాగే చేశా. బెడ్ పైన నా పక్కన కాఫీ కప్ ఉంచారు. ట్రోఫీ లేకుండా సంబరాలు చేసుకోవడం చాలా కొత్తగా ఉంది. మా డ్రెస్సింగ్ రూమ్లో అద్భుతమైన వాతావరణ ఉంది’ అని వరుణ్ చెప్పాడు.

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## 'పెద్ది' సాంగ్ షూటింగ్ ప్రారంభం

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా పెద్ది చిత్రీకరణ శర వేగంగా జరుగుతోంది. బుచ్చి బాబు సనా దర్శకత్వంలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నారు. ఈ చిత్రం భారీ స్థాయిలో



చిత్రీకరణ జరుపుకుంటోంది. పూణేలో ప్రారంభమయ్యే నెక్స్ట్ షూటింగ్ షెడ్యూల్ కోసం టీం సిద్ధమవుతోంది. ఈ షెడ్యూల్‌లో రామ్ చరణ్, హీరోయిన్ జాన్వీ కపూర్‌పై అద్భుతమైన పాటను చిత్రీకరించనున్నారు. అకాడమీ అవార్డు విన్నర్ మాస్ట్రో రెహమాన్ అదిరిపోయే సాంగ్ ని కంపోజ్ చేశారు. ఈ సాంగ్ కి స్టార్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ పాట విజువల్ ట్రీట్‌గా ఉండనుంది. సినిమా పోస్ట్-ప్రొడక్షన్ పనులు కూడా సైమల్టేనియస్ కొనసాగుతున్నాయి. షెడ్యూల్ ప్రకారం సినిమా పూర్తయ్యేలా టీమ్ పాషన్ తో పనిచేస్తోంది. రామ్ చరణ్ తన పాత్ర కోసం కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు, జగపతిబాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం వర్క్ చేస్తోంది. ఆర్ రత్నవేలు సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్. రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27, 2026న పెద్ది గ్రాండ్ పాన్-ఇండియా థియేట్రికల్ విడుదలకు సిద్ధంగా ఉంది.

## యదు వంశీతో నిహారిక కొణిదెల మరో చిత్రం

గత ఏడాది చిన్న చిత్రంగా విడుదలై భారీ హిట్ సాధించిన 'కమిటీ కుర్రోళ్లు' కాంబో మరోసారి రిపీట్ కానుందా! అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఆడియెన్స్‌కు కనెక్ట్ అయ్యేలా ఈ చిత్రాన్ని తెరకెక్కించిన యంగ్ డైరెక్టర్ యదు వంశీ మరోసారి పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెలతో



కలిసి మరో సినిమాను రూపొందించటానికి చర్చలు జరుపుతున్నారు. ఈ సినిమా 2026లో సెట్స్ పైకి వెళ్లనుందని విశ్వసనీయ వర్గాల సమాచారం. 'కమిటీ కుర్రోళ్లు' సినిమాకు చాలా ప్రత్యేకతలు న్నాయి. ఈ సినిమాతో 11 మంది హీరోలు, నలుగురు హీరోయిన్స్‌ను తెలుగు సినిమాకు పరిచయం అయ్యారు. థియేటర్స్‌లో మూవీ కమర్షియల్‌గా మంచి విజయాన్ని సాధించింది. రూ.9కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ మూవీ థియేట్రికల్‌గా రూ.18.5 కోట్లు వసూళ్లను రాబడితే, నాన్ థియేట్రికల్‌గా రూ.6 కోట్లు బిజినెస్ జరిగింది. మొత్తంగా సినిమా రూ.24.5 కోట్ల వసూళ్లను సాధించి సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇప్పుడదే కాంబోరిపీట్ కావటం సినీ ఇండస్ట్రీలోని ఆసక్తిని కలిగిస్తోంది. ఇక సినిమా అవార్డుల రేసులో సత్తా చాటింది. సైమా 2025లోబెస్ట్ డెబ్యూ ప్రొడ్యూసర్‌గా నిహారిక కొణిదెలకు, బెస్ట్ డెబ్యూ యాక్టర్‌గా సందీప్ సరోజ్‌కి సైమా అవార్డు వచ్చింది. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో రెండు ప్రతిష్టాత్మకమైన అవార్డులను గెల్చుకుంది. 'కమిటీ కుర్రోళ్ళు' చిత్రానికి జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డు వచ్చింది. అలాగే డైరెక్టర్ యదు వంశీ ఉత్తమ డెబ్యూ డైరెక్టర్‌గా అవార్డును సొంతం చేసుకున్నారు.

## "కె-ర్యాంప్" థర్డ్ సింగిల్ 'టిక్కల్ టిక్కల్..'

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "కె-ర్యాంప్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. """కె-ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ



మూవీ దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ సినిమా నుంచి థర్డ్ సింగిల్ 'టిక్కల్ టిక్కల్..' విడుదల చేశారు. చేతన్ భరద్వాజ్ ఎనర్జిటిక్ ట్యూన్‌తో కంపోజ్ చేసిన 'టిక్కల్ టిక్కల్..' పాటకు సురేంద్ర కృష్ణ లిరిక్స్ రాశారు. సాయి చరణ్ భాస్కరుని పాడారు. 'టిక్కల్ టిక్కల్..' పాట ఎలా ఉందో చూస్తే..'టిక్కల్ టిక్కల్, ఢమాల్ ఢమాల్.. కలిసి వచ్చే కాలం ముందు నువ్వు సూపర్ రా.. టైమ్ కాస్త బ్యాడ్ అయితే కె ర్యాంప్ రా..ఫ్లవర్ లాంటి లవర్ ఉంటే లైఫ్ సూపర్ రా, ఫ్లవర్ కాస్త ఫైర్ అయితే కె ర్యాంప్ రా, ఒక్క పెగ్ కిక్కు ఇస్తే నువ్వు సూపర్ రా, ఫుల్ కొట్టినా పిచ్చి పడితే కె ర్యాంప్ రా..' అంటూ లవర్, లైఫ్ మధ్య హీరో ఎలా నలిగిపోయాడో చూపిస్తూ ఆకట్టుకునేలా సాగుతుంది పాట.

## వింటేజ్ స్టైల్లో 'హుడియో హుడియో'

'మాస్ జాతర' చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన 'తు మేరా లవర్', 'ఓలే ఓలే' గీతాలు శ్రోతలను విశేషంగా ఆకట్టుకొని, సామాజిక మాధ్యమాల్లో ఉర్రూతలూగించాయి. తాజాగా చిత్ర బృందం, మూడవ గీతంగా 'హుడియో హుడియో' అనే సరికొత్త మెలోడీని ప్రేక్షకులకు అందించింది. మాస్ మరియు మెలోడీని అందంగా మిళితం చేసిన ఈ మనోహరమైన ట్యూన్, అందరినీ కట్టిపడేస్తోంది. ఈ గీతం సినిమా మరియు ఆల్బమ్ రెండింటికీ సరైన భావోద్వేగ లయను తాకుతుంది. రెండు ఉత్సాహభరితమైన పాటలతో అందరినీ కాలు కదిపేలా చేసిన తర్వాత, ఇప్పుడు శ్రోతల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకునే ఓ మంచి మెలోడీతో వచ్చారు. మునుపటి మాస్ మహారాజా రవితేజను తిరిగి తీసుకొని వస్తున్నట్టుగా మాస్-క్లాస్ కలిసిన ఆరా ఇందులో కనిపిస్తోంది. ఇక శ్రీలీల మరోసారి తెరపై వెలుగులు వెదజల్లారు. రవితేజ-శ్రీలీల ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ, ఈ అందమైన గీతానికి మరింత అందాన్ని తీసుకొని వచ్చింది. 'హుడియో హుడియో' గీతాన్ని సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో శ్రావ్యంగా మరియు హుషారుగా ఉండేలా తనదైన శైలిలో అద్భుతంగా స్వరపరిచారు. మాస్ చిత్రానికి తగ్గట్టుగా ఓ సరికొత్త మెలోడీని అందించారు. ఈ సంగీత మాయాజాలానికి తోడు, సంగీత సంచలనం హేషమ్ అబ్దుల్ వహాబ్ తన మనోహరమైన స్వరంతో భీమ్స్‌తో కలిసి ఈ గీతాన్ని ఆలపించారు. ఇది ఒక చిరస్మరణీయ సంగీత అనుభవాన్ని సృష్టించింది. దేవ్ రచించిన సాహిత్యం ఉల్లాసంగా, ఆకర్షణీయంగా ఉండి, శ్రావ్యమైన మాధుర్యంతో చుట్టబడి, పాట యొక్క మంచి అనుభూతిని సంపూర్ణంగా సంగ్రహిస్తుంది. తెలుగులో ఎన్నో విజయవంతమైన చిత్రాలకు రచయితగా పనిచేసిన భాను భోగవరపు, 'మాస్ జాతర' చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. చిత్ర ప్రకటన వచ్చినప్పటి నుండి 'మాస్ జాతర'పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, రెండు పాటలకు విశేష స్పందన లభించింది. తాజాగా విడుదలైన మూడవ గీతం 'హుడియో హుడియో' సినిమా పట్ల ఆసక్తిని మరింత పెంచుతోంది. ప్రేక్షకులకు పూర్తి స్థాయి మాస్ విందుని అందించడానికి అక్టోబర్ 31న 'మాస్ జాతర' చిత్రం థియేటర్లలో అడుగుపెట్టనుంది.



## క్రిస్మస్ బరిలో నెగ్గేదెవరు?

రిలీజ్ డేట్లు, బాక్సాఫీస్ పోటీలు ఈ మధ్య చాలా కామన్ అయిపోయాయి. ఏదైనా ఒక సినిమా రిలీజ్ డేట్ మారితే దాని ప్రభావం మరెన్నో సినిమాలపై పడుతుంది. అయితే ఈసారి క్రిస్మస్ బరిలో టాలీవుడ్ నుంచి ఇద్దరు యంగ్ హీరోలు తమ సినిమాలతో పోటీ పడటానికి రెడీ అవుతున్నారు. వాస్తవానికి అడివి శేష్ హీరోగా తెరకెక్కుతున్న డెకాయిట్ మూవీ క్రిస్మస్ కు రిలీజవాల్సింది. పెళ్లి సందడి2 తర్వాత చాలా గ్యాప్ కానీ డెకాయిట్ ఇప్పుడు వాయిదా పడటం వల్ల ఆ డేట్ ను వాడుకోవాలని ఇద్దరు హీరోలు పోటీ పడుతున్నారు.



వారే మేక రోషన్ మరియు బెల్లంకొండ సాయి శ్రీనివాస్. వీరిద్దరూ ఒకే రోజున తమ సినిమాలను రిలీజ్ చేయాలని నిర్ణయించుకుని బాక్సాఫీస్ వద్ద పోటీకి సిద్ధపడుతున్నారు. హీరో శ్రీకాంత్ కొడుకుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన రోషన్ నుంచి పెళ్లి సందడి2 తర్వాత ఎలాంటి సినిమా రాలేదు. డిసెంబర్ 25న ఛాంపియన్ ఇప్పుడు ఛాంపియన్ అనే సినిమాతో రోషన్ ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతున్నారు. స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాను రోషన్ పుట్టినరోజు నాడు స్వప్న సినిమాస్ అనౌన్స్ చేసింది. అనేశ్వర రాజన్ అనే మలయాళ నటి ఛాంపియన్ మూవీతో టాలీవుడ్ లోకి అడుగుపెడుతున్నారు. డిసెంబర్ 25న ఛాంపియన్ రిలీజ్ కానుండగా, ఈ సినిమాపై అందరూ ఎగ్జైటింగ్ గా ఉన్నారు. క్రిస్మస్ కు రానున్న టైసన్ నాయుడు ధన శ్రీ అదే రోజున బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా సాగర్ కె. చంద్ర దర్శకత్వంలో తెరకెక్కిన టైసన్ నాయుడు కూడా రిలీజ్ కానుంది. టైసన్ నాయుడు షూటింగ్ ఆఖరి దశలో ఉంది. డెకాయిట్ పోస్ట్‌పోన్ అయ్యాక డిసెంబర్ 25న ఛాంపియన్ మాత్రమే రిలీజవుతుందనుకున్నారు కానీ ఇప్పుడు రెండు సినిమాలూ డైరెక్ట్ గా పోటీ పడనుండటం టాలీవుడ్ లో చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ సినిమాలు ఆయా స్టార్ల కెరీర్లో చాలా కీలకం.

## డిఫరెంట్ ఫాంటసీ మైథలాజికల్ గత వైభవ

ఎస్ఎస్ దుశ్యంత్, ఆశికా రంగనాథ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఎపిక్ ఫాంటసీ డ్రామా గత వైభవ. ఎసింపుల్ సుని దర్శకత్వంలో సర్వెగర సిల్వర్ స్క్రీన్స్, సుని సినిమాస్ బ్యానర్స్ పై దీపక్ తిమ్మప్ప, సుని నిర్మిస్తున్నారు. ఈ సినిమా టీజర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. నవంబర్ 14న ఈ చిత్రం విడుదల



కానుంది. తాజాగా ఈ సినిమా నుంచి వర్ణమాల సాంగ్‌ని లాంచ్ చేశారు. హీరో దుశ్యంత్ మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులు అంటే నాకు చాలా ఇష్టం. ఈ సినిమాతో మీ అందరికి ముందుకు రావడం చాలా సంతోషంగా ఉంది. డైరెక్టర్ సునిగారితో వర్క్ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. ఆయన కన్నడలో చాలా విజయవంతమైన సినిమాలు అందించారు. గత వైభవ అద్భుతమైన స్క్రిప్టు. హిస్టరీ మైథాలజీ సనాతన ధర్మ ఎలిమెంట్స్ అన్నీ అద్భుతంగా కుదిరిన స్క్రిప్ట్ ఇది. తెలుగు కన్నడ రెండిట్లోనూ షూట్ చేసాము. ఆశిక రంగనాథన్ తన కెరీర్ లో బెస్ట్ పెర్ఫార్మన్స్ ఈ సినిమాల్లో చేశారు. ఈ సినిమాల తనతో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాకి పనిచేసిన ప్రతి టెక్నీషియన్ తమ కెరీర్ బెస్ట్ వర్క్ ఇచ్చారు. శాండీ గారు అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఆయన బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో సినిమా నేను నెక్స్ట్ లెవెల్ తీసుకువచ్చారు. అనురాగ్ అద్భుతంగా పాడారు. ఈ సినిమాకి పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. ఇది చాలా పెద్ద ప్రాజెక్టు. మా నిర్మాత ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా గ్రాండ్ స్కేల్ లో తీశారు. రీసెంట్ ఓజి సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయిన తర్వాత పవన్ కళ్యాణ్ ఒక అద్భుతమైన మాట చెప్పారు. ఆర్ట్ మనుషుల్ని ఒక్కటి చేయాలని. ఆయన కన్నడ వెళ్తే కూడా అక్కడ చాలా అద్భుతమైన కన్నడలో మాట్లాడతారు. నేను కూడా హైదరాబాద్ వచ్చినప్పుడు తెలుగులో మాట్లాడడానికి ప్రయత్నించాను. టీజర్ సాంగ్ రిలీజ్ చేసాము. ఇంకా ముస్ముందు కంటెంట్ రిలీజ్ చేయబోతున్నాము. కంటెంట్‌లో మీకు నిజాయితీ కనిపిస్తే తప్పకుండా సపోర్ట్ చేయండి. నవంబర్14న కన్నడ తెలుగులో గత వైభవ సినిమా రిలీజ్ అవుతుంది. తెలుగు ప్రేక్షకుల ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నాను. ప్రొడ్యూసర్ దీపక్ మాట్లాడుతూ... ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశాము. కంటెంట్ నచ్చితే తప్పకుండా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను.

## 'అరి' ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుంది - డైరెక్టర్ జయశంకర్

ఆర్వీ సినిమాస్ పతాకంపై రామిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి (ఆర్ వీ రెడ్డి) సమర్పణలో శ్రీనివాస్ రామిరెడ్డి, డి.శేషురెడ్డి మారంరెడ్డి, డా. తిమ్మప్ప నాయుడు పురిమెట్ల, బీరం సుధాకర్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా 'అరి'. లింగ గుణపనేని కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి 'మై నేమ్ ఈజ్ నో బడీ' అనేది ఉప శీర్షిక. వినోద్ వర్మ, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ నెల 10వ తేదీన వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రి కల్ రిలీజ్ కు రాబోతోంది. ఇంటర్వ్యూలో ఈ సినిమా హైలైట్స్ తెలిపారు డైరెక్టర్ జయశంకర్.



- సినిమాల మీద ప్యాషన్‌తో మంచి ఉద్యోగం వదులుకుని ఇండస్ట్రీకి వచ్చాను. 2014లో టాలీవుడ్‌లో అడుగుపెట్టి నాలుగేళ్లకు 2018లో పేపర్ బాయ్ మూవీతో దర్శకుడిని అయ్యాను. తక్కువ టైమ్ లోనే దర్శకుడివి అయ్యావు అన్నారు. నా మొదటి సినిమా తర్వాత పెద్ద సంస్థల నుంచి ఆఫర్స్ వచ్చాయి. అయితే కోవిడ్, ఇతర పరిస్థితుల వల్ల ఆ ప్రాజెక్ట్స్ మెటీరియలైజ్ కాలేదు. అప్పుడు బయటకు వచ్చి 2021లో అరి మూవీకి వర్క్ చేయడం ప్రారంభించాను.
- నాకు చిన్నప్పటి నుంచి పురాణాలు, ఇతిహాసాలు అంటే ఆసక్తి. వాటి గురించి తెలుసుకుని, అవగాహన పెంచుకున్నాను. మన పురణాల్లో అరిషడ్వర్గాలను జయించాలి అని చెప్పారే తప్ప ఎక్కడా వాటిని ఎలా జయించాలో చెప్పలేదు. 2016లో ఈ స్టోరీ ఐడియా వచ్చింది. హిమాలయాలకు వెళ్లి కొందరు యోగులను కలిసి అరిషడ్వర్గాల గురించి సినిమా చేయాలనే ఆలోచనను తెలిపాను. వారు మంచి ప్రయత్నమని చెప్పి అనేక విషయాలు వెల్లడించారు. అరిషడ్వర్గాలను జయించేందుకు వారి ద్వారా మార్గాలు, సూచనలు తెలుసుకున్నాను. వాటి ఆధారంగానే ఈ 'అరి' చిత్రాన్ని రూపొందించాను. ఇలాంటి కథల్ని పూర్తిగా సందేశాత్మకంగా కాకుండా ఎంటర్ టైనింగ్‌గా చెప్పాలి. ఆ ప్రయత్నంలో సఫలమయ్యాననే అనుకుంటున్నా. వైవా హర్ష కామెడీ బాగా నవ్విస్తుంది.
- 'అరి' లాంటి మూవీని స్టార్స్ కూడా చేయొచ్చు. అయితే పాత్రల కంటే వారి స్టార్ డమ్ రిఫ్లెక్ట్ అవుతుందని పాత్రలకు సరిపోయేలా సాయి కుమార్, అనసూయ, వైవా హర్ష ..ఇలాంటి వారిని తీసుకున్నాను. ఆరు ప్రధాన పాత్రల్లో నటించిన నటీనటుల పర్ ఫార్మెన్స్ హైలైట్ గా నిలుస్తుంది. ఈ పాత్రలన్నీ మీకు బాగా గుర్తుండిపోతాయి. సందేశం ఇవ్వాలని ఈ మూవీ రూపొందించలేదు. నాకు ఉపేంద్ర గారి మూవీస్ బాగా ఇష్టం. ఆయన సినిమాలు కమర్షియల్‌గా ఉంటూనే ఒక మెసేజ్ ఉంటుంది. ఉపేంద్ర మూవీ చూసినప్పుడు అలా ఒక సినిమా తెరకెక్కించాలనే ఆలోచన కలిగింది. 'అరి' కథ చెప్పినప్పుడు మా మూవీలో నటించిన ఆర్టిస్టులంతా హ్యాపీగా ఫీలయ్యారు. ఇలాంటి సబ్జెక్ట్ తో మూవీ రాలేదని అన్నారు.
- మా 'అరి' మూవీలో వీఎఫ్ఎక్స్ ఆకర్షణగా నిలుస్తాయి. మాకున్న బడ్జెట్‌లో క్వాలిటీ విజువల్ ఎఫెక్టులు చేశాం. అలాగే ఏఐ టెక్నాలజీని కూడా ఉపయోగించాం. సినిమాలో రెండు సాంగ్స్ ఉంటాయి. ఆ సాంగ్స్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. మనిషి కోరికలన్నీ ఒకదానితో మరొకటి ముడిపడే ఉంటాయి. మనం కోరుకున్నది దక్కినప్పుడు అహం ఏర్పడుతుంది, అదే పక్కవారికి దక్కితే అసూయ కలుగుతుంది.
- అరిషడ్వర్గాలు అనే సబ్జెక్ట్ సాధారణ ప్రేక్షకులకు కూడా సులువుగా అర్థమయ్యే విధంగా 'అరి' సినిమాను రూపొందించాను. ఈ కారణం వల్లే చిత్రీకరణ ఆలస్యమైంది. వీలైనంత సింపుల్‌గా ఈ సబ్జెక్ట్‌ను తెరకెక్కించాం. సెన్సార్ వాళ్లు సినిమా చూసి అప్రిషియేట్ చేశారు. హార్ట్ టచింగ్‌గా మూవీ రూపొందించారని ప్రశంసించారు. మా సినిమాకు మంచి ఓపెనింగ్స్ వస్తాయని ఆశిస్తున్నా. ఎందుకంటే మంచి సినిమాలను ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు.

## 'మటన్ సూప్' పెద్ద విజయం సాధించాలి

డిఫరెంట్ కథా, కథనాలతో రామకృష్ణ వట్టికూటి సమర్పణలో అలుక్కా స్టూడియోస్, శ్రీ వారాహి ఆర్ట్స్, భవిష్య విహార్ చిత్రాలు బ్యానర్లపై రమణ్, వర్షా విశ్వనాథ్ హీరో హీరోయిన్లుగా రామచంద్ర వట్టికూటి తెరకెక్కించిన చిత్రం 'మటన్



సూప్'. 'విట్‌నెస్ ది రియల్ క్రైమ్' ట్యాగ్ లైన్. మల్లిఖార్జున ఎలికా (గోపాల్), రామకృష్ణ సనపల, అరుణ్ చంద్ర వట్టికూటి సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం అక్టోబర్ 10న థియేటర్లోకి రాబోతోంది. ఈక్రమంలో అక్టోబర్7నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెన్సేషనల్ డైరెక్టర్ వశిష్ట ముఖ్య అతిథిగా విచ్చేసి ట్రైలర్‌ను లాంచ్ చేశారు. అనంతరం నిర్వహించిన ఈవెంట్‌లో.. సెన్సేషనల్ డైరెక్టర్ వశిష్ట మాట్లాడుతూ .. "మటన్ సూప్' టైటిల్ చాలా బాగుంది. ట్రైలర్ బాగుంది. ట్రైలర్ ఎంత బాగుందో.. సినిమా కూడా అంత పెద్ద సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను. చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్' అని అన్నారు.

## 'డ్యూడ్' అందరూ రిలేట్ చేసుకునేలా ఉంటుంది - హీరో ప్రదీప్ రంగనాథన్

వరుస బ్లాక్‌బస్టర్ విజయాలతో దూసుకుపోతున్న యంగ్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ పాన్ ఇండియా మూవీ డ్యూడ్‌తో అలరించడానికి రెడీ అవుతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. 'ప్రేమలు'అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. డ్యూడ్ అక్టోబర్ 17న దీపావళి సందర్భంగా, తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా తిరుపతిలో ప్రెస్ మీట్ నిర్వహించారు. హీరో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ.. డ్యూడ్ కంప్లీట్ ఫ్యామిలీ



ఎంటర్టైనర్. చాలా రిలేటబుల్ క్యారెక్టర్. మైత్రి మూవీ మేకర్స్‌తో కలిసి పని చేయడం హ్యాపీగా ప్రౌడ్‌గా ఉంది. డైరెక్టర్ గారు ఈ కథ చెప్తున్నప్పుడే తనలోని కాన్ఫిడెన్స్ కన్వెన్షన్ చాలా నచ్చింది. తిరుపతి నుంచి ప్రమోషన్స్ స్టార్ట్ చేయడం అనేది ఒక ఆశీర్వాదంగా భావిస్తున్నాను. తిరుపతిలో ఒక పాజిటివ్ వైబ్ ఉంటుంది. సినిమా మీద చాలామంది జీవితాలు ఆధారపడి ఉంటాయి. దయచేసి పైరసీని ఎవరూ కూడా ఎంకరేజ్ చేయకూడదని కోరుకుంటు న్నాను. డ్యూడ్ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. అందరూ థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.